# పాతనిబంధన యందలి
# చరిత్ర గ్రంథముల పరిచయము


రచయిత

టి.పి. వరప్రసాదరెడ్డి



ప్రచురణ

గాస్పెల్ అసెంబ్లీ పబ్లిషింగ్స్

7-270 కోర్టు రోడ్డు, అనంతపురం 515 001

ఫోను : 08554 - 275070

సెల్ : 94402 85883

## విషయ సూచిక


| వరు. | విషయము | పేజి |
|---|---|---|
| 1. | చరిత్ర గ్రంథముల పరిచయము | 3 |
| 2. | పాతనిబంధన యందలి ముఖ్య కాలములు | 4 |
| 3. | ఆదికాండము | 8 |
| 4. | నిర్గమ కాండము | 20 |
| 5. | లేవీయ కాండము | 30 |
| 6. | సంఖ్యాకాండము | 41 |
| 7. | ద్వితీయోపదేశ కాండము | 51 |
| 8. | యెహోషువ | 61 |
| 9. | న్యాయాధిపతులు | 70 |
| 10. | రూతు | 77 |
| 11. | సమూయేలు మొదటి గ్రంథము | 80 |
| 12. | సమూయేలు రెండవ గ్రంథము | 89 |
| 13. | రాజులు మొదటి గ్రంథము | 96 |
| 14. | రాజులు రెండవ గ్రంథము | 104 |
| 15. | దినవృత్తాంతములు మొదటి గ్రంథము | 109 |
| 16. | దినవృత్తాంతములు రెండవ గ్రంథము | 115 |
| 17. | ఎజ్రా గ్రంథము | 129 |
| 18. | నెహెమ్యా గ్రంథము | 131 |
| 19. | ఎస్తేరు గ్రంథము | 134 |
| 20. | పాతనిబంధన కాలమందు నిర్మించబడిన మందిరములు | 3 |
| 21. | బైబిలు నందలి ఏడు నిబంధనలు | 7 |
| 22. | బైబిలు నందలి ఏడు యుగములు | 53 |
| 23. | ఐగుప్తునుండి కనాను చేరువరకు కాల వివరములు | 60 |
| 24. | న్యాయాధిపతుల కాల పట్టిక | 71 |

# పాతనిబంధన యందలి చరిత్ర గ్రంథముల పరిచయము

ఆదికాండగ్రంథము 1:1,2లో "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారము గాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాధ జలములపై కమ్మి యుండెను" అని వ్రాయబడి ఉన్నది. యెషయా 45:18లో "నిరాకారముగా నుండునట్లు దేవుడు దానిని (భూమిని) సృజింపలేదు" అని వుంది. పైవచనములను బట్టి భూమి ఆకాశములు ఎప్పుడు సృజించబడెనో చెప్పలేము. కొన్ని వేల ఏండ్లు లేదా కొన్ని కోట్ల సంవత్సరము లైనా కావచ్చును. నివాసస్థలముగా సృజించబడిన భూమి నిరాకారముగాను శూన్యము గాను ఎందుకు మారెనో చెప్పుటకు స్పష్టమైన ఆధారము లేదు. భూమి సృష్టి, మానవ సృష్టికి ముందే దేవదూతలు సృజించబడెరి. దేవదూతలు పాపముచేయగా వారిని కటిక చీకటిలో నిత్యపాశములతో బంధించెనని యూదాపత్రిక 6వలో ఉంది. కనుక దేవదూతల పాపమును బట్టి నివాసస్థలముగా సృజించబడిన భూమి నిరాకారముగాను, శూన్యముగాను మారిపోయినట్లు తలంచగలము. ఎంతకాలము నిరాకారముగా నుండెనో ఖచ్చితముగా చెప్పుటకు ఆధారము లేదు. ఆది 1:4-31లో దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగుకల్గి, వెలుగును చీకటిని వేరుపరచగా ఒకదినమగుట, రెండవ దినమున ఆకాశమును, మూడవ దినమునచెట్లను, నాల్గవదినమున జ్యోతులను, ఐదవదినమున పక్షులను జల చరములను, ఆరవ దినమున నరుని సృజించెను. నరులను సృజించినప్పటి నుండి క్రీస్తు జననము వరకు 4000 సంవత్సరములు. క్రీస్తు జననము నుండి నేటి వరకు సుమారు 2000 సంవత్సరములు. కనుక క్రీ.పూ 4000 సంవత్సరముల మానవ చరిత్రను బైబిల్ గ్రంథమందలి పాతనిబంధన గ్రంథము చూపించుచున్నది. సుమారు ప్రతి వేయి లేక ఐదువందల ఏండ్లకు ఏమి జరిగినదో ప్రక్కపేజిలోని పట్టిక సూచించును.

| పాతనిబంధన కాలమందు నిర్మించబడిన మందిరములు | | | |
|---|---|---|---|
| 1. మోషే ప్రత్యక్ష గుడారము | -(నిర్గ 25-30, అ.35-40 అ.) | - 7 మాసములు | (క్రీ.పూ. 1440) |
| 2. సొలొమోను మందిరము | - (I. రాజులు 6 అ.) | - 7 సంవత్సరములు | (క్రీ.పూ. 967-960) |
| 3. జెరుబ్బాబేలు మందిరము | - (ఎజ్రా 1 - 6 అ.) | - 20 సంవత్సరములు | (క్రీ.పూ. 535-515) |
| 4. హేరోదు మందిరము | - (యోహాను 2:20వ) | - 46 సంవత్సరములు | (క్రీ.పూ. 20-క్రీ.శ. 26) |

## పాతనిబంధన యందలి ముఖ్య కాలములు

క్ర.మ రెఫరెన్సు విషయము క్రీ.పూ.

సంఖ్య సుమారు

### మొదటిభాగము

**1. ఆది1-5అ.ఆదాము నుండి నోవహుపుట్టుక వరకు సుమారు 1000 సం॥ 4000-3000**

ఎ. ఆది1-5అ. ఆదాము చరిత్ర-ఆదాము సృజించబడుట 4000

**బి. ఆది 5అ. ఆదాము నుండి సుమారు 600 ఏండ్లకు హనోకు పుట్టుట** 3380 (3500)

సి. ఆది 5:22 హనోకు 300 సం॥ దేవునితో నడచుట 3320-3020

డి. ఆది 5అ. ఆదాము నుండి నోవహు పుట్టుక వరకు =1056సం॥ 2944 (3000)

9 తరములు = 130+105+90+70+65+162+65+187+182=1056సం॥

### రెండవభాగము

**2. ఆది6-10 అ. నోవహు నుండి అబ్రహాము పుట్టుక వరకు** సుమారు1000సం॥ సం॥ 3000-2000

10 తరములు : 500+100+35+30+34+30+32+30+29+70=890 సం॥

**ఎ. ఆది 5:32వ. ఆదాము నుండి షేము, హాము యాపేతుల జననము (1500సం॥)** 2450 (2500)

ఆదాము నుండి 1600 ఏండ్లకు జలప్రళయము భూమిపైకివచ్చుట క్రీ.పూ. 2400

బి. వయస్సు లెక్కించునపుడు ప్రారంభ సం॥, జరుగుచున్న సం॥ కూడా లెక్కింతురు. కనుక ఆదాము నుండి అబ్రహాము వరకు 19 తరములకు 1946 సం॥లో 19సం॥లు తగ్గి 1927సం॥ అగును. ఇవి నెలకు 30 దినములు, సం॥360 దినములు గలవి అని ఆది7:17, 8:4-5 నుండి గమనించగలము. వీటిని సంవత్సరమునకు 365 దినములు గల ప్రస్తుతము మన వాడుకలోనున్న గ్రెగేరియన్ కాలములోనికి మార్చిన 27సం॥లు తగ్గి 1900 సం॥లగును. కనుక అబ్రహాము క్రీ.పూ. సుమారు 2100 సంవత్సరమున జన్మించెనని గమనించాలి.

### మూడవ భాగము

**3. ఆది 11 అధ్యా. నుండి -అబ్రహాము నుండి సమూయేలు వరకు. సుమారు 1000సం॥ 2000-1000
సమూయేలు గ్రంథము వరకు**

ఎ. ఆది11అధ్యా. ఆదాము నుండి సుమారు2000సం॥ అబ్రహాము పుట్టుట 2100 (2000)
బి. 1. (ఆది 21:4-5వ) ఇస్సాకు పుట్టుట క్రీ.పూ. 2000
2. (ఆది 25:7వ) అబ్రహాము మరణము క్రీ.పూ. 1925
3. (ఆది 25:26వ) యాకోబు పుట్టుట క్రీ.పూ. 1940
4. (ఆది 47:9వ) యాకోబు 130సం॥ వయసులో ఐగుప్తుకు వెళ్ళుట.(యోసేపువయసు39-40) క్రీ.పూ. 1810
5. (ఆది 30:24వ) యోసేపు పుట్టుట ( గ్రెగేరియన్ సం॥లలో అబ్రహామునుండి యోసేపు వరకు 4 సం॥లు తగ్గును కనుక 1810+40+4=1854) క్రీ.పూ. 1854

6. (ఆది 37:2వ) యోసేపు 17సం॥వయస్సులో ఐగుప్తుకు వెళ్ళుట క్రీ.పూ. 1838/1840

*7. (ఆది 15:14, అపో 7:6) 400 సం॥కు ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడచుట 1440

8. (ద్వితీ 34:7వ,) మోషే 120 ఏండ్ల వయసులోమరణించుట 1400

డి. (నిర్గ 2:1వ) ఆదాము నుండి సుమారు 2500 ఏండ్లకు మోషే పుట్టుట 1520 (1500)

1. (నిర్గ 20 అ.) సీనాయి కొండపై ధర్మశాస్త్రము ఇవ్వబడుట 1440

2.(నిర్గ 12:37వ) ఐగుప్తు నుండి కనానుకు ప్రయాణము ప్రారంభమై
నిర్గ 19-40 అ. ఏడు మాసములలో ప్రత్యక్ష గుడార నిర్మాణం 1440

3. (అపో 13:18వ) ఇశ్రాయేలీయులు 40 సం॥లో కనాను చేరుట 1400

4. (యెహో 1:24అ.) యెహోషువ దేశమును పంచిపెట్టుట 1400-1370

5. న్యాయాధిపతుల గ్రంథ కాలము (310 సం॥71పేజీలో వివరాలు) 1370-1060

6. (1సమూ 25:1) సమూయేలు మరణం? 1020

గమనిక : ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులు బయలు దేరినప్పటి నుంచి యూదుల సంవత్సరములు ప్రారంభమైనవి. (నిర్గమ 12:2) ఇవి సంవత్సరమునకు 354 దినములు గల చంద్రమాన సంవత్సరములు. వీటిని ప్రస్తుతము మనవాడుకలో నున్న గ్రిగేరియన్ సంవత్సరములోనికి మార్చినప్పుడు 31 యూదుల సంవత్సరములు 30 గ్రిగేరియన్ సంవత్సరములు అగును. సౌలు రాజు పాలన ప్రారంభము (1050) ముందు సంవత్సరములు సుమారు అని, సౌలు తదుపరి సంవత్సరములు ఖచ్చితమైనవని గమనించాలి.

## నాల్గవ భాగము

### 4) సమూయేలు - రాజులు - దినవృత్తాంతాల గ్రంథములు - దావీదు నుండి క్రీస్తు జననమువరకు సుమారు 1000సం॥ 1000-4

(1) II సమూ 2:4, 5:4వ. ఆదాము నుండి సుమారు 3000 సంవత్సరములకు దావీదు 30 ఏండ్ల వయస్సులో రాజగుట 1010 (1000)

(2) I.సమూ 13:1వ. సౌలు రాజు అగుట. 1050

(3) (అపో 13:21వ) సౌలురాజు పాలించిన కాలము 1050-1010/1011

(4) (II. సమూ 5:4వ)దావీదు 30 ఏండ్లవయసులో రాజైపాలించుట. 1010-970/1011-972

(5) (Iరాజు 4అ.) సొలొమోను రాజు పాలించిన కాలము క్రీ.పూ. 970-930/ 972-933

(6) (1రా6:1,38) సొలొమోను రాజుచే ఏడుసం॥ మందిర నిర్మాణం క్రీ.పూ.967-960

(7) (1రా12:17-20) రాజ్యవిభజన క్రీ.పూ. 934/933

(8) (1రా 12 అ.-11 రా 17 అ.) 19 మంది ఇశ్రాయేలు రాజులపాలన క్రీ.పూ. 934-721.
(వివరాలు చివరిపేజీలలో)

(9) (II రా. 17:6వ) ఇశ్రాయేలు ప్రజలు రెండు విడతలుగా చెరకు వెళ్ళుట. 732-721

(10) (II దిన 10-36 అ.) 20 మంది యూదారాజుల పాలన 934-586
(వివరాలు చివరి పేజిలో)

(11) (II దిన 36:6వ) యూదులు మూడు విడతలుగా బబులోను చెరకు వెళ్ళుట 606, 597, 586.

(12) (II దిన 36:19వ) యెరూషలేము మందిర నాశనము 586

(13) (II దిన 36:21వ) యూదా ప్రజలు 70 ఏండ్లు బబులోను చెరలోనుండుట 606-536=70 సం॥

**(14) (ఎజ్రా 1 అ.) యూదులు బబులోను చెర నుండి విడుదల పొంది తిరిగివచ్చుట, (ఆదాము నుండి సుమారు 3500 సం॥) 536(500)**

(15) (ఎజ్రా 3:8వ) 20 సంవత్సరములలో మందిరము జెరుబ్బాబేలుచే నిర్మించబడుట 535-515.

(16) (ఎజ్రా 7:27వ) ఎజ్రాచే మందిరము అలంకరించబడుట 458

(17) (ఎస్తేరు గ్రంథము) అహష్వేరోషు రాజు పాలన 485-465

(18) (ఎస్తేరు 2:16వ) ఎస్తేరు రాణి యగుట 478

(19) (నెహెమ్యా 6:15వ) నెహెమ్యాచే 52 దినములలో యెరూషలేము పట్టణ ప్రాకార నిర్మాణము 445

(20) (మలాకీ గ్రంథము) మలాకీ గ్రంథ మందు యూదావారి జీవితాలు కట్టబడుట 397

ప్రపంచమును పాలించిన 7 రాజ్యములు (21) ఐగుప్తు పాలన (I) 1800-1400

(22) అష్షూరు పాలన (II) 900-606

(23) (దానియేలు గ్రంథం) బబులోనుపాలన (III) 606-536

(24) (దానియేలు గ్రంథం) పారశీకుల రాజ్యపాలన (IV) 536-330

(25) (దానియేలు గ్రంథం) గ్రీకులపాలన (V) 330-30

(26) (దానియేలు గ్రంథం) రోమీయుల పాలన (VI) క్రీ.పూ. 30-క్రీ.శ. 480

(27) మతపరమైన రోమాపాలన (VII) క్రీ.శ. 480-1800

(28) (యోహాను 2:20వ) హేరోదు రాజుచే మందిర నిర్మాణము క్రీ.పూ. 20 క్రీ.శ. 26

(29) (క్రీస్తు జననము క్రీ.పూ. 4

---

* 5 ఎ. ఆది. 15:14వ ఇశ్రాయేలీయులు అన్యులచే 400 ఏండ్లు శ్రమలు పొందుట- అపో 7:6వ అన్య దేశస్తులచే 400 ఏండ్లు బాధ పెట్టబడుట :-
యోసేపు ఐగుప్తుకు వెళ్ళుట = క్రీ.పూ. 1840.
ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరి వచ్చుట. క్రీ.పూ. 1440
400

బి. (అపో 13:20) ఇంచు మించు 450 సం॥ ఐగుప్తులోను, ప్రయాణమందును దేవుడు వారిని సహించుట:

1. ఐగుప్తుకు యోసేపు వెళ్ళుట క్రీ.పూ. 1840

2. ఐగుప్తు నుండి కనానుకు క్రీ.పూ. 1400లో వచ్చి కనానులో శత్రువులను చంపుట క్రీ.పూ. 1396 ప్రారంభించి, యెహోషువ భూమిని పంచి పెట్టుట క్రీ.పూ. 1396-1370 మధ్య జరిగినది. కనుక 1840-1396= 445 సం॥లేదా సుమారు 450 సం॥

సి. (I.రాజు 6:1వ) ఐగుప్తు నుండి బయలుదేరి వచ్చిన 480 సం॥ మందిర నిర్మాణ ప్రారంభము :-

| | |
|---|---|
| ఐగుప్తు నుండి ప్రయాణ ప్రారంభం | 1440 |
| సొలొమోనురాజుచే మందిర నిర్మాణ ప్రారంభం | 967 |
| | 473 సంవత్సరములు |

480 యూదుల సంవత్సరములకు సూర్యమాన సంవత్సరాలు 473 సంవత్సరములు

---

పై పట్టికలోని మొదటి భాగములో ఆదికాండము 1-5 అధ్యాయములలో ఆదాము నుండి నోవహు వరకు మొదటి వేయిఏండ్ల చరిత్ర కలదు. ( క్రీ.పూ. 4000-3000). రెండవ భాగములో నోవహు నుండి అబ్రహాము వరకు ఆది 6-10 అధ్యాయములలో రెండవ వేయి ఏండ్ల చరిత్ర కలదు. (క్రీ.పూ. 3000-2000), మూడవ భాగములలో ఆదికాండము 12-50 అధ్యాయములలో 500 ఏండ్ల చరిత్ర కలదు. నిర్గమ, లేవీ, సంఖ్యా, ద్వితీయ, యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, సమూయేలు మొదటి గ్రంథము చివరి వరకు మరి 500 ఏండ్ల చరిత్ర కలదు. అనగా ఆదికాండము 12వ అధ్యాయము నుండి 1 సమూయేలు గ్రంథం చివరి వరకు అబ్రహాము నుండి దావీదు పాలన ప్రారంభము వరకు మూడవ 1000 ఏండ్ల చరిత్ర (క్రీ.పూ. 2000-1000) కలదు. నాలవ భాగములో సమూయేలు రెండవ గ్రంథము, రాజులు రెండు గ్రంథములు, దినవృత్తాంతములు రెండుగ్రంథములలో 500 ఏండ్ల చరిత్ర కలదు. మలాకీ నుండి క్రీస్తు జననము వరకు 400 ఏండ్లు. కనుక సమూయేలు రెండవ గ్రంథమందు దావీదు పాలన మొదలు క్రీస్తు జననం వరకు నాలుగవ వేయి ఏండ్ల కాలము (క్రీ.పూ. 1000-క్రీ.శ.). పై నాలుగు భాగములలో సుమారు మధ్యకాలమున అనగా క్రీ.పూ.3500, 2500, 1500,500 ఏండ్లకు ఏమి జరిగినదో గమనించగలరు.

## బైబిలునందలి ఏడు నిబంధనలు

| నిబంధన | చేయబడిన కాలముక్రీ.పూ. | రెఫరెన్సు |
|---|---|---|
| 1. ఏదేనులో నిబంధన | ? | ఆది 1:228వ |
| 2. ఆదాముతో నిబంధన | 4000 | ఆది 3:14వ |
| 3. నోవహుతో నిబంధన | 2400 | ఆది 8:20-9:7వ |
| 4. అబ్రహాముతో నిబంధన | 2020 | ఆది 12:1వ. అపో 7:8వ. |
| 5. మోషేతో నిబంధన- పాలస్తీనా నిబంధన | 1440-1400 | నిర్గ 19:25వ-ద్వితీ 30:3వ |
| 6. దావీదుతో నిబంధన | 1000 | 2 సమూ 7:16వ |
| 7. నూతన నిబంధన | క్రీ.శ.30 | హెబ్రీ 8:8వ |

## ఆదికాండ గ్రంథపరిచయము

హెబ్రీ భాషలో ఈ గ్రంథము పేరు ఆరంభం అని అర్థమిచ్చు బరెషెత్. బరా అనగా సృష్టి. అశ అనగా కలుగచేయుట.గ్రీకు భాషలో, ఇంగ్లీషులో జెనిసిస్ అనిరి. దీని భావం ప్రారంభం. తెలుగులో ఈ గ్రంథము ఆదియందు అని ప్రారంభించబడినది. ఆది యందలి సంగతుల గ్రంథము కనుక ఆదికాండము. ఆదికాండము 1,2 అధ్యాయములలో భూమ్యాకాశముల సృష్టి, వృక్షములు, జ్యోతులు, పక్షులు, జలచరములను, భూమ్యాకాశములను పుట్టించుట, మానవ సృష్టి ప్రారంభ వివరములు కలవు. 3వ అధ్యాయములో మానవులలో పాప ప్రారంభము 4వ. అధ్యాయములో హత్యల ప్రారంభము, కయీను, హేబెలుల చరిత్ర కలదు. అన్నిటి ప్రారంభము కల్గిన ఈగ్రంథము ఆదికాండము అనిరి. 5వ అధ్యాయములో ఆదాము నుండి నోవహు వరకు సుమారు 1000 ఏండ్ల కాలములోని ప్రముఖుల వివరములు కలవు. భక్తిపరుడైన హనోకు చరిత్రకలదు. 6-10 అధ్యాయములలో నోవహు 500 ఏండ్లకు షేము, హాము, యాపేతును కుమారులను కనెను. పాపమునుబట్టి నోవహుకు 600 ఏండ్ల వయసున్నపుడు జలప్రవాహము భూమిపైకి వచ్చి అందరిని నాశనముచేసినది. తర్వాత నోవహు ముగ్గురు కుమారుల ద్వారా భూలోకములోని వంశములు వృద్ధి చెందినవి. యాపేతు కుమారులు యూరప్ ఖండమునకు తదుపరి అమెరికా, ఆస్ట్రేలియా ఖండములకు వ్యాపించిరి. షేము కుమారులు ఆసియా ఖండమునకు, హాము కుమారులు ఆఫ్రికా ఖండమునకు వ్యాపించిరి. కనుక **1-5 అధ్యాయములు ఆదాము చరిత్ర** గాను **6-10 అధ్యాయములు నోవహు అతని కుమారులు చరిత్ర**గాను చూడగలము. నోవహు నుండి సుమారు వేయి ఏండ్లకు 11వ అధ్యాయములో అబ్రహాము పుట్టాడు. **11-25 అధ్యాయములో అబ్రహాము చరిత్ర** కలదు. అబ్రహాము కల్దీయుల దేశములోని ఊరు అను పట్టణమందుండి యితర దేవతలను పూజించుచుండగా (యెహో 24:2)మహిమ గల దేవుడు ప్రత్యక్షమై (అపో7:1వ) కనానుదేశమునకు రమ్మనిపిలిచాడు. 11వ. అధ్యాయము చివరలో తన తండ్రి తెరహును, భార్యశారాయిని, అన్న కుమారుడు లోతును వెంటబెట్టుకొని కనానుకు బయలుదేరి హారాను మట్టుకు వచ్చి నివసించాడు. తండ్రి తెరహు చనిపోయాక ఆర్జించిన ఆస్థితో 12వ. అధ్యాయ ప్రారంభములో దేవుని పిలుపు మేరకు కనానుకు వచ్చాడు. అప్పుడు అబ్రహాముకు 75 ఏండ్లు. కనానులో కరవురాగా 12వ అధ్యాయములో ఐగుప్తుకు వెళ్లి మందలతోను దాసదాసీలతోను కనానుకు తిరిగి వచ్చాడు. అబ్రహాముతోనున్నలోతు 13వ అధ్యాయములో సొదొమ గొమొర్రలకు వెళ్లాడు. సొదొమరాజు మరియు లోతు కుటుంబము శత్రువులచే చెరపట్టబడగా 14వ అధ్యాయములో అబ్రహాము విడిపించాడు. 15వ అధ్యాయములో దేవుడు వాగ్దానము చేసినను, పిల్లలు కలుగనందున 16వ అధ్యాయములో భార్య అగు శారాయి ఐగుప్తు నుండి వచ్చిన దాసియగు హాగరును అబ్రహాముకు 85 ఏండ్లవయస్సులో భార్యగా ఇచ్చినది. హాగరు అబ్రహాముకు ఇష్మాయేలును కనినది. ఆదికాండము **16-25 అధ్యాయములలో ఇష్మాయేలు చరిత్ర**

ఆది 18, 19, అధ్యాయాలలో లోతు ఆత్మీయపతనము, కుటుంబ వివరములు కలవు. ఆది 20వ అధ్యాయములో అబ్రహాము ఐగుప్తులోనున్న గెరారుకు వెళ్ళితిరిగి కనానుకు వచ్చాడు. ఆది 21 అధ్యాయములో అబ్రహాముకు నూరు ఏండ్ల వయసులో శారా ఇస్సాకును కనినది. ఆదికాండము **21-35 అధ్యాయములలో ఇస్సాకు చరిత్ర** కలదు. ఆది 22వ అధ్యా. దేవుడు ఇస్సాకును మోరియా పర్వతముపై బలి ఇమ్మని పరీక్షించగా అబ్రహాము బలిగా ఇచ్చాడు. 23వ అధ్యా. శారాచనిపోయినది. 24వ అధ్యాయములో ఇస్సాకు కు రిబ్కాతో వివాహము జరిగినది. ఈ గ్రంథమందు 24వ అధ్యాయము 67వచనములతో పెద్దది. వివాహము జీవితకాలములో పెద్ద సమస్య. 25వ అధ్యాయములో అబ్రహాము ఇష్మాయేలు చనిపోయిరి. ఇస్సాకుకు 60 ఏండ్ల వయసులో ఏశావు, యాకోబు అను ఇద్దరు కుమారులు పుట్టిరి. యాకోబు తన అన్నయగు ఏశావుకు చిక్కుడుకాయల కూరనిచ్చి, జేష్ఠత్వమును పొందాడు. ఆది **25-50 అధ్యాయములలో యాకోబు చరిత్ర** కలదు. 36 అధ్యాయములో ఏశావు సంతాన వివరములు కలవు. తండ్రి ఇస్సాకును, 27వ అధ్యాయములో యాకోబు, మోసగించి ఆశీర్వాదమును పొందగా ఏశావు, యాకోబును చంపకోరాడు. యాకోబు 28వ అధ్యాయములో పరారై మేనమామ యగు లాబాను దగ్గరకు వెళ్ళగోరి 29వ అధ్యాయములో హారాను చేరాడు. మామ కుమార్తెలైన లేయాను, రాహేలును, వారి దాసీలైన బిల్హాను, జిల్పాను పెళ్ళియాడాడు. ఆది 29-30వ అధ్యాయములలో వారికి 12 గురు కుమారులు ఒక కుమార్తె కలిగిరి. 1. రూబేను 2) షిమ్యోను 3) లేవీ 4) యూదా 5) దాను 6) నఫ్తాలి 7) గాదు 8) ఆషేరు 9) ఇశ్శాఖారు 10) జెబూలూను 11) యోసేపు 12) బెన్యామీను అనువారు కుమారులు. కుమార్తె దీనా. **30-50 అధ్యాయములలో యాకోబు కుమారుల చరిత్ర** కలదు. మామ దగ్గర 20 ఏండ్లు నివసించిన తరువాత యాకోబు కుమారులందరితో 35వ అధ్యాయములో కనానుకు వచ్చి నివసించాడు. అరణ్యములో మందలను మేపుచున్న అన్నల దగ్గరకు యోసేపు ప్రేమతో రాగా 37వ అధ్యాయములో అన్నలు పగతో 20 తులముల వెండికి యోసేపును ఇష్మాయేలీయులకు అమ్మిరి. వారు యోసేపును ఐగుప్తులో బానిసగా, ఆది 37వ అధ్యాయములో అమ్మివేసిరి. **38-50 అధ్యా ఐగుప్తులో యోసేపు చరిత్ర** కలదు. 39, 40 అధ్యాయములలో అనేక శ్రమలు తదుపరి యోసేపు ఐగుప్తులో రాజు అయ్యాడు. ఆది 41వ అధ్యాయములో యోసేపుకు మనష్షే, ఎఫ్రాయీములు పుట్టారు. **41-50 అధ్యాయములలో మనష్షే ఎఫ్రాయీముల చరిత్ర** కలదు. ప్రపంచమంత కరువు కలుగగా అన్నలు, తండ్రి యాకోబు అందరు ఆది 46వ అధ్యాయములో ఐగుప్తుకు వచ్చి నివసించారు. ఆది **46-50 అధ్యాయములలో ఐగుప్తులో యాకోబు అతని కుమారుల చరిత్ర** కలదు. ఆది 49, 50 అధ్యాయములలో యాకోబు, యోసేపు అందరు చనిపోయిరి. వివరములు ఆదికాండగ్రంథ విభజనలో కలవు. ప్రతి భాగములో అనగా ఇంచుమించు ప్రతి ఐదు అధ్యాయములో ఒక ప్రముఖుని జననము లేక ప్రయాణము ఉండుట గమనించగలరు. 12-25అ. లో అబ్రహాము చరిత్రలో గల దేవుని వివిధ పేరులు, తాను కట్టించిన నాలుగు బలిపీఠములు గమనించగలరు. 26అ. లో ఇస్సాకు త్రవ్వించిన నాలుగు బావులు గమనించండి.

కలదు. ఆది 17వ అధ్యాయములో ఇస్సాకును గూర్చిన వాగ్దానమివ్వబడినది.

## ఆదికాండ విభజన

గ్రంథకర్త మోషే (ద్వితీయ 31:24వ) కాలము క్రీ.పూ. 1440-1400

### అధ్యాయాల విభజన

5+5+5+5+4+5+6+5+5+5=50 అధ్యాయము

### 1) 1-5 అధ్యాయములు ఆదాము చరిత్ర

1 అధ్యా. సృష్టిప్రారంభం - ఆదాము ప్రారంభం
2 అధ్యా. ఆదాము ప్రారంభ వివరము
3 అధ్యా. శోధన పాపము ప్రారంభం.
4 అధ్యా. కయీను, హేబెలు-మొదటి హత్య (3,4,8వ)
5 అధ్యా. ఆదాము నుండి నోవహు వరకు వంశావళులు

### 2) 6-10 అధ్యాయములు నోవహు చరిత్ర

6 అధ్యా. పాపము - నీతిమంతుడైన నోవహు-రానున్న ప్రళయము (5-7వ)
7 అధ్యా. ప్రచండ ప్రళయ వివరము (23వ)
8 అధ్యా. నీరు భూమిపై తగ్గిపోవుట-బలిఅర్పించిన నోవహు(20వ)
9 అధ్యా. ప్రళయము తదుపరి నోవహు జీవితము (20వ)
10 అధ్యా నోవహు కుమారుల వంశావళి.

### 3) 11-25 అధ్యాయములు అబ్రహాము చరిత్ర

11 అధ్యా బాబేలు గోపురము - అబ్రహాము ప్రారంభం (9,21వ)
12 అధ్యా అబ్రహాము పిలువ బడుట-విధేయుడై కనానుకు వెళ్ళుట(1-4వ)
13 అధ్యా అబ్రహాము, లోతులు వేరగుట-లోతుసొదమలో నివసించుట(11-12వ)
14 అధ్యా అబ్రహాము, లోతును శత్రువుల నుండి విడిపించుట-దేవునిచే ఆశీర్వదించబడుట (16,19వ)
15 అధ్యా అభయమిచ్చు దేవుడు అబ్రహాముతో నిబంధన చేయుట (21వ)

### 4) 16-25 అధ్యాయములు ఇష్మాయేలు చరిత్ర

16 అధ్యా ఇష్మాయేలు జననము (15వ)
17 అధ్యా అబ్రహాము మరియు ఇష్మాయేలు సున్నతి పొందుట (26వ)
18 అధ్యా సొదొమ గొమొర్రాపట్టణముల నాశనమునుగూర్చిన వర్తమానము (17వ)
19 అధ్యా సొదొమ గొమొర్రాల నాశనము (25వ)
20 అధ్యా అబ్రహాము - అబీమెలెకు (9,10వ)

### 5) 21-35 అధ్యాయములు ఇస్సాకు చరిత్ర

21 అధ్యా ఇస్సాకు జననము - నిత్యుడైన దేవుడు (3,33వ)
22 అధ్యా అబ్రహాము ఇస్సాకును బలిగా అర్పించుట (14వ)
23 అధ్యా శారా మరణము (2,19వ)
24 అధ్యా ఇస్సాకుకు రిబ్కాకు వివాహము (67వ)
25 అధ్యా అబ్రహాము, ఇష్మాయేలు మరణించుట. ఏశావు,యాకోబుల జననము. (8,17,26వ)

## 6) 25-50 అధ్యాయములు యాకోబు చరిత్ర

25 అధ్యా — యాకోబు జననము (26వ) 26 అధ్యా ఇస్సాకు - అబీమెలెకు (31వ)
27 అధ్యా — ఇస్సాకును మోసగించిన యాకోబు. ఏశావు, యాకోబును చంపచూచుట.(36వ)
28 అధ్యా — యాకోబు హారానువైపు ప్రయాణము చేయుట.
29 అధ్యా — యాకోబు, లేయాను మరియు రాహేలును వివాహమాడుట(23,28వ)
లేయాకు నలుగురు పిల్లలు పుట్టుట.

## 7) 30-50 అధ్యాయములు యాకోబు కుమారుల చరిత్ర

30 అధ్యా — యాకోబు కుమారుల జననము - మందల సంపాదన
31 అధ్యా — యాకోబు హారాను నుండి కనానుకు ప్రయాణము.
32 అధ్యా — మార్గ మధ్యమందు దేవునితో పోరాడి ఇశ్రాయేలుగా ఆశీర్వదించబడుట. (28వ)
33 అధ్యా — యాకోబు, ఏశావును కలిసికొనుట (4వ)
34 అధ్యా — షిమ్యోను, లేవీలు దీనాను బట్టి హమోరును అతని కుమారుని చంపుట. (26వ)
35 అధ్యా — బేత్లెహేములో బెన్యామీనును కని రాహేలు మరణించుట- ఇస్సాకు మరణం.(18,29వ)

## 8) 36-50 అధ్యాయములు ఐగుప్తులో యోసేపు చరిత్ర

36 అధ్యా — ఎదోము అనబడిన ఏశావు వంశావళి.
37 అధ్యా — మిద్యానీయులకు, ఐగుప్తీయులకు అమ్మివేయబడిన యోసేపు(28వ)
38 అధ్యా — యూదా పాపము (26వ)
39 అధ్యా — యోసేపు పోతీఫరు ఇంటిలోను, చెరసాలలోను సఫలుడగుట.(5,23వ)
40 అధ్యా — ఫరోయొక్క పానదాయకుడు, భక్షకారుడు కలకనుట- యోసేపు ద్వారా భావము, నెరవేర్పు (5వ)

## 9) 41-50 అధ్యాయములు మనష్షే - ఎఫ్రాయీముల చరిత్ర

41 అధ్యా — ఫరోకలలు కనుట - యోసేపు భావము తెలుపుట ఐగుప్తుకు అధిపతియైన
యోసేపు - యోసేపు కుమారులైన మనష్షే ఎఫ్రాయీములు. (1,25,51వ)
42 అధ్యా — ఆహారము కొరకు ఐగుప్తుకు వచ్చిన యాకోబు కుమారులు (5వ)
43 అధ్యా — ఆహారము కొరకు రెండవ మారు ఐగుప్తుకు వచ్చిన యాకోబు కుమారులు (15వ)
44 అధ్యా — యోసేపు అన్నలతో సంభాషణ
45 అధ్యా — యోసేపు అన్నలకు తన్ను తాను పరిచయము చేసికొనుట. (3వ)

## 10) 46 - 50 అధ్యాయములు ఐగుప్తులో యాకోబు చరిత్ర

46 అధ్యా — ఐగుప్తుకు వచ్చిన యాకోబు, అతని సంతానము (27వ)
47 అధ్యా — ఐగుప్తులో ఫరోను కలిసిన యాకోబు అతని సంతానము. (7వ)
48 అధ్యా — యోసేపు కుమారులను దీవించిన యాకోబు (20వ)
49 అధ్యా — యాకోబు తన కుమారులను దీవించుట, యాకోబు మరణము. (28,33వ)
50 అధ్యా — యాకోబు సమాధి - యోసేపు మరణము. (14,26వ)

## ఆదికాండము

1వ. అధ్యాయము 5+3+5+6+4+4+4=31వ

**అంశము :- సృష్టి ప్రారంభము - ఆదాము ప్రారంభము**

1-5వ. భూమ్యాకాశముల సృష్టి - మొదటి దినమున చేసిన వెలుగు, చీకటి
6-8వ. రెండవ దినమున చేసిన ఆకాశము
9-13వ. మూడవ దినమున చేసిన ఫల వృక్షములు
14-19వ. నాల్గవ దినమున చేసిన జ్యోతులు
20-23వ. ఐదవ దినమున చేసిన పక్షులు,జలచరములు 24-27వ. ఆరవ దినము చేసిన భూమిపై నుండు పురుగుల, పశువులు - మానవసృష్టి
28-31వ. మానవులకు దేవుని ఆశీర్వాదము.

2వ. అధ్యాయము 3+4+10+8=25వ

**అంశము :- మానవ సృష్టి వివరములు.**

1-3వ. ఏడవదినమున విశ్రమించిన దేవుడు 4-7వ. మానవ నిర్మాణ విధము
8-17వ. ఏదేను తోట అందలి వృక్షముల వివరములు
18-25వ ఆదాముకు సాటియైన సహాయమును చేయుట.

3వ. అధ్యాయము 5+3+5+6+5=24వ

**అంశము :- శోధన - పాపపు ప్రారంభము**

1-5వ. పాపముకై హవ్వను సాతాను ప్రేరెపించుట.
6-8వ. హవ్వ, ఆదాములలో పాప ప్రవేశము
9-13వ. దేవుని యెదుట పాపమును ఒప్పుకొనిన ఆదాము హవ్వలు
14-19వ. శపించబడిన సాతాను, హవ్వ, ఆదాము, నేల 20-24వ. దేవుడు ఆదాము హవ్వలకు చర్మపు చొక్కాయిలు చేయించుటకు ఏదేను తోట నుండి తోలివేయుట.

4వ. అధ్యాయము 5+10+9+2=26వ

**అంశము :- కయీను హేబెలుల అర్పణలు(3-4వ)-మొదటి హత్య (8వ)**

1-5వ. కయీను, హేబెలు దేవునికి తెచ్చిన అర్పణలు
6-15వ. కయీను తమ్ముడైన హేబెలును చంపుట.
16-24వ. కయీను వంశావళి 25-26వ. షేతు, ఎనోషు.

5వ. అధ్యాయము 5+6+6+7+8=32వ

**అంశము :- ఆదాము నుండి నోవహుల సంతానము.**

1-5వ. ఆదాము సంతానము 6-11వ. షేతు - ఎనోషుల సంతానము
12-27వ. కెయినాను, మహలేలుల సంతానము18-24వ. ఏరెదు-హనోకుల సంతానము
25-32వ. మెతూషెల, లెమెకు, నోవహుల సంతానము.

6వ. అధ్యాయము 12+10 = 22వ

**అంశము :- పాపము - రానున్న ప్రళయము (5-7వ)**

1-12వ. దేవుని సన్నిధిలో పాపము చేసి చెడిపోయిన భూలోకము - నీతిపరుడైన నోవహు

13-22వ. దేవుని సెలవు చొప్పున ప్రళయము నుండి తప్పించుకొనుటకు ఓడ చేయబడుట.

7వ. అధ్యాయము 5+11+8=24వ

**అంశము :- ప్రచండ ప్రళయ వివరము (23వ)**

1-5వ. ఓడలో ప్రవేశించవలెనన్న ఆజ్ఞ

6-16వ. ఓడలో ప్రవేశించి రక్షింపబడిన నోవహు కుటుంబము, జీవులు

17-24వ. ఓడలో ప్రవేశించక నశించిన ప్రజలు

8వ అధ్యాయము 4+5+5+5+3=22వ

**అంశము :- నీరు భూమి పై తగ్గిపోవుట-దేవునికి బలి అర్పించిన నోవహు (20వ)**

1-4వ. ఆరారాతు కొండ శిఖరముపై నిలిచిన ఓడ

5-9వ. 10-14వ. సమస్త నీరుఇంకి ఆరిపోయిన నేల

15-19వ. ఓడ నుండి బయటకు వచ్చి ఆశీర్వదింపబడిన నోవహు

20-22వ. దేవునికి దహన బలినర్పించి తృప్తి పరిచిన నోవహు

9వ అధ్యాయము 7+10+2+10=29వ

**అంశము :- ప్రళయము తదుపరి నోవహు జీవితము (20వ)**

1-7వ. దేవుడు ఆశీర్వదించిన నోవహు 8-17వ. దేవుని ప్రేమ - నిబంధన

18-19వ. దేవుని దీవెన 20-29వ. శాపము

10వ. అధ్యాయము 5+15+12=32వ

**అంశము :- నోవహు కుమారుల వంశావళి.**

1-5వ. యాపేతు వంశావళి 6-20వ. హాము వంశావళి

21-32వ. షేము వంశావళి

11వ. అధ్యాయము 9+16+7=32వ.

**అంశము :- బాబెలు గోపురము (9వ) - అబ్రాహాము ప్రారంభము (26వ)**

1-9వ. బాబెలు గోపుర నిర్మాణము-జనులభాషల తారుమారు

10-25వ. షేము నుండి తెరహు వరకు వంశావళి వివరములు

26-32వ. అబ్రాహామును దేవుడు పిలుచుట. తండ్రితో బయలుదేరి హారానుమట్టుకు వచ్చి నివసించుట.

12వ. అధ్యాయము 5+4+5+7=21వ.

**అంశము :- <u>మహిమ గల దేవుడు</u>-అబ్రాహాము పిలుపు - కనానుకు వెళ్ళిన అబ్రాహాము (1-4వ)**

1-5వ. దేవుని పిలుపుకు లోబడి కనానుకు వచ్చిన అబ్రహాము

6-9వ. (1) <u>మోరేలోను</u> (2) <u>బేతేలు</u> సమీపమున బలిపీఠములను కట్టిన అబ్రాహాము

10-14వ. కనానులో కరువును బట్టి ఐగుప్తుకు వెళ్ళిన అబ్రహాము

15-21వ. ఐగుప్తు నుండి ఫరో, అబ్రాహామును అతనికి కలిగిన సమస్తమును పంపివేయుట.

13వ. అధ్యాయము 4+8+6=18వ

**అంశము:- అబ్రాహాము లోతులు వేరగుట-లోతు సొదొమలోనివసించుట (11-12వ)**

1-4వ. అబ్రాహాము మొదట బలిపీఠము కట్టిన స్థలమునకు వచ్చుట.

5-12వ. లోతు అబ్రాహాము నుండి వేరై సొదొమ దగ్గర నివసించుట

13-18వ. అబ్రాహాముకు దైవప్రత్యక్షత కలుగుట-(3)మమ్రేలో బలిపీఠము కట్టుట

14వ. అధ్యాయము 12+5+3+4=24వ

**అంశము:- అబ్రాహాము లోతును విడిపించుట (16వ)- సర్వోన్నతుడైన దేవుని చేత ఆశీర్వదించబడుట (19వ)**

1-12వ. లోతు చెరపట్టబడుట

13-17వ. అబ్రాహాము రాజులను జయించి లోతును విడిపించుట.

18-20వ. అబ్రాహాము ఆశీర్వదించబడుట. 21-24వ. అబ్రాహాము శోధన జయించుట.

15వ. అధ్యాయము 7+5+5+4=21వ

**అంశము :- అభయమిచ్చు దేవుడు అబ్రాహాముతో నిబంధనచేయుట.**

1-7వ. అబ్రాహాముకు అభయమిచ్చి సంతానము గూర్చి దేవుడు వాగ్దానము చేయుట.

8-12వ. అబ్రాహాము దేవునికి బలిచేయుట.

13-17వ. దేవుడు బలిని అంగీకరించుట

18-21వ. దేవుడు అబ్రాహాముతో నిబంధన చేయుట.

16వ. అధ్యాయము 6+6+4=16వ

**అంశము :- విను దేవుడు-చూచుచున్న దేవుడు-ఇష్మాయేలు జననము (15వ)**

1-6వ. హాగరు అబ్రాహాముకు భార్యగా ఇవ్వబడుట - హాగరు గర్భవతియగుట

7-12వ. ఇంటి నుండి పారిపోయిన హాగరుతో దేవుడు మాటలాడుట

13-16వ. హాగరు ఇష్మాయేలును కనుట.

17వ. అధ్యాయము 6+8+8+5=27వ

**అంశము :- సర్వశక్తి గల దేవుడు-అబ్రాహాము ఇష్మాయేలు సున్నతి పొందుట (26వ)**

1-6వ. అబ్రాము పేరు అబ్రహాముగా మార్చబడుట.

7-14వ. అబ్రాహాముతో దేవుడు నిబంధన చేయుట

15-22వ. అబ్రాహాము కుటుంబ వివరములు

23-27వ. అబ్రాహాము ఇంటివారు సున్నతి పొందుట.

18వ. అధ్యాయము 15+7+11=33వ

**అంశము :- అసాధ్యములు లేని దేవుడు-సొదొమ గొమఱ్ఱా నాశనమును గూర్చిన వర్తమానము (17వ)**

1-15వ. ఆతిథ్యమిచ్చు అబ్రాహాము 16-22వ. సాగనంపుచున్న అబ్రాహాము

23-33వ. దేవుని సన్నిధిలో నిలిచి ప్రార్థించిన అబ్రాహాము.

19వ అధ్యాయము 15+14+9=38వ.

**అంశము :- సొదొమ గొమఱ్ఱల నాశనము (25వ)**

1-15వ. సొదొమ లోనున్న లోతు

16-29వ. సొదొమ నాశనము నుండి తప్పించబడినలోతు 30-38వ. మత్తుడైన లోతు.

20వ. అధ్యాయము 8+10=18వ

**అంశము :- అబ్రాహాము - అబీమెలెకు (9-10వ)**

1-8వ. అబీమెలెకు రాజు శారాను తనయింట చేర్చుకొనుట

9-18వ. శారాను అబ్రాహాముకు అప్పగించిన అబీమెలెకు.

21వ. అధ్యాయము 7+7+7+13=34వ

**అంశము :- ఇస్సాకు జననము (3వ) - <u>నిత్యుడైన దేవుడు</u> (33వ)**

1-7వ. అబ్రాహాముకు ఇస్సాకును కనిన శారా

8-14వ. ఇస్సాకును పరిహసించిన ఇష్మాయేలును పంపివేసిన అబ్రాహాము

15-21వ. పారాను అరణ్యమందుపెరిగి పెండ్లాడిన ఇష్మాయేలు

22-34వ. అబీమెలెకుతో ప్రమాణము చేసిన అబ్రాహాము

22వ. అధ్యాయము 3+3+3+3+2+5+5=24వ

**అంశము :- అబ్రాహాము ఇస్సాకును బలిగా అర్పించుట-<u>చూచుకొనుదేవుడు</u> (14వ)**

1-3వ. అబ్రాహాము విధేయత 4-6వ. అబ్రాహాము విశ్వాసము

7-9వ. విసుకుపడని అబ్రాహాము(4)<u>మోరియా పర్వతము పై బలిపీఠము కట్టుట</u>

10-12వ. అబ్రాహాము విజయము

13-14వ. యెహోవా ఈరే 15-19వ. అబ్రాహాము పొందిన ఆశీర్వాదములు

20-24వ. రిబ్కాను గూర్చిన వార్త వినిన అబ్రాహాము

23వ. అధ్యాయము 3+3+3+3+2+5+5=24వ.

**అంశము :- శారా మరణము (2వ) సమాధి (19వ)**

1-4వ. శారా మరణించగా పాతిపెట్టుటకు భూమికై హేతు కుమారుల నడుగుట

5-16వ. భూమికి వెలయిచ్చికొనుట. 17-20వ. శారా సమాధి

24వ. అధ్యాయము 9+5+7+7+22+11+6=67వ.

**అంశము :- ఇస్సాకు వివాహము (67వ)-<u>పరలోకపు దేవుడు</u>**

1-9వ. అబ్రాహాము ఇంటి పెద్ద దాసునితో చేసిన ప్రయాణము

10-14వ. హారానుకు ప్రయాణము- ప్రార్థన 15-21వ. రిబ్కా పరిచర్య

22-28వ. రిబ్కా వస్తువులు పుచ్చుకొని అన్న లాబానుకు చూపుట.

29-50వ. లాబాను జరిగిన సంగతులు విని ఇది దేవుని కార్యమని అంగీకరించుట.

51-61వ. లాబాను రిబ్కాను పంపుట 62-67వ. ఇస్సాకు రిబ్కాను పరిగ్రహించుట.

25వ. అధ్యాయము 6+12+8+8=34వ

**అంశము :- అబ్రాహాము మరణము(8వ)-ఇష్మాయేలు మరణము (17వ) - ఏశావు యాకోబుల జననము (26వ)**

1-6వ. అబ్రాహాము తదుపరి సంతానము 7-11వ. అబ్రాహాము మరణము 12-18వ. ఇష్మాయేలు వంశావళి-మరణము 19-26వ. ఏశావు మరియు యాకోబుల జననము :- 27-34వ. ఆకలిగొన్న ఏశావుకు చిక్కుడుకాయల వంటకమిచ్చి జ్యేష్ఠత్వమును పొందిన యాకోబు.

26వ. అధ్యాయము 5+28+2=35వ.

**అంశము :- ఇస్సాకు - అబీమెలెకు (31వ)**

1-5వ. ఇస్సాకుకు దేవుని వాగ్దానము 6-15వ. అభివృద్ధి

16-33వ. ఇస్సాకు బావులు త్రవ్వించుట. 34-35వ. ఏశావు భార్యలు

27వ అధ్యాయము 4+13+12+11+6=46వ
**అంశము :- ఇస్సాకును మోసగించిన యాకోబు (36వ) - ఏశావు యాకోబును చంపచూచుట.**
1-4వ. ఇస్సాకు ఆశీర్వాదమును గూర్చి రిబ్కా యాకోబుకు చెప్పుట
5-17వ. ఆశీర్వాదము కొరకు యాకోబును ఇస్సాకు నొద్దకు పంపుట.
18-29వ. యాకోబు ఆశీర్వదించబడుట
30-40వ.ఆశీర్వాదమును పోగొట్టుకొనిన ఏశావు.
41-46వ. యాకోబును లాబాను నొద్దకు వెళ్ళుమని రిబ్కాచెప్పుట.
28వ. అధ్యాయము 5+4+6+4=19వ
**అంశము :- యాకోబు హారాను వైపుకు ప్రయాణము చేయుట**
1-5వ. యాకోబు ప్రయాణము 6-9వ. ఏశావు భార్యలు
10-15వ. యాకోబుకు కలలో దేవుడు సెలవిచ్చుట.
16-19వ. ఆరాధన 20-22వ. మ్రొక్కుబడి
29వ అధ్యాయము 13+17+5=35వ
**అంశము :- యాకోబు లేయాను, రాహేలును వివాహమాడుట (23,28వ)**
1-13వ. యాకోబు రాహేలును, లాబానును కలిసికొనుట
14-30వ. యాకోబు భార్యల కొరకు కొలవుచేయుట.
31-35వ. యాకోబుకు లేయా పిల్లలను కనుట.
30వ. అధ్యాయము 8+5+8+3+10+9=43వ
**అంశము:- యాకోబు కుమారుల జననము (1-24వ)-మందల సంపాదన (43వ)**
1-8వ. బిల్హా ద్వారా కలిగిన యాకోబు కుమారులు
9-13వ. జిల్పా ద్వారా యాకోబుకు కలిగిన కుమారులు
14-21వ. లేయా కుమారులు 22-24వ. రాహేలు కుమారులు
25-34వ. యాకోబు, లాబానుల సంభాషణ 35-43వ. మందల అభివృద్ధి
31వ. అధ్యాయము 18+19+18=55వ
**అంశము :- యాకోబు హారాను నుండి కనానుకు ప్రయాణము**
1-18వ. యాకోబు తన దేశమునకు బయలు దేరుట.
19-37వ. యాకోబు తన మామతో మాటలాడుట.
38-55వ. యాకోబు, లాబానుల ప్రయాణము
32వ అధ్యాయము 2+6+4+9+11=32వ
**అంశము :- మార్గమధ్య మందు యాకోబు దేవునితో పోరాడి ఇశ్రాయేలుగా మారుట (28వ)**
1-2వ. యాకోబు దేవదూతలను కలిసికొనుట
3-8వ. యాకోబు ఏశావును గూర్చి తెలిసికొనుట, 9-12వ. యాకోబు విజ్ఞాపణ
13-21వ. యాకోబు ఏశావుకు పంపిన కానుక
22-32వ. యాకోబు దేవునితో పోరాడి గెలుచుట-ఇశ్రాయేలుగా పేరు మారుట.

33వ. అధ్యాయము 16+4=20వ
**అంశము :- యాకోబు ఏశావులు కలిసికొనుట (4వ)**
1-16వ. యాకోబు ఏశావులు కలిసికొనుట 17-20వ. షెకెములో నివసించుట.
34వ. అధ్యాయము 17+14=31వ
**అంశము :- దీనాను బట్టి హమోరు అతని కుమారుడు చంపబడుట (26వ)**
1-17వ. హమోరుకుమారుడగు షెకెము యాకోబు కుమార్తెయైన దీనాను చెరుపుట వివాహమాడ గోరుట-ఇశ్రాయేలీయుల సలహా ప్రకారము సున్నతిపొందుటకు అంగీ కరించుట.
18-31వ. సున్నతిపొంది బాధపడుచున్న రాజును, రాకుమారుడిని, ప్రజలను, లేవీ, షిమ్యోనులు చంపిదోచుకొనుట.
35వ. అధ్యాయము 8+7+7+7=29వ.
**అంశము :- బేత్లెహేములో రాహేలు మరణము (18వ) - హెబ్రోనులో ఇస్సాకు మరణము (29వ)**
1-8వ. బేతేలులో బలిపీఠము, 9-15వ. బేతేలులో దేవుడు యాకోబు తోమాటలాడుట.
16-22వ. బెన్యామీను జననము - రాహేలు మరణము
23-29వ. యాకోబు కుటుంబ వివరాలు - ఇస్సాకు మరణము
36వ అధ్యాయము 5+3+11+11+13=43వ
**అంశము :- ఎదోము అనబడిన ఏశావు వంశావళి**
1-5వ. ఏశావు సంతానము, 6-8వ. ఏశావు యాకోబులు వేరగుట
9-19వ. ఏశావు నుండి వచ్చిన నాయకులు 20-30వ. హోరీయుల నాయకులు
31-43వ. ఎదోము దేశపు రాజులు
37వ అధ్యాయము 11+6+7+4+8=36వ
**అంశము :- మిద్యానీయులకు ఐగుప్తీయులకు అమ్మబడిన యోసేపు (28వ)**
1-11వ. తండ్రి చేత ప్రేమించబడిన యోసేపు - కలలను బట్టి అన్నలతో ద్వేషించబడిన యోసేపు
12-17వ. అన్నల క్షేమము కోరిన యోసేపు
18-24వ. అన్నలు దురాలోచనలతో యోసేపును గుంటలోవేయుట
25-28వ. అన్నలచే మిద్యానీయులకు అమ్మబడిన యోసేపు
29-36వ. యోసేపు కొరకై దుఃఖించిన తండ్రి
38వ. అధ్యాయము 5+5+16+4=30వ
**అంశము :- యూదాపాపము (26వ)**
1-5వ. యూదా సంతానము 6-10వ. యూదా ఇద్దరు కుమారులు చనిపోవుట
11-26వ. యూదా కంటే నీతిమంతురాలైన తామారు
27-30వ. యూదాకు తామారు కనిన సంతానము
39వ. అధ్యాయము 6+6+6+5=23వ
**అంశము :- యోసేపు పోతీఫరు ఇంటిలోను, చెరసాలలోను సఫలుడగుట (5-23వ)**
1-6వ. ఫలించిన యోసేపు -పోతీఫరుకు పరిచారకుడైన యోసేపు
7-12వ. ఇంటిలో పైవాడుగానున్న యోసేపు-పాపము నుండి పారిపోయిన యోసేపు
13-18వ. అన్యాయముగా నేరము మోపబడిన యోసేపు
19-23వ. చెరసాలలో వేయబడిన యోసేపు - చెరసాలలో పై వాడైన యోసేపు

**అంశము :- ఫరోపానదాయకుడు, భక్షకారుడు కలలుకనుట (5వ)**

1-8వ. చెరసాలలో కలలుకనిన పానదాయకుడు, భక్షకారుడు

9-15వ. పానదాయకునికలకు అర్థము చెప్పిన యోసేపు

16-23వ. భక్షకారునికలకు అర్థము చెప్పుట-మూడవదినమున కలల భావము నెరవేరుట.

41వ. అధ్యాయము 7+6+11+12+10+11=57వ

**అంశము :- ఫరోకలకనుట (1వ) - యోసేపు భావము తెలుపుట (25వ) - యోసేపు కుమారులు (51,52వ)**

1-7వ. ఫరోకలలుకనుట

8-13వ. పానదాయకుల అధిపతి యోసేపుకు ఫరోను పరిచయము చేయుట

14-24వ. ఫరో యోసేపుకు కలలు వివరించుట

25-36వ. యోసేపు ఫరోకు కలల భావము చెప్పుట-తక్షణ కర్తవ్యమును ఫరోకు తెలుపుట

37-46వ. యోసేపు అధికారి యగుట - వివాహము

47-57వ. పంట సమకూర్చి అమ్ముట యోసేపుకు ఇద్దరు కుమారులు కలుగుట

42వ అధ్యాయము 4+13+8+9+4=38వ

**అంశము :- ఆహారము కొరకు ఐగుప్తుకు వచ్చిన యాకోబు కుమారులు (5వ)**

1-4వ. కరువును బట్టి కనాను నుండి యోసేపు సహోదరులు ఐగుప్తుకు వెళ్ళుట.

5-17వ. యోసేపు తన సహోదరులను బంధించుట

18-25వ. యోసేపు తన సహోదరులకు ధాన్యము పంపుట

26-34వ. యోసేపు సహోదరులు తండ్రికి సమాచారము చెప్పుట

35-38వ. గోనెలలో నున్న రూకలు

43వ అధ్యాయము 14+12+8=34వ

**అంశము :- ఆహారము కొరకు రెండవ మారు ఐగుప్తుకు వచ్చిన యాకోబు కుమారులు (15వ)**

1-14వ. కరవును బట్టి రెండవసారి ఆహారము కొరకు ఐగుప్తుకు వెళ్ళుట

15-26వ. బెన్యామీనుతో కలిసి సోదరులందరు యోసేపును ఐగుప్తులో కలిసికొనుట

27-34వ. యోసేపు సోదరులతో కలిసి విందు అరగించుట

44వ. అధ్యాయము 3+12+19=34వ

**అంశము :- యోసేపు అన్నలతో సంభాషణ**

1-3వ యోసేపు అన్నలకు ధాన్యమిచ్చి పంపుట

4-15వ. యోసేపు సోదరులను వెనుకకు రప్పించుట

16-34వ. యూదా యోసేపుతో మనవి చేయుట.

45వ అధ్యాయము 15+9+4=28వ

**అంశము :- యోసేపు అన్నలకు తన్నుతాను పరిచయము చేసికొనుట(3వ)**

1-15వ. సోదరులకు యోసేపు తన్నుతాను బయలు పరచుకొనుట

16-24వ. తండ్రి ఇంటి వారిని ఐగుప్తునకు రప్పించుటకు యోసేపు ఏర్పాటు చేయుట

25-28వ. యోసేపు అన్నలు తండ్రికి సంగతులు వివరించి చెప్పుట

46వ. అధ్యాయము 7+20+7=34వ

46వ. అధ్యాయము 7+20+7=34వ

**అంశము :- ఐగుప్తుకు వచ్చిన యాకోబు - అతని సంతానము (27వ)**

1-7వ. దేవుడు యాకోబుకు దర్శన మిచ్చుట, 8-27వ. యాకోబు కుటుంబము

28-34వ. యాకోబు యోసేపులు కలిసికొనుట

47వ అధ్యాయము 12+10+5+4=31వ

**అంశము :- ఐగుప్తులో ఫరోను కలిసిన యాకోబు, అతని సంతానము (7వ)**

1-12వ. ఫరోయెదుటకు వచ్చిన యాకోబు

13-22వ కనానీయులందరు ఐగుప్తులో ఆహారము కొనుట.

23-27వ. ఫరోకొరకు ఏర్పరచబడిన భాగము

28-31వ. యోసేపుతో యాకోబు తన సమాధిని గూర్చి చెప్పుట

48వ. అధ్యాయము 7+7+8=22వ

**అంశము :- యోసేపు కుమారులను దీవించిన యాకోబు (20వ)**

1-7వ. యోసేపు తన కుమారులను తండ్రి ఎదుట నుంచుట

8-14వ. యోసేపు తన కుమారులను గూర్చి తండ్రితో మాటలాడుట

15-22వ యోసేపు కుమారులను యాకోబు ఆశీర్వదించుట

49వ. అధ్యాయము 27+6=33వ

**అంశము :- యాకోబు తన కుమారులను దీవించుట (28వ), యాకోబు మరణము (33వ)**

1-27వ. యాకోబు తన కుమారులను దీవించుట

28-33వ. యాకోబు మరణము

50వ అధ్యాయము 7+7+7+5=26వ

**అంశము :- యాకోబు సమాధి (14వ)-యోసేపు మరణము(26వ)**

1 -7వ. యాకోబును సమాధి చేయుటకు కనానుకు వెళ్ళిన యోసేపు

8-14వ. యాకోబును పాతిపెట్టిన యోసేపు, 15-21వ. యోసేపు అన్నల నాదరించుట

22-26వ. యోసేపు తన మరణమును గూర్చి సెలవిచ్చుట

---

**యూదుల మాసములు**

| | |
|---|---|
| 1. అబీబు. నిర్గ 13:4 లేక నీసాను. ఎస్తేరు 3:7. | 2. జీవు. I రాజులు 6:1 |
| 3. సీవాను. ఎస్తేరు 8:9 | 4. తమ్మూజు. జెకర్యా 8:19 |
| 5. అబ్. జెకర్యా 8:19 | 6. ఏలూలు. నెహెమ్యా 7:15 |
| 7. ఏతనీము. I రాజులు 8:2 | 8. బూలు. I రాజులు 6:38 |
| 9. కిస్లేవు. జెకర్యా 7:1 | 10. టెబేతు. ఎస్తేరు 2:16 |
| 11. సేబాటు. జెకర్యా 1:7 | 12. ఆదారు. ఎస్తేరు 3:7 |

## నిర్గమ కాండ పరిచయము

ఈ గ్రంథము వియల్లే షమోత్ అని హెబ్రీ బైబిల్‌లోను, ఎక్సోడస్ అని గ్రీకుబైబిలులోను, ఇంగ్లీషు బైబిలులోను పిలువబడుచున్నది. ఎక్సిట్ (EXIT) అను పదమునకు నిర్గమము అని అర్థము. ఐగుప్తు నుండి ఇశ్రాయేలీయులను బయటకు నడిపించిన గ్రంథము కనుక దీనిని నిర్గమ కాండము అనిరి. యోసేపు ఐగుప్తుకు క్రీ.పూ. 1840 లలో వచ్చినది మొదలు సుమారు 400 ఏండ్లకు అనగా క్రీ.పూ. 1440 లో యోసేపును ఎరుగని ఫరోరాజు ఐగుప్తును పాలించాడు. బహుగా వృద్ధినొందిన ఇశ్రాయేలీయులను మొదటి అధ్యాయములో శ్రమపెట్టాడు. ఇశ్రాయేలీయులు దేవునికి మొరపెట్టగా మోషే ద్వారా దేవుడు వారిని ఐగుప్తు దాస్యము నుండి విడిపించ నిశ్చయించాడు. రెండవ అధ్యాయములో మోషే పుట్టుట, రాజ గృహములో పెరిగి మిద్యానుకు పారిపోయి మిద్యాను యాజకుడైన రగూయేలు యిత్రో కుమార్తె అయిన సిప్పోరాను వివాహమాడి, మామ మందను 40 ఏండ్లు మేపుచుండెను. 80 ఏండ్ల వయస్సులో ఉన్న మోషేకు దేవుడు ప్రత్యక్షమై మూడవ అధ్యాయములో మోషేను ఫరోయొద్దకు వెళ్ళి ఇశ్రాయేలీయులను విడిపించు విషయము ఫరోతో మాటలాడుటకు సిద్ధపరచాడు. కనానుకు ప్రజలను నడిపించుటకు **1-4 అధ్యాయములలో దేవుడు మోషేను సిద్ధపరచాడు.** ఐగుప్తు దేశముపైకి పది తెగుళ్ళను దేవుడు పంపి ఫరో ఇశ్రాయేలీయులను కనానుకు పంపునట్లు **5-11 అధ్యాయములలో ఫరో రాజ హృదయమును సిద్ధపరచెను.** ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశ మందలి గోషేను ప్రాంతమందలి రామసేసు నుండి క్రీ.పూ. 1440లో బయలుదేరి **12-14 అధ్యాయములలో ఎర్రసముద్రము వరకు ప్రయాణము** చేసిరి. ఎర్రసముద్రము నుండి ప్రయాణమై **15-18 అధ్యాయాలలో హోరేబు అనబడిన సీనాయి పర్వతము వరకు ప్రయాణము** చేసిరి. **19-24 అధ్యాయములలో దేవుడు ధర్మశాస్త్రము ఇచ్చెను.** అనగా 10 ఆజ్ఞలు కలిగిన రెండు రాతిపలకలను, నైతిక పరమైన ఆజ్ఞను 19వ. అధ్యాయములో ఇచ్చాడు. 20-21వ అధ్యాయములలో సాంఘీక ఆజ్ఞలను, 22-24 అధ్యాయములలో సామాజిక ఆజ్ఞలను ఇచ్చాడు. **25-31 అధ్యాయములలో ప్రత్యక్ష గుడార నిర్మాణమును గూర్చిన వివరములు** తెలిపాడు. **32-34 అధ్యాయములలో రెండవ సారి ఆజ్ఞలను ఇచ్చాడు.** 32వ అధ్యాయములో రెండు రాతిపలకలను మోషే పగులగొట్టగా దేవుడు మోషేతో 33వ అధ్యాయములో మాటలాడి 34వ అధ్యాయములో పది ఆజ్ఞలను మోషే తయారు చేసిన రెండు రాతిపలకలపై మరల వ్రాసాడు. **35-40 అధ్యాయములలో ప్రత్యక్షగుడార నిర్మాణము,** యాజకుల ప్రతిష్ఠ, మందిర ప్రతిష్ఠ జరిగింది. వివరములు నిర్గమ కాండ విభజనలో కలవు.

## నిర్గమ కాండవిభజన

గ్రంథకర్త : మోషే (ద్వితీయ 31:24)   కాలము : క్రీ.పూ.1440-1400

అధ్యాయాల విభజన = 11+7+13+9=4+7+3+4+6+7+3+6= 40 అధ్యా.

1 -11అ. సిద్ధపాటు. 12-18అ. ప్రయాణము. 19-31అ. ఆజ్ఞలు 32-40 ప్రత్యక్ష గుడార నిర్మాణము

### 1) 1-4 అధ్యాయములు మోషే సిద్ధపాటు

1 అధ్యా ఐగుప్తులో అభివృద్ధి చెందిన ఇశ్రాయేలీయులు (7వ)

2 అధ్యా మోషే ఐగుప్తులో పుట్టి, రాజగృహములో పెరిగి, మిద్యానుకు పారిపోవుట.(9,15వ)

3 అధ్యా మిద్యానులో మండుచున్న పొదనుండి దేవుడు మోషేతోమాటలాడుట.(4వ)

4 అధ్యా ఇశ్రాయేలీయులను విడిపించుటకు ఐగుప్తుకు తిరిగి వచ్చుట.(18వ)

### 2) 5-11 అధ్యాయములు ఫరోసిద్ధపాటు

5 అధ్యా మోషే ఫరోను దర్శించుట - ఫరోమోషేను తృణీకరించుట.(3,4వ)

6 అధ్యా మోషే దేవుని సన్నిధిలో కనిపెట్టి ఇశ్రాయేలీయుల విడుదలను గూర్చిన దేవునిచిత్తమును స్థిరపరుచుకొనుట.(30వ)

7 అధ్యా మోషే ఫరో ఎదుట ఏటి నీళ్లన్నియు రక్తముగా మారుట అను మొదటి సూచక క్రియ చేయుట (21వ)

8 అధ్యా మోషే ఫరో ఎదుట 1. కప్పలను 2. పేలను 3. ఈగలను రాచేయుట అను మరి మూడు సూచకక్రియలు చేయుట. (5,16,21వ)

9 అధ్యా మోషే ఫరో ఎదుట ఐదవదిగా తెగులు, ఆరవదిగా దద్దురులు, ఏడవదిగా వడగండ్లు రాలచేయుట.(3,9,18వ)

10 అధ్యా మోషే ఫరోఎదుట ఎనిమిదవదిగా మిడుతలు, తొమ్మిదవదిగా గాఢాంధకారమును రాచేయుట.(13,22వ)

11 అధ్యా మోషే ఫరో ఎదుట దేశమంతయు తొలిచూలు పిల్లలు చచ్చుటయను పదియవ సూచకక్రియ చేయుట. (5వ)

### 3) 12-14 అధ్యాయములు ఎర్రసముద్రము వరకు ప్రయాణము

12 అధ్యా పస్కాపశువును వధించుట (<u>రక్షణ</u>కుగురుతు 27వ)

13 అధ్యా ప్రతి తొలిచూలును ప్రతిష్టించుట-ఏడు దినములు పులియని రొట్టెలుతినుట (<u>పవిత్ర జీవితము</u> 6వ)

14 అధ్యా ఎర్రసముద్రము దాటుట (<u>బాప్తిస్మము</u> పొందుట29,30వ)

### 4) 15-18 అధ్యాయములు. ఎర్రసముద్రము నుండి సీనాయి వరకు ప్రయాణము

15 అధ్యా కీర్తనపాడుట (<u>ఆరాధన</u>-<u>స్తు</u>తించుట,1వ)

16 అధ్యా మన్నాను భుజించుట (<u>రొట్టె విరుచుట</u> 35వ)

17 అధ్యా బండలోని నీళ్ళుత్రాగుట (<u>రసముపాత్ర</u> త్రాగుట, 6వ) మోషే చేతులెత్తుట (<u>ప్రార్థన</u>, 11వ)

18 అధ్యా అధిపతులను ఏర్పరచుట ( <u>పెద్దలు-సేవకుల</u> నియామకము, 25వ)

### 5) 19-24 అధ్యా సీనాయి పర్వతముపై మొదటిసారి దేవుడిచ్చిన ఆజ్ఞలు

ఎ. 19-21 అధ్యా. నైతిక ఆజ్ఞలు,

19 అధ్యా. పరిశుద్ధతను గూర్చిన ఆజ్ఞ (10వ) 20 అధ్యా పది ఆజ్ఞలు (3,17వ)

21 అధ్యా సాంఘీక ఆజ్ఞలు

బి. 22-24 అధ్యా. సామాజిక ఆజ్ఞలు
22 అధ్యా అస్థులను గూర్చిన ఆజ్ఞలు, 23 అధ్యా న్యాయ విధులు
24 అధ్యా దేవుని నిబంధన

**6) 25-31 అధ్యాయములు. ప్రత్యక్ష గుడార నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు**

ఎ) 25-27అ ప్రత్యక్ష గుడారములోని ఉపకరణముల నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు.
25 అధ్యా మందసము (10వ) - బల్ల (23వ) నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు
26 అధ్యా గుడార తెరలు (1వ) - మందిర పలకలను గూర్చిన ఆజ్ఞలు (15వ)
27 అధ్యా బలిపీఠము (1వ)-ఆవరణము (9వ) - దీపమును గూర్చిన ఆజ్ఞలు
28-29అ యాజకులను గూర్చిన ఆజ్ఞలు
28 అధ్యా యాజకుల వస్త్రములను గూర్చిన ఆజ్ఞలు (2వ)
29 అధ్యా. యాజకులను ప్రతిష్ఠించుటను గూర్చిన ఆజ్ఞలు (21వ)
30-31 అధ్యా. మిగిలిన వాటిని గూర్చిన ఆజ్ఞలు
30 అధ్యా. ధూప వేదిక, గంగాలములను గూర్చిన ఆజ్ఞ (1వ) - ఆరాధించువారిని గూర్చిన ఆజ్ఞ
31 అధ్యా పనిచేయు వారిని గూర్చిన ఆజ్ఞలు

**7) 32-34 అధ్యా సీనాయి పర్వతముపై రెండవసారి దేవుడిచ్చిన ఆజ్ఞలు**

32 అధ్యా పది ఆజ్ఞలు గల రాతి పలకలను మోషేపగుల కొట్టుట (19వ)
33 ఆధ్యా మోషేతో దేవుడు మాటాలాడుట. (33వ)
34 అధ్యా దేవుడు రెండవసారి ఆజ్ఞలను పలకలపై వ్రాయుట. (28వ)

**8) 35-40 అధ్యాయములు. ప్రత్యక్ష గుడార నిర్మాణము - ప్రతిష్ఠ**

35 అధ్యా ఉపకరణములకు సామగ్రిని సమకూర్చి నిర్మాణము ప్రారంభించుట. (21వ)
36 అధ్యా మందిర తెరలు - పలకలను చేయుట (14,20వ)
37 అధ్యా మందసము, బల్ల, దీపవృక్షము, ధూపవేదికను చేయుట (1,17,25వ)
38 అధ్యా బలిపీఠము, గంగాళము, ఆవరణములను చేయుట (1,8,9వ)
39 అధ్యా యాజకుల వస్త్రములను చేయుట (1వ)
40 అధ్యా మందిర నిర్మాణ ముగింపు - ప్రతిష్ఠ (33వ)

గమనిక : 12-18అ.లోని అంశములన్నియు నేటి విశ్వాసులు / స్థానిక సంఘముల అనుభవములో ఉండాలి. 1. రక్షణ, 2. పవిత్రత, 3. బాప్తిస్మము, 4. ఆరాధన, 5.రొట్టె విరుచుట, 6. రసములో పాల్గొనుట, 7.ప్రార్థించుట, 8. పెద్దలు-సేవకులు నియమించబడుట 9.19-24 అధ్యాయములలోని దేవుని ఆజ్ఞలు పాటించుట. 10. 25-40 అధ్యాయముల ప్రకారము సంఘములను నిర్మించుట లేక స్థాపించుట. అపో: 16:5లో వున్నట్లు సంఘములు స్థిరపడుట, లెక్కలకు విస్తరించుట ఉండాలి.

# నిర్గమ కాండము

1వ అధ్యాయము 7+7+8=22వ

**అంశము :- ఐగుప్తులో అభివృద్ధి చెందిన ఇశ్రాయేలు**

1-7వ. ఐగుప్తులో విస్తరించి అత్యధికముగా ప్రబలిన ఇశ్రాయేలు

8-14వ. యోసేపును ఎరుగని రాజు ఇశ్రాయేలును శ్రమపెట్టుట

15-22వ. విస్తరించి మిక్కిలి ప్రబలిన ఇశ్రాయేలు మగపిల్లలను నైలునదిలో పారవేయమని ఆజ్ఞయిచ్చిన ఫరో.

2వ అధ్యాయము 8+7+7+3=25వ

**అంశము :- మోషే ఐగుప్తులో పుట్టి, రాజ గృహములో పెరిగి, మిద్యానుకు పారిపోవుట.**

1-8వ. మోషే పుట్టి రాజాజ్ఞ ప్రకారము నైలునదిలో విడిచిపెట్టబడుట-ఫరో కుమార్తె చూచి మోషేను నీటిలో నుండి తీసి మోషే తల్లినే దాదిగా ఉండుటకు పిలిపించుట. (నైలునది ప్రపంచములో అతి పెద్దనది. 6670 కి.మి. పొడవు)

9-15వ. మోషే ఫరో కుమార్తె కుమారుడుగా పెరిగి పెద్దగుట - ఒక ఐగుప్తీయుని చంపిన సంగతి ఫరోకు తెలిసి మోషేను చంపచూడగా మిద్యాను దేశమునకు పారిపోవుట.

16-22వ. మిద్యాను యాజకుడగు రగూయేలు కుమార్తెయగు సిప్పోరాను పెండ్లి చేసికొని కుమారుని కనుట.

23-25వ. ఇశ్రాయేలీయులు తాము చేయు వెట్టిపనులను బట్టి దేవునికి మొరపెట్టగా దేవుడు లక్ష్యపెట్టుట.

3వ అధ్యాయము 12+2+8=22వ

**అంశము :- మిద్యానులో మండుచున్న పొదనుండి దేవుడు మోషేతో మాట్లాడుట**

1-12వ. మండుచున్న పొదనుండి దేవుడు మోషేను పిలుచుట

13-14వ. దేవుని నామము బయలు పరచబడుట

15-22వ. దేవుడు మోషేను విమోచకుడుగా నియమించుట

4వ అధ్యాయము 9+8+9+5=31వ

**అంశము :- ఇశ్రాయేలీయులను విడిపించుటకు ఐగుప్తుకు తిరిగి వచ్చుట**

1-9వ ప్రజల యెదుట చేయుటకు మోషేకు దేవుడిచ్చిన రెండు సూచనలు

10-17వ. దేవుడు మోషేకిచ్చిన మూడవ సూచన-సహాయకుడుగా అన్నయగు అహరోను

18-26వ. మోషే భార్య పిల్లలతో ఐగుప్తుకు వెళ్ళుట.

27-31వ. మోషే, అహరోనులు దేవుని మాటలు ప్రజలకు చెప్పుట-ప్రజలు నమ్ముట

5వ. అధ్యాయము 5+4+5+5+4=23వ

**అంశము :- మోషే, ఫరోను దర్శించుట - ఫరో మోషేను తృణీకరించుట**

1-5వ. ఇశ్రాయేలీయుల విడుదలను గూర్చి మోషే ఫరోతో మాటలాడుట

6-9వ. ఫరో ఇశ్రాయేలీయులకు వ్యతిరేకముగా కార్యనిర్వాహకులతో ఆలోచించుట

10-14వ. ఇశ్రాయేలీయులను కార్యనిర్వాహకులు శ్రమపెట్టుట

15-19వ. ఇశ్రాయేలీయులు ఫరోకు మొరపెట్టుట - ఫరో వినకుండుట

20-23వ. ఇశ్రాయేలీయుల పక్షమున మోషే దేవునికి మొరపెట్టుట

6వ అధ్యాయము 5+4+4+14+3=30వ

**అంశము :- మోషే దేవుని సన్నిధిలో కనిపెట్టి ఇశ్రాయేలీయుల విడుదలను గూర్చిన దేవుని చిత్తమును స్థిరపరచుకొనుట**

1-5వ. ఇశ్రాయేలీయుల మూలుగులను వింటినని దేవుడు మోషేకు జవాబిచ్చుట
6-9వ. మోషే ఇశ్రాయేలీయుల యొద్దకు వెళ్ళి చెప్పినను వారు వినకుండుట
10-13వ. ఫరోయొద్దకు మరల వెళ్ళమని దేవుడు మోషేకు సెలవిచ్చుట
14-27వ. లేవీ కుటుంబ మూలపురుషుల వంశావళి-మోషే అహరోనుల వంశావళి వివరములు
28-30వ ఫరోతో మాటలాడమని చెప్పిన మోషే, నోటి మాంద్యము గలవాడనని దేవునితో చెప్పుట

7వ అధ్యాయము 7+7+10=24వ

**అంశము :-మోషే ఫరో ఎదుట ఏటి నీళ్ళన్నియు రక్తముగా మారుట అను సూచక క్రియ చేయుట**

1-7వ. అహరోనుతో కలిసి మోషే ఫరోయొద్దకు వెళ్ళుట
8-14వ. కఱ్ఱను సర్పముగా చేయుట అను మహత్కార్యము చేయుట
15-24వ ఏటి నీళ్ళను రక్తముగా మార్చుటయను మొదటి తెగులు

8వ. అధ్యాయము 15+4+13=32వ

**అంశము :- మోషే ఫరోఎదుట (1) కప్పలను (2) పేలను (3) ఈగలను రాచేయుట అను మూడు సూచక క్రియలు చేయుట**

1-15వ. మోషే ఫరోఎదుట కప్పలను రాచేయుట - మరుసటి దినము చచ్చిన కప్పల ద్వారా భూమి కంపు కొట్టుట
16-19వ. దేశమందలి ధూళి మనుష్యుల మీద జంతువుల మీద పేలుగా నిలుచుట
20-32వ. ఐగుప్తు దేశమంతటికి పంపబడిన ఈగలు.

9వ అధ్యాయము 7+5+9+7+7=35వ

**అంశము :- మోషే ఫరో ఎదుట (1) తెగులు (2) దద్దురులు (3) వడగండ్లు రా చేయుట**

1-7వ. ఐగుప్తీయుల పశువులన్ని తెగులుతో చచ్చుట
8-12వ. దేశమంతట మనుష్యులు, పశువులపై దద్దురులు కలుగుట
13-21వ. ఎన్నడు పడని వడగండ్లు ఐగుప్తుపై పడునని మోషే ఫరోకు చెప్పుట
22-28వ. వడగండ్లు పడగా ఫరో వాటిని ఆపుమని మోషేను అడుగుట
29-35వ. మోషే వడగండ్లను ఆపుట-ఫరో తన హృదయమును కఠిన పరచుకొనుట

10వ. అధ్యాయము 10+10+9=29వ

**అంశము :- మోషే ఫరోఎదుట (1) మిడతలు (2) గాఢాంధకారము రా చేయుట**

1-10వ ఫరో తన సేవకుల సలహాతో పురుషులు మాత్రమే వెళ్ళమని చెప్పుట
11-20వ ఐగుప్తు దేశమంతటిని కప్పి పంటను నష్టపరచి బాధించిన మిడతలు
21-29వ. ఐగుప్తు దేశమంతటి పై మూడు దినములు చీకటి కమ్ముట - మందలను

తీసికొనకుండ ప్రజలు మాత్రమే వెళ్ళవచ్చునని ఫరో చెప్పుట.

11వ. అధ్యాయము3+5+2=10వ

**అంశము :- మోషే ఫరో ఎదుటి దేశమంతయు తొలిపిల్లలు చచ్చుటయను సూచక క్రియ చేయుట**

1-3వ. ఇశ్రాయేలీయులపై దేవుడు ఐగుప్తు ప్రజలకు కటాక్షము కలుగచేతునని చెప్పుట

4-8వ. ఐగుప్తీయుల తొలి సంతానమును దేవుడు నాశనము చేయుదుననిచెప్పుట

9-10వ కఠినమైన ఫరోహృదయము

12వ అధ్యాయము 10+10+8+8+6+9=51వ

**అంశము :- పస్కా పశువును వధించుట (రక్షణకు గురుతు)**

1-10వ. పస్కా పశువును వధించవలసిన విధమును దేవుడు మోషేకు చెప్పుట

11-20వ. పస్కా పశువును తినవలసిన విధమును దేవుడు మోషేకు చెప్పుట

21-28వ. పస్కాను అచరించుటను గూర్చి మోషే ఇశ్రాయేలు ప్రజలకు చెప్పుట ఇశ్రాయేలీయులు పస్కాను అచరించుట.

29-36వ. పస్కాను అచరించని ఐగుప్తీయుల ఇండ్లలో శవములు - ఇశ్రాయేలీయులను పంపిన ఫరో

37-42వ. ఐగుప్తులోని రామసేసు నుండి బయలు దేరిన ఇశ్రాయేలీయులు

43-51వ. పస్కాను గూర్చినవిధి

13వ. అధ్యాయము 5+5+6+6=22వ

**అంశము :- ప్రతి తొలిచూలును ప్రభువుకు ప్రతిష్ఠించుట - ఏడు దినములు పులియని రొట్టెలు తినుట (పవిత్ర జీవితము)**

1-5వ. పులియని రొట్టెల పండుగను కనానులో కూడ అచరించవలెనను హెచ్చరిక

6-10వ. జ్ఞాపకార్థమైన తొలిచూలు, 11-16వ. జ్ఞాపకార్థమైన తొలిచూలు

17-22వ. ప్రయాణములో దేవుడు నడిపించిన విధానము

14వ. అధ్యాయము 7+7+8+8+1=31వ

**అంశము :- ఎర్రసముద్రము దాటుట (బాప్తిస్మము పొందుట I కోరి 10:2వ)**

1-7వ. ఇశ్రాయేలీయులను వెంబడించిన ఫరో

8-14వ. ఫరోను బట్టి భయపడిన ఇశ్రాయేలీయులను ధైర్యపరచిన దేవుడు

15-22వ. ఎర్రసముద్రము పాయలు కాగా ఆరిననేలను నడిచిపోయిన ఇశ్రాయేలీయులు

23-30వ. ఫరో సేనలు ఎర్రసముద్రములో దిగి నీళ్ళచేత కప్పబడిచచ్చుట

31వ. ఇశ్రాయేలీయులు యెహోవాకు భయపడి మోషే యందు నమ్మికయుంచుట

15వ. అధ్యాయము 5+5+5+4+2+6 = 27వ

**అంశము :- కీర్తన పాడుట (అరాధన-స్తుతించుట, మొదటి కొరింథి 10 :3వ)**

1-5వ. దేవుడు <u>ఎవరో</u> గుర్తుచేసుకొనుచు ఇశ్రాయేలీయులు పాడినస్తుతి

6-10వ. దేవుడు <u>ఏమి చేసెనో</u> గుర్తు చేసుకొనుచు ఇశ్రాయేలీయులు పాడిన స్తుతి

11-15వ. దేవునికి <u>ఏమి చేయాలో</u>, <u>ఎందుకు చేయాలో</u> గుర్తు చేసికొని పాడుట

16-19వ. స్తుతికీర్తన ముగింపు, 20-21వ. స్త్రీలతో కలిసి మిర్యాము పాడినపాట

22-27వ. మారాలోను నీళ్ళు మధురముగా చేయుట

16వ. అధ్యాయము 6+6+6+6+6+6=36వ

**అంశము :- మన్నాను భుజించుట (రొట్టె విరుచుట మొదటి కొరింథీ 10:3వ)**

1-6వ. ఆకలితో సణిగిన ప్రజలకు ఆకాశము నుండి ఆహారము కురిపింతునని దేవుడు సెలవిచ్చుట.

7-12వ. దేవుడు సణుగును గూర్చి ప్రజలను హెచ్చరించి సాయంకాలము పూరేడులను, ఉదయమున మన్నాను ఇత్తునని సెలవిచ్చుట.

13-18వ. మన్నా కురియుట - సమకూర్చుకొనుట

19-24వ. ఆహారము సమకూర్చుకొను విధానమును గూర్చిన హెచ్చరిక

25-30వ. ఆహారమును సమకూర్చుకొనుటను గూర్చిన మరిన్ని హెచ్చరికలు

31-36వ. ఆహారపురుచి

17వ. అధ్యాయము 7+9=16వ

**అంశము :- బండలోని నీళ్ళు త్రాగుట (రసము పాత్ర)-మోషే చేతులెత్తుట (ప్రార్థన)**

1-7వ. నీళ్ళ కొరకు సణిగిన ప్రజలకు బండ నుండి నీళ్ళు రప్పించుట

8-16వ. అమాలేకీయులతో యుద్ధమందు ప్రార్థన ద్వారా జయము

18వ. అధ్యాయము 13+14=27వ

**అంశము :- అధిపతులను ఏర్పరచుట (సేవకుల నియామకము)**

1-13వ. మామయైన యిత్రో, మోషేను కలిసికొనుట

14-27వ. యిత్రో సలహాను బట్టి ప్రజలకు సైన్యాధిపతులను నియమించుట

19వ. అధ్యాయము 8+9+8=25వ

**అంశము :- పరిశుద్ధతను గూర్చిన ఆజ్ఞ**

1-8వ. పరిశుద్ధతను గూర్చిన నియమము

9-17వ. ప్రజలను పరిశుద్ధ పరచమని దేవుడు మోషేతో చెప్పుట

18-25వ. యాజకుల పరిశుద్ధత

20వ. అధ్యాయము 17+3+6=26వ

**అంశము :- పది ఆజ్ఞలు**

1-17వ. దేవుడు మోషేకు వివరించిన పది ఆజ్ఞలు

18-20వ. మోషే మధ్యవర్తిత్వము 21-26వ. బలిపీఠమును గూర్చిన ఆజ్ఞ

21వ. అధ్యాయము 11+6+10+9=36వ

**అంశము :- సాంఘీక ఆజ్ఞలు**

1-11వ. దాసులను గూర్చిన ఆజ్ఞలు, 12-17వ. ప్రాణహత్యను గూర్చిన ఆజ్ఞలు

18-27వ. ఒకరినొకరు కొట్టుకొనుటలో కలిగిన నష్టమును గూర్చిన ఆజ్ఞలు

28-36వ. ఎద్దులను హత్యచేయుటను గూర్చిన ఆజ్ఞలు

22వ అధ్యాయము 10+10+8+3=31వ

**అంశము :- ఆస్తులను గూర్చిన ఆజ్ఞలు**

1-10వ, 11-20వ. పరిశుద్ధ జీవితమును గూర్చిన ఆజ్ఞలు

21-28వ. పరులపట్ల చూపవలసిన ప్రేమను గూర్చిన ఆజ్ఞలు

29-31వ. సమర్పణను గూర్చిన ఆజ్ఞలు

23వ. అధ్యాయము 9+4+6+7+7=33వ

**అంశము :- న్యాయ విధులు**

1-9వ మానవుల ఎడల చూపవలసిన న్యాయ విధులు

10-13వ. విశ్రాంతి సంవత్సరము, విశ్రాంతి దినమును గూర్చిన విధి

14-19వ. పండుగలను ఆచరించుటను గూర్చిన విధి

20-26వ. దేవుని మాటలు వినుట వలన కలుగు ఆశీర్వాదములు

27-33వ. దేవుని వాగ్దానములు

24వ. అధ్యాయము 11+7=18వ

**అంశము :- దేవుని నిబంధన**

1-11వ. నిబంధనను గూర్చిన వివరములు

12-18వ. కొండపై మోషే గడిపిన నలుబది దినములు

25వ. అధ్యాయము 9+13+8+10=40వ

**అంశము :- మందసము - బల్ల నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు**

1-9వ. ప్రత్యక్ష గుడార నిర్మాణమునకు అర్పణలను సమకూర్చుట

10-22వ. మందస నిర్మాణమును గూర్చిన ఆజ్ఞ

23-30వ. సన్నిధి రొట్టెల బల్ల యొక్క నిర్మాణమును గూర్చిన ఆజ్ఞ

31-40వ. దీపవృక్ష నిర్మాణమును గూర్చిన ఆజ్ఞ

26వ. అధ్యాయము 7+7+8+8+7=37వ

**అంశము :- గుడార తెరలు-మందిర పలకల నిర్మాణమును గూర్చిన ఆజ్ఞలు**

1-7వ. 8-14వ. మందిరపు పై కప్పు తెరలను నిర్మించుటను గూర్చిన ఆజ్ఞ

15-22వ. 23-30వ. మందిరపు పలకల నిర్మాణ విధమును గూర్చిన ఆజ్ఞ

31-37వ. మందిరపులోపలి అడ్డు తెరలను గూర్చిన ఆజ్ఞలు

27వ అధ్యాయము 8+11+2=21వ

**అంశము :- బలిపీఠము - ఆవరణము - దీపమును గూర్చిన ఆజ్ఞలు**

1-8వ. బలిపీఠము యొక్క నిర్మాణ విధమును గూర్చిన ఆజ్ఞలు

9-19వ. మందిర వెలుపటి ఆవరణమును గూర్చిన ఆజ్ఞ

20-21వ. దీపమున కవసరమైన నూనె-దీపమును సవరించుటను గూర్చిన ఆజ్ఞ

28వ. అధ్యాయము 8+6+15+6+8=43వ

**అంశము :- యాజకుల వస్త్రముల అవసరత**

1-8వ. యాజకుల వివిధ వస్త్రములు-ఏ ఫోదు - విచిత్రమైన దట్టి

9-14వ. లేత పచ్చలు 15-29వ. న్యాయ విధాన పతకము

30-35వ. ఊరీము, తుమ్మీము, నిలువుటంగి

36-43వ. చొక్కాపాగా దట్టీ - అహరోను కుమారుల వస్త్రములు

29వ. అధ్యాయము 35+2+9=46వ

**అంశము :- యాజకులను ప్రతిష్ఠించుటను గూర్చిన ఆజ్ఞలు**

1-35వ. యాజకులను ప్రతిష్ఠించుట

36-37వ. బలిపీఠ ప్రతిష్ఠ, 38-46వ. నిత్య దహనబలి

30వ. అధ్యాయము 10+6+5+12+5=38వ

**అంశము :- ధూపవేదిక, గంగాళమును గూర్చిన ఆజ్ఞ**

1-10వ. ధూపవేదిక నిర్మాణమును గూర్చిన ఆజ్ఞ,11-16వ. ప్రాణ పరిక్రయధనము

17-21వ. గంగాళ నిర్మాణమును గూర్చిన ఆజ్ఞ

22-33వ. అభిషేక తైలమును గూర్చిన ఆజ్ఞ 34-38వ. ధూపద్రవ్యములను గూర్చిన ఆజ్ఞ

31వ. అధ్యాయము 11+7=18వ

**అంశము :- పనిచేయువారిని గూర్చిన ఆజ్ఞలు**

1-11వ. మందిర నిర్మాణమునకు అవసరమైన పనివారు

12-18వ. విశ్రాంతి దినమున పనిచేయకూడదను ఆజ్ఞ

32వ. అధ్యాయము 6+4+4+6+5+5+5=35వ

**అంశము :- పది ఆజ్ఞలు గల రాతిపలకలను మోషే పగులగొట్టుట**

1-6వ. అహరోను దూడను చేయుట - దూడను ఇశ్రాయేలీయులు పూజించుట

7-10వ. ప్రజలను సంహరింతునని దేవుడు మోషేతో చెప్పుట

11-14వ. మోషే ప్రజలను వారు చేసిన పాపమును పరిహరించుమని దేవునికి మొరపెట్టుట

15-20వ. మోషే పలకలను పగుల గొట్టుట-దూడను కాల్చివేయుట

21-25వ. అహరోను చెప్పిన జవాబు

26-30వ. లేవీయులు 3000 మంది ప్రజలను సంహరించుట.

31-35వ. మోషే ఉత్తర వాదత్వము

33వ. అధ్యాయము 6+5+5+4+3=23వ

**అంశము :- మోషేతో దేవుడు మాటలాడుట**

1-6వ. ప్రజలను తోడుకొనిపొమ్మని దేవుడు సెలవిచ్చుట

7-11వ. గుడారములోనికి వెళ్ళు మోషేను గమనించిన ప్రజలు

12-16వ. మోషే విజ్ఞాపణ-దేవుని వాగ్దానము

17-20వ. దేవుని మహిమను చూడగోరిన మోషే - తనను చూచి ఏ నరుడు బ్రతుకడని దేవుడు మోషేతో చెప్పుట.

21-23వ. బండ సందు నుండి దేవుని ముఖమును కాక వెనుక పార్శ్వమును చూచిన మోషే.

34వ. అధ్యాయము 11+9+8+7=35వ

**అంశము :- దేవుడు రెండవసారి ఆజ్ఞలను పలకపై వ్రాయుట**

1-11వ. దేవుడు చేయబోవు కార్యములను మోషేకు సెలవిచ్చుట.

12-20వ. ప్రజలు అనుసరించవలసిన విగ్రహారాధనను గూర్చిన విధులు - పొంగని వాటిని తినుటను గూర్చిన విధులు

21-28వ. విశ్రాంతి దినమును ఆచరించుటను గూర్చినవిధులు-పండుగలను గూర్చిన విధులు
29-35వ. ప్రకాశించిన మోషే ముఖము

35వ. అధ్యాయము 3+6+10+10+6=35వ
**అంశము :- ఉపకరణములను సమకూర్చి నిర్మాణము ప్రారంభించుట**
1-3వ. విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ
4-9వ. అర్పణలు తెచ్చుట 10-19వ చేయవలసిన ఉపకరణములు
20-29వ. అర్పణలు తెచ్చిన విధానము 30-35వ. జ్ఞానముతో నింపబడినవారు.

36వ అధ్యాయము 7+12+15+4=38వ
**అంశము :- మందిరపు తెరలను, పలకలను చేయుట**
1-7వ. పనివారు 8-19వ. మందిర తెరలను చేయుట
20-34వ. మందిరపలకలను చేయుట, 35-38వ. అడ్డుతెరలను చేయుట

37వ. అధ్యాయము 9+7+8+5=29వ
**అంశము :- మందసము, బల్ల, దీపవృక్షము, ధూపవేదికను చేయుట**
1-9వ. మందసమును, కరుణాపీఠమును చేయుట
10-16వ. సన్నిధి రొట్టెల బల్లను చేయుట, 17-24వ. దీపవృక్షమును చేయుట
25-29వ. ధూపవేదికను చేయుట

38వ. అధ్యాయము 8+12+3+8=31వ
**అంశము :- బలిపీఠము, గంగాళము, ఆవరణమును చేయుట**
1-8వ. బలిపీఠమును - గంగాళమును చేయుట
9-20వ. ఆవరణమును ఏర్పరచుట, 21-23వ. పనివారి వివరములు
24-31వ. మందిర పనికి వినియోగించిన పదార్థముల వివరములు

39వ అధ్యాయము 7+14+8+3+11=43వ
**అంశము :- యాజకుల వస్త్రములను తయారు చేయుట**
1-7వ. ఏఫోదు లేతపచ్చలను సిద్ధపరచుట, 8-21వ. పతకమును సిద్ధపరచుట
22-29వ. యాజకుల వస్త్రములను సిద్ధపరచుట, 30-32వ. కిరీటములు.
33-43వ. మందిర నిర్మాణమునకు సిద్ధపరచిన సమస్త సామాగ్రి వివరములు

40వ. అధ్యాయము 16+17+5=38వ
**అంశము :- మందిర నిర్మాణ ముగింపు - ప్రతిష్ఠ**
1-16వ. మందిరమును నిలువ బెట్టు విధమును దేవుడు మోషేకు చెప్పుట
17-33వ. దేవుడు మోషేకు చెప్పినట్లు మందిరము నిలువ బెట్టబడుట
34-38వ. మందిరము మహిమతో నింపబడుట.

## లేవీయకాండ పరిచయము

ఇశ్రాయేలీయులు దేవునికి సమీపముగా నుండుటకు ప్రత్యక్ష గుడారములో యాజకులు, లేవీయులు బలులు, అర్పణలు చేయాలి. **లేవీయకాండము 1-5 అధ్యా 6-10 అధ్యాయాలలో, బలులు వాటి విధులు** వివరించబడినవి. యాజకుడు జనుల ఆరోగ్య విషయములు చూడాలి కనుక **11-15 అధ్యాయములలో, శరీర పవిత్రతను గూర్చిన విధులు కలవు. 17-22 అధ్యాయములలో ఆత్మీయ పరిశుద్ధతను** గూర్చి **24-27 అధ్యాయములలో సామాజిక విధులు** కలవు. ప్రాయశ్చిత్తార్థ పండుగను గూర్చి 16వ అధ్యాయములోను, ఏడు పండుగలను గూర్చి 23వ అధ్యాయములోను చెప్పబడినవి. ఈ గ్రంథమందు పరిశుద్ధత అను పదము 77 పర్యాయములు, పవిత్రత అను పదము 57 పర్యాయములు, పాపము అను పదము 82 పర్యాయములు, అపవిత్రత అను పదములు 82 పర్యాయములు, బలి అను పదము 263 పర్యాయములు, రక్తము అను పదము 91 పర్యాయములు, ప్రాయశ్చిత్తము అను పదము 51 పర్యాయములు, ప్రతిష్ఠత అను పదము 51 పర్యాయములు కలవు. పాప క్షమాపణ, పవిత్రతకు రక్తము చిందించి బలి అర్పించుట అవసరము. ఈ కార్యములన్నింటిని లేవీయులు చేయవలెను. కనుక ఈ గ్రంథము లేవీయకాండము అనబడెను. ఈ గ్రంథమందు 1-16 అధ్యాయములలో బలులద్వారా పరిశుద్ధులై దేవుని యొద్దకు వచ్చుట, 17-27 అధ్యాయములలో దేవునితో నడుచుటను గూర్చి బోధించుచున్నవి. వివరములు లేవీయకాండ విభజన లోకలవు.

### లేవీయ కాండ విభజన

గ్రంథకర్త : మోషే (ద్వితీయ 31:24) కాలము:క్రీ.పూ. 1440-1400

ముఖ్యాంశము :- పరిశుద్ధత (11:44వ)

అధ్యాయాల విభజన 5+5+5+1+6+1+4= 27అ.

### 1) 1-5 అధ్యాయములు. బలులు

**ఎ. 1-3 అధ్యా సువాసన గల బలులు**

1. 1వ అధ్యా దహనబలి (9,13,17వ), 2. 2వ అధ్యా. నైవేద్యము (3,9వ)
3. 3వ అధ్యా సమాధాన బలి

**బి. 4-5 అధ్యా సువాసనలేని బలులు**

4. 4వ అధ్యా పాప పరిహారార్థ బలి 5. 5వ అధ్యా. అపరాధ పరిహారార్థ బలి

### 2) 6-10 అధ్యాయములు. బలులను గూర్చిన విధులు

**ఎ. 6-7 అధ్యా బలులు అర్పించుటను గూర్చిన విధులు**

6. 6వ అధ్యా. దహనబలి, నైవేద్యము, పాప పరిహారార్ధ బలిని గూర్చిన విధి.

7. 7వ అధ్యా. అపరాధ పరిహారార్ధబలి, సమాధాన బలిని గూర్చిన విధి

**బి. 8-10అధ్యా. బలి అర్పించు యాజకులను గూర్చిన విధులు**

8. 8వ అధ్యా. యాజకులను ప్రతిష్ఠించుటను గూర్చిన విధి (50వ)

9. 9వ అధ్యా. యాజకులను ప్రతిష్ఠించుటలో ఎనిమిదవ దినమును గూర్చిన విధి.(1వ)

10. 10వ అధ్యా అన్యాగ్ని అర్పించి చనిపోయిన యాజకులు-యాజకులు విధులు.(2వ)

**3) 11-15వ అధ్యాయములు. శరీర పవిత్రతను గూర్చిన విధులు**

11. 11వ అధ్యా తినదగినవి-తినకూడని వాటిన గూర్చిన విధి. (47వ)

12. 12వ అధ్యా పిల్లలను కనిన స్త్రీని గూర్చి విధి (7వ)

13. 13వ అధ్యా కుష్ఠరోగమును నిర్ణయించు దినమును గూర్చిన విధి (54వ)

14. 14వ అధ్యా కుష్ఠరోగిని పవిత్రుడుగా నిర్ణయించుదినమును గూర్చిన విధి(57వ)

15. 15వ అధ్యా స్రావము గల వారిని గూర్చిన విధులు. (32వ)

**4) 16వ అధ్యా ప్రాయశ్చిత్త దినమును గూర్చిన విధి (34వ)**

**5) 17-22 అధ్యా ఆత్మీయ పరిశుద్ధతను గూర్చిన ఆజ్ఞలు**

**ఎ) 17-20 అధ్యా. ప్రజల పరిశుద్ధతను గూర్చిన విధి**

17వ అధ్యా. బలి అర్పించు స్థలమును గూర్చి, రక్తమును గూర్చిన విధి

18వ అధ్యా. క్రమమైన వివాహ సంబంధములను గూర్చిన విధి

19వ అధ్యా అనుదిన జీవితమును గూర్చిన విధి.

20వ అధ్యా అనుదిన జీవితములో నేరములకు శిక్షను గూర్చిన విధి

**బి) 21-22 అధ్యా. యాజకుల, బలుల పరిశుద్ధతను గూర్చిన విధి**

21వ అధ్యా. యాజకుల, పరిశుద్ధతను గూర్చిన విధి

22వ అధ్యా. బలుల పరిశుద్ధతను గూర్చిన విధి.

**6) 23 అధ్యాయములు. పండుగలు**

**7) 24-27 అధ్యాయములు. సామాజిక విధులు**

24 అధ్యా ప్రత్యక్ష గుడార క్రమము, సామాజిక క్రమము, శిక్షల గూర్చిన విధి.

25 అధ్యా విశ్రాంతి సంవత్సరము, సునాద సంవత్సరమును గూర్చిన విధి.

26 అధ్యా ఆశీర్వాదములు, శాపములు, భూమిని గూర్చిన విధి.

27 అధ్యా మ్రొక్కుబడులు, దేవునికి ఇవ్వవలసిన భాగమును గూర్చిన విధి.

# లేవీయ కాండము

1వ అధ్యాయము 9+4+4=17వ

**అంశము :- దహనబలి**

1-9వ. గోవుల మందలో నుండి దహన బలినర్పించు విధము

10-13వ. మేకల మంద, గొర్రెల మంద నుండి దహన బలినర్పించు విధము

14-17వ. పక్షి జాతినుండి దహన బలినర్పించు విధము.

2వ. అధ్యాయము 3+3+4+3+3 = 16వ

**అంశము :- నైవేద్యము**

1-3వ. గోధుమ పిండి, నూనె, సాంబ్రాణితో చేయు నైవేద్యము

4-6వ. పొయి మీద కాల్చినవి, పెనము మీద కాల్చిన వాటితో చేయు నైవేద్యము

7-10వ. కుండలో వండిన వాటితో చేయు నైవేద్యము - (విసిరిన ధాన్యము, సాంబ్రాణి, నూనెను దహించుట)

11-13వ. పులుపు, తేనె చేర్చకూడదు - ఉప్పు చేర్చవలెను. 14-16వ ప్రథమ ఫలముల నైవేద్యము

3వ అధ్యాయము 5+6+6=17వ

**అంశము :- సమాధాన బలి**

1-5వ. గోవుల మందలో నుండి సమాధాన బలినర్పించు విధము

6-11వ. గొర్రెల మందలో నుండి సమాధాన బలినర్పించు విధము

12-17వ. మేకల మందలో నుండి సమాధాన బలినర్పించు విధము

4వ అధ్యాయము 12+9+10+4=35వ

**అంశము :- పాప పరిహారార్థ బలి**

1-12వ. అభిషిక్తుడగు యాజకుని పాపమునకు పాప పరిహారార్థ బలి

13-21వ. ఇశ్రాయేలీయుల సమాజ పాపమునకు పాప పరిహారార్థ బలి

22-26వ. ఇశ్రాయేలీయుల అధికారి పాపమునకు పాప పరిహారార్థ బలి

27-31వ. దేశస్థులలో ఎవరైన చేసిన పాపమునకు పాప పరిహారార్థ బలి

32-35వ. పాప పరిహారార్థ బలిగా గొర్రెను అర్పించు విధము

5:1-6వ. పాప పరిహారార్థ బలి అర్పించవలసిన మూడు పాపములు

5:7-13వ. పాప పరిహారార్థ బలిగా పావురపు పిల్లల నర్పించుట

5వ అధ్యాయము 13+6=19వ

**అంశము :- అపరాధ పరిహారార్థ బలి**

1-13వ. పాప పరిహారార్థ బలి, 14-19వ. అపరాధ పరిహారార్థబలి

6వ. అధ్యాయము 7+6+5+5+7=30వ
**అంశము :- దహన బలి, నైవేద్యము పాప పరిహారార్థబలిని గూర్చిన విధి**
1-7వ. అపరాధమువలన కలిగిన నష్టమును ఇచ్చుకొనుటను గూర్చిన విధి
8-13వ. దహనబలిని గూర్చిన విధి.
14-18వ. నైవేద్యమును గూర్చిన విధి. (సంఖ్యా 15:1-16వ)
19-23వ. యాజకుడు అభిషేకించబడిన దినమున చేయవలసిన అర్చన
24-30వ. పాప పరిహారార్ధ బలిని గూర్చిన విధి.
7వ. అధ్యాయము 10+11+6+3+6+2=38వ
**అంశము :- అపరాధ పరిహారార్థ బలి, సమాధాన బలిని గూర్చిన విధులు**
1-10వ. అపరాధ పరిహారార్ధ బలిని గూర్చిన విధి.
11-21వ. సమాధాన బలిని గూర్చిన విధి.
22-27వ. క్రొవ్వు, రక్తమును తినకూడదన్న విధి.
28-30వ. సమాధాన బలి ద్రవ్యమును గూర్చిన విధి.
31-36వ. వివిధ బలులలో యాజకుల భాగము, 37-38వ. ముగింపు.
8వ. అధ్యాయము 5+8+8+8+7=36వ
**అంశము :- యాజకులను ప్రతిష్ఠించుటను గూర్చిన విధి**
1-5వ. ప్రతిష్ఠించుటకు అవసరమైన అభిషేక తైలము
6-13వ. యాజకుల స్నానము, వస్త్రములు ధరించుకొనుట, అభిషేకించబడుట
14-21వ. బలులనర్పించి శుద్ధుడగుట 22-29వ. అవయవములను ప్రతిష్ఠించుకొనుట
30-36వ. వస్త్రముల ప్రతిష్ఠ - ఏడు దినములు గుడారములో నివసించుట
9వ. అధ్యాయము 7+7+8+2=24వ
**అంశము :- యాజకులను ప్రతిష్ఠించుటలో ఎనిమిదవ దినమును గూర్చిన విధి**
1-7వ. యాజకుని ప్రతిష్ఠించుటకు యెహోవ సన్నిధికి బలిపశువును తెచ్చుట
8-14వ. యాజకుడు తన కొరకు పాప పరిహారార్ధబలి, దహనబలిని అర్పించుట
15-22వ. యాజకుడు ప్రజల కొరకు పాప పరిహారార్ధబలి, దహనబలి, సమాధాన బలిని అర్పించుట.
23-24వ. అగ్నిదిగి వచ్చి బలిని దహించుట.
10వ. అధ్యాయము 5+6+9=20వ
**అంశము :- అన్యాగ్నిని అర్పించి చనిపోయిన యాజకులు - యాజకుల విధులు**
1-5వ. యాజకుల అవిధేయతకు కలిగిన శిక్ష
6-11వ. యాజకులు అనుసరించవలసిన క్రమము, 12-20వ. యాజకుల ఆహారము
13-19వ. తినదగిన పక్షులు.
20-28వ. తినదగిన రెక్కలు కలిగినాలుగు కాళ్ళతో చరించునవి.
29-32వ. తినదగిన ప్రాకు జీవులు / పురుగులు 33-40వ.కళేబరములు 11వ.

# బలులు-విధులు (లేవీ 1-10 అధ్యా)

| వరస | బలులు | బలిచేయు విధము | ఆరాధకుని పని | యాజకుని పని |
|---|---|---|---|---|
| 1 | దహనబలి | ఎద్దులేక పొట్టేలు లేక మేకపోతు లేక పావురపు పిల్లను లేక గువ్వ బలిగా అర్పించాలి. | ప్రత్యక్ష గుడారద్వారము దగ్గరకు తెచ్చి, దాని తలపై చేయ్యి నుంచి వధించాలి. చర్మమువొలిచి, అవయములు విడదీసి తలను కాళ్ళను కడిగి యాజకుని కివ్వాలి. | రక్తమును బలి పీఠము చుట్టు ప్రోక్షించాలి. అవయవములను, తలను, క్రొవ్వును, బలి పీఠము మీద నున్న అగ్ని పైగల కట్టెల మీద పేర్చి అంతయు దహించాలి. |
| 2 | నైవేద్యము | గోధుమ పిండి లేక పోయ్యిలో కాల్చినది లేక కుండలో వండినది లేక ప్రథమ ఫలముల నైవేద్యము (పచ్చని వెన్నులలోని బియ్యము వేయించి విసరాలి) నూనె కలపాలి, సాంబ్రాణి వేయాలి ఉప్పు చేర్చాలి. పులుపుకాని తేనెకాని ఉండకూడదు. | యాజకుని యొద్దకు తేవాలి. | చారడు నైవేద్యము, సాంబ్రాణి అంతటిని బలిపీఠముపై దహించాలి. |
| 3 | సమాధాన బలి | గోవులు, గొర్రెలు, మేకలలోని మగ లేక ఆడువాటిని తీసుకోవాలి. | ప్రత్యక్ష గుడార ద్వారము దగ్గరకు తేవాలి. తలపై చెయ్యి నుంచి వధించి క్రొవ్వును వపను దహించాలి. | రక్తమును బలి పీఠము చుట్టూ ప్రోక్షించి కుడి జబ్బను దేవుని ఎదుట |
| 4 | పాప పరిహారార్థ బలి | ఆరాధికుని సామర్థ్యము చొప్పున గోవులు, గొర్రెలు, మేకలలోని మగ లేక ఆడు వాటిని తీసుకొని రావాలి. | ప్రత్యక్ష గుడార ద్వారము దగ్గరకు తెచ్చిదాని తలపై చెయ్యి నుంచి వధించాలి. క్రొవ్వును, మూత్ర గ్రంథులను కాలేజము మీది వపను తీసి యాజకునికిచ్చి బలిపీఠముపై దహించాలి. | రక్తమును ఏడు మారులు అడ్డుతెర యెదుట ప్రోక్షించాలి. ధూపవేదిక కొమ్ములకు పూసి మిగిలిన దానిని బలి పీఠము క్రింద పోయాలి. |
| 5 | అపరాధ పరిహారార్థ బలి. | [illegible] తెల్ల గువ్వలు లేక రెండు పావురపు పిల్లలను తీసుకొని రావాలి. | పాప పరిహారార్థ బలి వలె చేయాలి. | పాప పరిహారార్థ బలి వలె చేయాలి. |

# బలులు-విధులు (లేవీ 1-10 అధ్యా)

| దేవుని భాగము | యాజకుని భాగము | ఆరాధికుని భాగము | పోలిక | ఆత్మీయ పాఠము |
|---|---|---|---|---|
| కాల్చిన దంత దేవుని భాగము | చర్మము (7:8) | ఏమియు లేదు. | ఆరాధికుడు దేవునికి సంపూర్తిగా సమ ర్పించు కొనుట రోమా 12:1 | బలిపీఠమైన సిలువపై దేవునికి తన్నుతాను క్రీస్తు అర్పించుకొనుట. ఎఫెసీ 5:2 వ, హెబ్రీ 9:14వ, 13:10-12వ, |
| బలి పీఠము పై కాలినది | నైవేద్య శేషమంత 6:14-18వ | ఏమియు లేదు. | ఆరాధికుడు తన [illegible] సమస్తమును, సేవను పూర్తిగా దేవునికిచ్చుట | గోధుమ గింజ క్రీస్తే. యోహాను 12:24వ కలువరిలో విసరబడెను. మనకు జీవాహార మాయెను. మెత్తనిపిండి క్రీస్తు పరిపూర్ణమానవత్వమును, తెల్లదనము నైతిక మహిమను సూచించును. |
| బలి పీఠము పై కాలినది | దేవుని సన్నిధిని అల్లాడించిన కుడి జబ్బ | మిగిలిన దంతయు కుటుంబముతో కలిసి గుడార ఆవరణ మందు భుజించాలి. ద్వితీ 12:5-12వ | ఆరాధికుడు దేవునితో సమాధానపడుట | మన సమాధాన బలియైన క్రీస్తు రోమా 5: 1వ, కొలో 1:20వ, II కొరింథీ 5:20-21వ క్రీస్తు ఇచ్చు సమాధానం. కొలొ 3:15 |
| యాజకుని దానిలో బలి పీఠము పై కాల్చిన దానిని గవిని వెలపట అగ్నితో దహించాలి. | ప్రధాని భాగములో, ప్రజల భాగములో కాల్చబడక మిగిలిన దంతయు యాజకునిది ఉడకబెట్టి గుడార ఆవరణములో తినాలి. లేవీ 6:24-29వ | ఏమిలేదు | ఆరాధికునికి కలిగిన పాప క్షమాపణ. | మన పాప పరిహారార్థ బలియైన క్రీస్తు. II కొరింథీ 5:21వ, 1పేతురు 2:24వ. |
| బలి పీఠము పై కాల్చబడినది. | కాల్చబడనిది యాజకుని దగును | ఏమిలేదు | అతి క్రమములో కలిగిన నష్టము ఇచ్చుకొనాలి. | మన అపరాధ పరిహారార్థ బలియైన క్రీస్తు. కొలొ 2:13వ II కొరింథీ 5: 19వ |

11. అధ్యాయము 8+4+7+9+4+8+3+4=47వ

**అంశము :- తినదగినవి - తినకూడని వాటిని గూర్చిన విధి**

1-8వ. తినదగిన జంతువులు 9-12వ. తినదగిన జలచరములు

41-43వ. నేలమీద ప్రాకు జీవరాసులు 44-47వ. ముగింపు

12వ. అధ్యాయము 3+5=8వ.

**అంశము :- పిల్లలను కనిన స్త్రీని గూర్చిన విధి.**

1-3వ. సున్నతి కొరకైన దినములు, 4-8వ. శుద్ధి కొరకైన దినములు

13వ. అధ్యాయము 46+13=59వ

**అంశము :- కుష్ఠరోగమును నిర్ణయించిన దినమును గూర్చిన విధి**

1-46వ. మనుష్యులకు కలుగు కుష్ఠరోగమును గూర్చిన విధి

47-59వ. వస్త్రములలో కుష్ఠరోగమును గూర్చిన విధి

14వ. అధ్యాయము 10+10+12+25=57వ

**అంశము :- కుష్ఠరోగిని పవిత్రుడుగా నిర్ణయించు దినమును గూర్చిన విధి**

1-10వ. కుష్ఠరోగి పవిత్రుడగుట, 11-20వ. శుద్ధుడైనందుకు కానుక

21-32వ. పేదల కానుక 33-57వ. ఇంటిలోని కుష్ఠు

15వ. అధ్యాయము 15+3+14=32వ

**అంశము :- స్రావము గల వారిని గూర్చిన విధులు**

1-15వ. పురుషుల యొక్క స్రావమును గూర్చిన విధి

16-18వ వీర్య స్కలనమును గూర్చిన విధి

19-32వ. స్త్రీల యొక్క స్రావమును గూర్చిన విధి

16వ. అధ్యాయము 4+6+4+6+8=28వ.

**అంశము :- ప్రాయశ్చిత దినమును గూర్చిన విధి**

1-4వ. యాజకుని పరిశుద్ధ. 5-10వ. బలి పశువులను వధించుట.

11-14వ. యాజకునికొరకైన బలి. 15-20వ. ప్రజల కొరకు బలి.

21-28వ. సజీవమైన మేకను అరణ్యములో విడుట.

17వ. అధ్యాయము 9+5+2=16వ

**అంశము :- బలి అర్పించు స్థలమును గూర్చి, చిందించబడిన రక్తమును గూర్చిన విధి**

1-9వ. దేవుడు ఏర్పరచిన స్థలములోనే బలి అర్పించుట

10-14వ. రక్తము యొక్క విలువ

15-16వ. కళేబరమును ముట్టి అపవిత్రుడగుట

18వ. అధ్యాయము 5+18+7=30వ

**అంశము :-క్రమమైన వివాహ సంబందములను గూర్చిన విధి (కుటుంబ సంబదమైనది)**

1-5వ. కనాను ఆచారములను ఆచరించకుండుట

6-23వ. రక్తసంబంధులతో వివాహమాడ కుండుట

24-30వ. అపవిత్రత అక్రమమును బట్టియే కనానీయులు వెళ్ళగొట్టబడిరి.

19వ. అధ్యాయము 8+29వ=37వ.

**అంశము :- అనుదిన జీవితమును గూర్చిన విధి**

1-8వ. దేవునికి అంగీకారమైన సమాధాన బలి, 9-37వ. దేవుని కట్టడలు

20వ. అధ్యాయము 9+12+6=27వ

**అంశము :- అనుదిన జీవితములో నేరములకు శిక్షను గూర్చిన విధి**

1-9వ. విగ్రహారాధనకు శిక్ష, 10-21వ. వ్యభిచారులకు శిక్ష

22-27వ. అపవిత్రులకు శిక్ష

21వ. అధ్యాయము 6+3+3+3+8=23వ

**అంశము :- యాజకుల పరిశుద్ధతను గూర్చిన విధి**

1-6వ. యాజకుడు పరిశుద్ధుడుగాను, ప్రతిష్ఠితుడుగానుండుట

7-9వ. యాజకుల పెండ్లిని గూర్చిన విధి, 10-12వ. ప్రధాన యాజకుని పవిత్రత

13-15వ. ప్రధాన యాజకుని పెండ్లి, 16-23వ. ప్రధాన యాజకుని సంతాన పవిత్రత

22వ. అధ్యాయము 7+9+9+8=33వ

**అంశము :- యాజకుడు అర్పించు బలుల పరిశుద్ధతను గూర్చిన విధి**

1-7వ. అపవిత్రుడుగానున్న వాడు ప్రతిష్ఠించబడిన వాటిని తినకూడదు

8-16వ. ప్రతిష్ఠితమైన వాటిని తినగూడనివారు తినదగినవారు

17-25వ. నిర్దోషమైన వాటిని దేవునికి బలిగానర్పించుట

26-33వ. బలి అర్పింపవలసిన క్రమము

23వ. అధ్యాయము 3+2+3+6+8+3+7+2=34వ

**అంశము :- పండుగలు**

1-3వ. విశ్రాంతి దినము 4-5వ. పస్కాపండుగ 6-8వ. పులియని రొట్టెల పండుగ

9-14వ. ప్రథమ ఫలముల పండుగ 15-22వ. పెంతెకోస్తు పండుగ

23-25వ. శృంగధ్వనుల పండుగ 26-32వ. ప్రాయశ్చిత్తదినము

33-34వ. పర్ణశాలల పండుగ

పండుగలు (లేవీ 23 అధ్యా. 16 అధ్యా)

**1)** పస్కాపండుగ :- (లేవీ 23:4-5వ, నిర్గ 12:1-14వ. 1 కొరి 5:7వ) మొదటి నెల (అబీబు) 14వ దినమున పస్కా పండుగ నిర్దోషమైన ఏడాది మగ పిల్లలు గొర్రెలలో నుండి గాని మేకలలో నుండి గాని మొదటి నెల దశమినాడు తీసుకొనాలి. పదునాల్గవ దినము వరకు పరీక్షించి సమాజపువారందరు ఆ దినము సాయం కాలమందు దాని చంపి దాని రక్తమును తమ యిండ్ల ద్వార బందరపు రెండు నిలువు కమ్ములపై చల్లి ఆ రాత్రియే అగ్ని చేత కాల్చబడిన ఆ మాంసమును పొంగని రొట్టెలతోను చేదు కూరలతో తినవలెను. దాని కాళ్లను, అంత్రములను అగ్నితో కాల్చి తినాలి. 1 కొరింథీ 5:7వ ప్రకారము క్రీస్తు అను పస్కా పశువు వధించబడెను. క్రీస్తు 1 కొరింథీ 15:3వ ప్రకారము మన పాపముల నిమిత్తము మృతిపొందినందున పస్కా-<u>పాపక్షమాపణ</u> (విమోచన) కలిగినదని జ్ఞాపకము చేయును.

**2)** **పులియని రొట్టెల పండుగ** (పొంగని రొట్టెల పండుగ) :- (లేవీ 23:6-8వ. నిర్గమ 12:15-20వ, 1 కొరింథీ 5:8వ) మొదటి నెల 15వ దినము (విశ్రాంతి దినము) నుండి ఏడు దినములు అనగా 21 దినము వరకు పులియని రొట్టెలతో పండుగ ఆచరించాలి. పులుపు పరిశుద్ధమైన వాటిలో కలువకూడదు (నిర్గ 12:15వ). పులుపు 1 కొరింథీ 5:8 వచన ప్రకారము దుర్మార్గతను, దుష్టత్వమును, సూచించును. పులుపు లేకపోవుట నిష్కాపట్యము, సత్యమును కలిగియుండుటను సూచించును. దీని భావము విమోచించబడినవారు సంపూర్ణకాలము <u>పరిశుద్ధముగా ఉండుట</u> (ఏడు దినములు - సంపూర్ణ దినములు)

**3)** **ప్రథమ ఫలముల పండుగ** (పనను అల్లాడించు పండుగ) :- (లేవీ 23:9-14వ 1 కొరింథీ 15:22-23వ) పులియని రొట్టెల పండుగ ప్రారంభమైన విశ్రాంతి దినమునకు మరుసటి దినము అనగా ఆదివారమున ప్రథమ ఫలముల పండుగ. గోధుమ గింజ భూమిలో చనిపోయి నూతనమైన ఫలము ఫలించినట్లు పస్కాపండుగలో చనిపోయిన క్రీస్తు మూడవ దినమున అనగా ఆదివారము ఉదయమే లేచెను. దేవుని సన్నిధిలో ప్రథమ ఫలముగా ప్రత్యక్షమాయెను. యోహాను 20 అధ్యా, 1 కొరింథీ 15:22-33వ చన ప్రకారము మృతులలో నుండి లేచిన ప్రథమ ఫలమాయెను. 1 థెస్స 4:14-17వచనముల ప్రకారము క్రీస్తు నందు నిద్రించినవారును లేచి <u>పునర్జనులగుదురు,</u> ఆయనను కలిసికొందురు.

**4)** **పెంతెకోస్తు పండుగ** (వారముల పండుగ) :- (లేవీ 23:15-21వ, ద్వితీయ

16:9-12వ) ప్రథమ ఫలముల పండుగ దినమైన ఆదివారము మొదలు 50 దినములు లెక్కించి, 50వ దినమున పెంతెకోస్తు పండుగ జరుగును. మొదటి దినమున, 50వ దినమున మాత్రమే ఆ రెండు పండుగలు జరుగును. మొదటిది యవల కోతల దినము కాగా చివరిది గోధుమల కోతల దినముగానుండును. అపోస్తలుల కార్యములు 2:1-4వచనములలో దీని నెరవేర్పుగా క్రీస్తు మృతులలో నుండి లేచిన 50 వ దినమున భూలోకమునకు పరిశుద్ధాత్మ పంపబడెను. ఆ దినమున 3000 మంది రక్షించబడుట గోధుమల కోతల ద్వారా కలిగిన ఫలము యొక్క నెరవేర్పుగా నుండెను.

**5)** బూరల పండుగ (శృంగధ్వనుల పండుగ) :- (లేవీ 23:23-25వ మత్తయి 24:29-31వ) ఏడవ నెల (ఏతనీము నెల) మొదటి దినమున బూరల నూదుట ద్వారా భూలోకమంతటిలో చెదిరియున్న ఇశ్రాయేలీయులు సమకూర్చబడుదురు. సంఖ్యా 10:1-10వ ప్రకారము బూరలు ఊదుట ద్వారా సేనలు తరలి వెళ్ళాలి. ప్రభువు క్రీస్తు రాకడలో సంఘము ఆకాశమండలమునకు వెళ్ళుట, రెండవదిగా చెదరి శిక్షలో నున్న ఇశ్రాయేలీయులు మత్తయి 24:31 ప్రకారము సమకూర్చబడుటను బూరల పండుగ సూచించును.

**6)** ప్రాయశ్చిత్త దినపు పండుగ :- (లేవీ 16వ అధ్యా) ఏడవ నెల (ఏతనీము నెల) పదియవదినమున ప్రాయశ్చిత్త దినము. క్రీస్తు ఆకాశమండలము నుండి భూమిపైకి వచ్చిన తరువాత భూమిపైనున్న ఇశ్రాయేలేయులు కలిగిన శ్రమవలన సమకూర్చబడి తాము సిలువ వేసిన క్రీస్తును చూచి పశ్చాత్తాప పడుదురు. జెకర్యా 12:9-14 వచన ప్రకారము ఇశ్రాయేలీయులు దేవుని వైపు తిరిగి పశ్చాత్తాప పడుటను ఈ పండుగ సూచించుమ.

**7)** **పర్ణ శాలల పండుగ** :-(లేవీ 23:33-36వ, ద్వితీయ 16:13-16) ఏడవ నెల పదునైదవ దినము నుండి 22 వ దినము వరకు ఏడు దినములు జరుగును. పర్ణశాలలో ఏడు దినములు ఉండుట సంఘము వేయి ఏండ్లకాలములోను, తదుపరి సదాకాలము నూతన యెరూషలేములో ప్రభువైన క్రీస్తుతో నుండుటను సూచించును.

24వ. అధ్యాయము 4+5+14=23వ

**అంశము:-** ప్రత్యక్ష గుడార(క్రమము, సామాజిక క్రమము, శిక్షలను గూర్చిన విధి

1-4వ. సమాజపుసాక్షము 5-9వ. సమాజమునకు బోధ

10-23వ. సమాజపు క్రమము - శిక్షలు

25వ. అధ్యాయము 7+15+6+6+4+8=46

అంశము :- విశ్రాంతి సంవత్సరము, సునాద సంవత్సరములను గూర్చిన విధి
1-7వ. భూమికి ఏడవ సంవత్సరము విశ్రాంతినిచ్చుట 8-22వ. సునాద సంవత్సరము నందు భూమికి విశ్రాంతి నిచ్చుటను గూర్చిన విధి
23-28వ. భూమిని విక్రయించుట, సునాద సంవత్సరమున విడుదల పొందుటను గూర్చిన విధి
29-34వ. ఇండ్ల విక్రయము - విడుదల
35-38వ. బీదవానియొద్ద వడ్డీ తీసికొనకుండుట, 39-46వ. బానిసలను గూర్చిన విధి
26వ. అధ్యాయము 13+1313+7=46వ
**అంశము :- ఆశీర్వాదములు, దండనలు మరియు నాశనములు**
1-13వ. దేవుని ఆజ్ఞలను అనుసరించిన కలుగు ఆశీర్వాదములు
14-26వ. దేవుని ఆజ్ఞలను అనుసరించని యెడల కలిగిన పాపమునకు కలుగు దండనలు
27-39వ. ఇంకను దేవుని ఆజ్ఞలను అనుసరించని యెడల కలుగు నాశనము
40-46వ. పశ్చాత్తాప పడిన యెడల దీవెన-లేనియెడలతోలివేయబడుట
27వ అధ్యాయము 8+7+10+4+5=34వ
**అంశము :- మ్రొక్కుబడులు, దేవుని కివ్వవలసిన అర్పణల భాగములను గూర్చిన విధి**
1-8వ. మ్రొక్కుకొనిన వాడు చెల్లించవలసిన వెల
9-15వ. అర్పణగా అర్పించు పశువులు-ప్రతిష్ఠించిన యిల్లు
16-25వ. యెహోవాకు ప్రతిష్ఠించిన పొలము
26-29వ. జంతువుల తొలిపిల్లను గూర్చిన విధి
30-34వ. దశమ భాగములను గూర్చిన విధి. ద్వితీయ 14:22-29వచనములలో పంటలో మొదటి దశమ భాగమేకాక, రెండు, మూడు దశమ భాగములు కలవు.

# సంఖ్యా కాండపరిచయము

హెబ్రీబాషలో ఈ గ్రంథమును బెమిడ్‌బర్ అనిరి. అరణ్యములో అని దీని భావము. కన్నడబాషలో అరణ్యకాండము అనిరి. గ్రీకు బైబులులో అరితమోయ్ అనిరి. దీని భావము లెక్కలు.ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరిన ఒక సంవత్సరము ఒకనెల గడిచిన తర్వాత దేవుడు వారిని సీనాయి పర్వతము నుండి ముందుకు సాగి వెళ్ళమన్నాడు. 20 ఏండ్లు మొదలుకొనిపై ప్రాయము గల వారి జన సంఖ్య లెక్కలు ప్రయాణ ప్రారంభంలో 1-4 అధ్యాయములలో చేయించాడు. మరొకసారి 26-30 అధ్యాయములలో జనసంఖ్య లెక్కలు చేయబడినవి. కనుక ఈగ్రంథము సంఖ్యా కాండము అని పిలువబడుచున్నది. సంఖ్యా మొదటి అధ్యాయములో గోత్రముల వరుసలలో జనసంఖ్యలు కలవు. సంఖ్యా రెండవ అధ్యాయములో ప్రత్యక్ష గుడారమను మందిరము చుట్టు దిగు క్రమములో వారి జనసంఖ్యను లెక్కకట్టించాడు. మూడు, నాలుగు అధ్యాయములలో లేవీయుల సంఖ్యను లెక్కించాడు. కనుక **1 - 4 అధ్యాయములలో సీనాయిలో మొదటిసారి జన సంఖ్యలు** చేసినట్లు చూడగలము. ***5- 9 అధ్యాయములలో ప్రజలను లేవీయులను పవిత్ర పరుచుట***కలదు. 10వ అధ్యాయములో సీనాయి నుండి బయలుదేరి **10-14 *అధ్యాయములో* కాదేషుబర్నేయ *వరకు చేసిన ప్రయాణ వివరములు*** కలవు. గోత్రమునకు ఒక్కొక్కరి చొప్పున దేశమును వేగు చూచుటకై మోషే 12 మందిని పంపగా యూదా గోత్ర ప్రధానియగు కాలేబు, ఎఫ్రాయీము గోత్ర ప్రధానియగు యెహోషువలు తప్ప మిగిలిన 10 మంది చెడు వర్తమానము తెచ్చిరి. ప్రజలు పదినూరులు దేవుని శోధించినందున సంఖ్య 14:22వ, 23వ వారు కనానులో ప్రవేశించక మరణించు వరకు అక్కడనే తిరుగుచు ఉందురని దేవుడు సెలవిచ్చెను. 20 ఏండ్లపై వయస్సు కలిగి లెక్కించబడిన వారందరు (కాలేబు యెహోషువలు తప్ప ) మరణించు వరకు 37½ ఏండ్లు ప్రజలు ***15-19 అధ్యాయములలో* కాదేషు బర్నేయుచుట్టు *వృథాగా ప్రయాణము*చేసి** ప్రతిరోజు సగటున 100 మందిని పాతిపెట్టు చుండిరి. అందువలన అపవిత్రతనుండి పవిత్రులగు వివరములు 19వ అధ్యాయములో కలవు. ముందుగా 20 ఏండ్లలోపు వయస్సు కలిగినవారు ఈ 37½ ఏండ్లలో పుట్టిన వారందరు కలిసి వారు ఐగుప్తు నుండి బయలుదేరిన 40వ సంవత్సరము మొదటి నెలలో 20వ అధ్యాయములో **కాదేషు నుండి బయలు దేరిరి. కాదేషు నుండి మోయాబు వరకు వెళ్ళిన వివరములు 20-25** అధ్యాయములలో కలవు. మోయాబు మైదానములో ***జనుల సంఖ్యలు రెండవసారి లెక్కించబడిన వివరములు 26 -30*** అధ్యాయములలో కలవు. ***మోయాబునుండి యొర్దాను వరకు ప్రయాణ వివరములు 31-36*** అధ్యాయములలో కలవు. సంఖ్యాకాండ విభజనలో వీటి వివరములు చూడగలము.

## సంఖ్యా కాండ విభజన

గ్రంథకర్త:మోషే (ద్వితీయ 31:24) కాలము : క్రీ.పూ. 1440-1400

అధ్యాయముల విభజన 4+5+5+5+6+5+6=36 అధ్యాయములు

### 1) 1-4 అధ్యా. సీనాయిలో మొదటిసారి జన సంఖ్యలు చేయుట

1 అధ్యా. ఇశ్రాయేలీయుల గోత్రముల వారిగా జనసంఖ్య వివరములు

2 అధ్యా. ఇశ్రాయేలీయులు గోత్రముల వారిగా ప్రత్యక్ష గుడారము చుట్టుదిగు క్రమము - సాగివెళ్ళుక్రమము.

3 అధ్యా. లేవీయుల కుటుంబముల వారిగా జనసంఖ్యల వివరము

4 అధ్యా. లేవీయుల కుటుంబముల వారిగా సేవ - సంఖ్యల మొత్తము

### 2) 5-9 అధ్యా. పవిత్రత, ప్రతిష్ఠత గూర్చిన వివరములు

5 అధ్యా. ఇశ్రాయేలీయుల పవిత్రతను గూర్చిన వివరములు

6 అధ్యా. ఇశ్రాయేలీయుల ప్రత్యేకతను గూర్చిన వివరములు

7 అధ్యా. ఇశ్రాయేలీయుల ప్రతిష్టతను గూర్చిన వివరములు

8 అధ్యా లేవీయులను ప్రత్యేకించుట-పవిత్రపరచుట

9 అధ్యా పండుగలను ఆచరించుట - ప్రయాణములో సాగివెళ్ళుట.

### 3) 10 -14 అధ్యా. సీనాయి నుండి కాదేషు వరకు ప్రయాణము

10 అధ్యా సీనాయి నుండి ప్రయాణ ప్రారంభ వివరము

11 అధ్యా మిశ్రిత జనము సణిగి మాంసాపేక్ష కనపరచుట - దేవుడు పూరేడుల నిచ్చుట-తెగులుచే బాధించుట.

12 అధ్యా. మోషేకు విరోధముగా సణిగిన అహరోను మిర్యాములు

13 అధ్యా. కనాను దేశమును వేగుచూచుట-పదిగోత్రముల ప్రధానులు ఆదేశమును గూర్చిన చెడుసమాచారము చెప్పుట.

14 అధ్యా. పదిమారులు దేవుని మాట వినక మోషే అహరోనులపై సణిగి, ఇశ్రాయేలీయులను కనానులో ప్రవేశపెట్టనని దేవుడు సెలవిచ్చుట.

### 4) 15-19 అధ్యా కాదేషులో వృథా ప్రయాణము

15 అధ్యా. వివిధ బలుల నర్పించు విధము - నైవేద్యమును ఇతర బలులతో కలిపి అర్పించుట.

16 అధ్యా. మోషే అహరోనులకు విరోధముగా జనులను ప్రోగుచేసిన కోరహు, దాతాను, అబిరాములను దేవుడు శిక్షించుట.

17 అధ్యా. చిగిరించిన అహరోనుకర్ర ద్వారా దేవుడు లేవీ గోత్రమును ఎన్నుకొనుట

18 అధ్యా. యాజకులకు, లేవీయులకు రావలసిన భాగములు

19 అధ్యా. అపవిత్రత నుండి పవిత్రుడగుటను గూర్చినది.

**5) 20-25 అధ్యా. కాదేషు నుండి మోయాబుకు ప్రయాణము**

20 అధ్యా. మిర్యాము మరణము - మోషేపాపము-ఎదోమీయులతో ఆటంకము - అహరోను మరణము

21 అధ్యా. మోషే ఇత్తడి సర్పము నెత్తుట-అమోరీయుల రాజును, బాషాను రాజును జయించుట.

22 అధ్యా. బాలాకురాజు ఇశ్రాయేలీయులను శపించుమని ప్రవక్తయైన బిలామును శోధించుట.

23 అధ్యా. బిలాము ఇశ్రాయేలీయులను దీవించుట

24 అధ్యా. బిలాము పెయోరు శిఖరము నుండి మరొకసారి దీవించుట

25 అధ్యా. మోయాబురాండ్రతో ఇశ్రాయేలీయుల వ్యభిచారము - 2400 మంది చనిపోవుట

**6) 26-30 అధ్యా. రెండవసారి జనసంఖ్యలు చేయుట**

26 అధ్యా. క్రొత్త తరము వారి సంఖ్యలు చేయబడుట

27 అధ్యా. కుమారులులేని కుటుంబములలో కుమార్తెలకు స్వాస్థ్యములను గూర్చిన వివరములు - యెహోషువ నియామకము

28 అధ్యా. బలులు - పండుగల గూర్చిన ఉపదేశము

29 అధ్యా బలుల విధులను గూర్చిన వివరములు

30 అధ్యా మ్రొక్కు బడులు.

**7) 31-36 అధ్యా. మోయాబు మైదానమునకు సమీపమున నున్న యోర్దానుకు ప్రయాణము.**

31 అధ్యా. మిద్యానీయులకు, ఇశ్రాయేలీయులు చేసిన ప్రతిహింస

32 అధ్యా. రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రము వారు యోర్దాను అద్దరిని స్థిరపడుట

33 అధ్యా. ఐగుప్తు నుండి యోర్దాను వరకు ప్రయాణ వివరములు

34 అధ్యా. కనాను సరిహద్దులు - స్వాస్థ్యమును పంచవలసిన గోత్ర పెద్దలు.

35 అధ్యా. లేవీయులపురములు - ఆశ్రయపురములు

36 అధ్యా. స్త్రీలు పొందు స్వాస్థ్యమును గూర్చిన వివరములు

# సంఖ్యా కాండము

1వ. అధ్యాయము 19+27+8=54వ

**అంశము :- ఇశ్రాయేలీయుల గోత్రముల వారిగా జనసంఖ్య వివరములు**

1-19వ. ఇశ్రాయేలీయులను గోత్రముల వారిగా లెక్కించవలెనన్న ఆజ్ఞ

20-46వ. గోత్రముల వారిగా జనసంఖ్యల వివరములు

47-54వ. ఇశ్రాయేలీయుల మొత్తముతో కలిపి లెక్కించబడని లేవీయులు-వారి విధులు

2వ. అధ్యాయము 9+7+8+7+3=34వ

**అంశము :- ఇశ్రాయేలీయుల గోత్రముల వారిగా ప్రత్యక్ష గుడారము చుట్టు దిగు క్రమము-సాగివెళ్ళు క్రమము**

1-9వ. ప్రత్యక్ష గుడారమునకు ఎదురుగా తూర్పు దిక్కున ఉన్న మూడుగోత్రములవారి లెక్కలు

10-16వ. ప్రత్యక్ష గుడారమునకు ఎదురుగా దక్షిణ దిక్కున ఉన్న మూడు గోత్రములవారి లెక్కలు

17-24వ. ప్రత్యక్ష గుడారమునకెదురుగ పడమటి దిక్కున ఉన్న మూడు గోత్రములవారి లెక్కలు

25-31వ. ప్రత్యక్ష గుడారమున కెదురుగ ఉత్తర దిక్కున ఉన్న మూడు గోత్రములవారి లెక్కలు

32-34వ. ఇశ్రాయేలీయుల మొత్తము సేన

3వ అధ్యాయము 4+9+7+6+6+7+4+8=51వ

**అంశము :- లేవీయుల కుటుంబముల వారిగా జనసంఖ్యల వివరములు**

1-4వ. అహరోను కుటుంబము, 5-13వ. లేవీయుల వారి పరిచర్య

14-20వ. లేవీయులను లెక్కించవలసిన విధము 21-26వ. గెర్షోనీయుల లెక్కలు

27-32వ. కహాతీయుల లెక్కలు, 33-39వ. మెరారీయుల లెక్కలు

4వ. అధ్యాయము 20+8+5+4+4+4+4=49వ

**అంశము :- లేవీయుల కుటుంబముల వారిగా సేవా - సంఖ్యల మొత్తము**

1-20వ. కహాతీయులసేవ 21-28వ. గెర్షోనీయులసేవ

29-33వ. మెరారీయులసేవ 34-37వ. కహాతీయుల లెక్క

38-41వ. గెర్షోనీయుల లెక్క 42-45వ. మెరారీయుల లెక్క

46-49వ. లేవీయులందరి లెక్క

5వ అధ్యాయము 4+6+21=31వ

**అంశము :- ఇశ్రాయేలీయుల పవిత్రతను గూర్చి వివరములు**

1-4వ. కుష్ఠు నుండి పవిత్రత (శరీర పవిత్రత)

5-10వ. అపరాధము నుండి పవిత్రత (ఆత్మీయ పవిత్రత)

11-31వ. భార్య పవిత్రత (కుటుంబ పవిత్రత)

6వ. అధ్యాయము 12+9+5 = 26వ

**అంశము :- ఇశ్రాయేలీయుల ప్రత్యేకతను గూర్చిన వివరములు**

1-12వ. నాజీరగుటకు మ్రొక్కు కొనినవాని ప్రత్యేకతను గూర్చిన విధి

13-21వ. నాజీరు దినములు నిండిన తరువాత చేయవలసినదానిని గూర్చిన విధి

22-26వ. ఇశ్రాయేలీయులను దీవించుటను గూర్చిన విధి

7వ. అధ్యాయము 11+72+6+1=90వ

**అంశము:- ఇశ్రాయేలీయుల మందిర ప్రతిష్ఠతను గూర్చిన వివరములు**

1-11వ. మందిరమును నిలువబెట్టి ప్రతిష్ఠించిన దినమున 12 గోత్రముల ప్రధానులు తెచ్చిన బండ్లు, ఎద్దులు

12-83వ. 6×12 = 72వ. ఒక్కొక్క గోత్ర ప్రధాని, ఒక్కొక్క దినమున, వరుసగా 12 గోత్రీకులు 12 దినములలో తెచ్చిన అర్పణలు

84-89వ. అందరి అర్పణలను బలుల వివరములు, 90వ. మోషే దేవునితో మాటలాడుట.

8వ. అధ్యాయము 4+18+4=26వ

**అంశము :- లేవీయులను ప్రత్యేకించుట - పవిత్ర పరచుట**

1-4వ. దీపవృక్షమును గూర్చిన విధి, 5-22వ. లేవీయులను ప్రతిష్ఠంచుట

23-26వ. లేవీయులు సేవ చేయు వయసు-పని మానవలసిన వయసు

9వ అధ్యాయము 7+7+5+4=23వ

**అంశము :- పండుగలను ఆచరించుట-ప్రయాణములో సాగివెళ్ళుట**

1-7వ. పస్కాను ఆచరించుటలో నరశవమును ముట్టి అపవిత్రుడగుట

8-14వ. అపవిత్రుడైనవాడు రెండవనెల 14 దినమున పస్కా ఆచరించుట

15-19వ. మేఘము మందిరము పై నిలిచినపుడు అదే స్థలములో నిలిచియుండుట

20-23వ. మేఘము మందిరము పై కెత్తబడినపుడు ప్రయాణమై ముందుకు సాగుట

10వ. అధ్యాయము 10+18+4+4=36వ

**అంశము :- సీనాయి నుండి ప్రయాణ ప్రారంభ వివరము**

1-10వ. బూరలు ఊదుట ద్వారా ప్రయాణము కొనసాగుట,11-28వ. ప్రయాణ విధము

29-32వ. ప్రయాణమందు వారితో వచ్చిన మోషే యొక్క మామ

33-36వ. ప్రయాణములో నడిపించిన మేఘము

11వ. అధ్యాయము 5+5+5+15+5=35వ

**అంశము :- మిశ్రిత జనము సనిగి మాంసాపేక్ష కనపరచుట-దేవుడు పూరేళ్ల నిచ్చుట తెగులుచే బాధించుట**

1-5వ. సణిగి మాంసాపేక్ష కనుపరచుట

6-10వ. మన్నా విషయము తృప్తిలేక ఎడ్చిన ఇశ్రాయేలీయులు

11-15వ. ప్రజల భారము విషయమై మోషే దేవునికి మొరపెట్టుట

16-30వ. దేవుడు మోషేకు పూరేదులను పంపుతానని సెలవిచ్చుట

31-35వ. దేవుడు వారికి పూరెళ్ళ ననుగ్రహించుట.

12వ. అధ్యాయము 2+6+2+2+4=16వ

**అంశము :- మోషేకు విరోధముగా సణిగిన అహరోను మిర్యాములు**

1-2వ. మిర్యాము అహరోనులు మోషేకు విరోధముగా మాటలాడుట

3-8వ. యెహోవా మోషేను గూర్చి మిర్యాము, అహరోనులతో మాటలాడుట ,

9-10వ. మిర్యాముకు కలిగిన కుష్ఠు

11-12వ. అహరోను మోషేకు మిర్యాము విషయమై మొరపెట్టుట

13-16వ. మోషే యెహోవాకు మిర్యాము విషయము మొరపెట్టగా మిర్యాము స్వస్థత పొందుట

13వ. అధ్యాయము 20+5+8=33వ

**అంశము :- కనాను దేశమును వేగుచూచుట -పది గోత్రముల ప్రధానులు ఆదేశమును గూర్చి చెడు సమాచారము చెప్పుట**

1-20వ. గోత్రమునకొకరి చొప్పున 12 మంది వేగుల వారికి కనానుకు పంపుట

21-25వ. పంపబడిన 12 మంది దేశమును వేగుచూచుట

26-33వ. పదిమంది వేగులవారు చెప్పిన చెడు సమాచార వివరములు

14వ. అధ్యాయము 5+5+10+5+5+15=45వ

**అంశము :- మోషే అహరోనులపై సణిగిన ఇశ్రాయేలీయులను కనానులో ప్రవేశ పెట్టనని దేవుడు సెలవిచ్చుట**

1-5వ. వేగులవారు చెప్పిన చెడ్డ సమాచారమును బట్టిఏడ్చిన ఇశ్రాయేలీయుల ఎదుట మోషే అహరోనులు సాగిలపడుట

6-10వ. యెహోషువ, కాలేబులు మంచి వర్తమానము చెప్పుట-ఇశ్రాయేలీయులు దేవుని మహిమను చూచుట

11-20వ. దేవుడు సర్వసమాజము విషయమై కోపగించుట-మోషే దేవునికి మొరపెట్టుట

21-25వ. సర్వసమాజము పది మారులు శోధించినందున కనానును చూడరని దేవుడు సెలవిచ్చుట

సర్వసమాజము 10 మారులు దేవుని శోధించుట

1. నిర్గమ 14:12వ. ఎఱ్ఱసముద్రము దగ్గర మరణ భయముతో సణుగుట
2. నిర్గమ 15:23వ. మారాలో నీళ్ళ కొరకు సణుగులు
3. నిర్గమ 16:2-3వ. సీను అరణ్యములో ఆకలితో ఆహారమునకై సణుగులు
4. నిర్గమ 16:20వ. సీను అరణ్యములో మన్నాను మరునాటివరకు ఉంచుకొనుట
5. నిర్గమ 16:27వ. సీను అరణ్యములో మన్నాను కూర్చుకొనుటకు విశ్రాంతి దినము వెళ్ళుట
6. నిర్గము 17:1-3 రెఫీదీములో నీటి కొరకు వాదించుట - సణుగుట
7. నిర్గము 32:1-10వ. హోరేబులో దూడను చేసికొనుట
8. సంఖ్య 11:1వ. తబేరాలో జనులు ప్రయాణ ఆయాసముతో సణుగుట
9. సంఖ్య 11:34వ. కిబ్రోతుహత్తావాలో మాంసాపేక్షతో ఏడ్చుట-సొమ్మ సిల్లుట
10. సంఖ్య 14:2-10వ. కాదేషులో వేగులవారు తెచ్చిన చెడ్డ సమాచారము విని ఏడ్చిసణుగుట.

26-30వ. అరణ్యములో యెహోషువ, కాలేబులు తప్ప ఇరువది ఏండ్లపై బడినవారందరు చత్తురని దేవుడు సెలవిచ్చుట

31-45వ. దేవుని మాట వినక కొండెక్కి కనానుకు వెళ్ళి కొండ మీదనున్న కనానీయులచే తరమబడుట

15వ. అధ్యాయము 16+5+10+5+5=41వ

**అంశము :- బలుల నర్పించుట**

1-16వ. సువాసనకరమైన బలుల నర్పించుట,17-21వ. ప్రతిష్ఠార్పణల నర్పించుట
22-31వ. పొరపాటు చేసిన వారు అర్పించవలసిన బలులు
32-36వ. విశ్రాంతి దినము మీరుటవలన శిక్ష
37-41వ. ఇశ్రాయేలీయులు వస్త్రములకు ఉండవలసిన కుచ్చులు

16వ. అధ్యాయము 3+9+9+14+5+10=50వ.

**అంశము :- మోషే అహరోనులకు విరోదముగా జనులను ప్రోగుచేసిన కోరహు, దాతాను, అభిరాములను దేవుడు శిక్షించుట**

1-3వ. మోషేకు విరోధముగా తిరుగుబాటు చేసిన కోరహు, దాతాను, అభిరాము, ఇతరులు
4-12వ. మోషే వారికి సాగిలపడి హెచ్చరించుట
13-21వ. సమాజము దేవుని మందసము ఎదుట నిలుచుట
22-35వ. తిరుగుబాటు చేసినవారికి శిక్షగా మరణము
36-40వ. 250 ధూపార్థులను బలిపీఠమును కప్పు రేకులుగాచేయుట
41-50వ. సణిగిన సర్వసమాజము-ప్రాయశ్చిత్తము చేసి మధ్యగా నిలిచిన అహరోను

17వ. అధ్యాయము 3+2+3+2+3=13వ.

**అంశము :- చిగిరించిన అహరోను కర్ర దానిపై వారిపేరు వ్రాయుట**

1-3వ. ఒక్కొక్క గోత్ర ప్రధాని ఒక కర్రతీసి దానిపై వారి పేరు వ్రాయుట
4-5వ. ప్రత్యక్ష గుడారమందలి శాసనముల దగ్గర ఉంచబడిన 12 గోత్రప్రధానుల కర్రలు
6-8వ. చిగిరించిన అహరోను కర్ర, 9-10వ. సణుగులు మానిన సర్వసమాజము
11-13వ. ప్రాణము పోయినదని సణిగిన సర్వసమాజము

18వ. అధ్యాయము 7+13+4+8=32వ.

**అంశము :- యాజకులు, లేవీయులకు రావలసిన భాగములు**

1-8వ. యాజకులు - వారిసేవ, 9-20వ. యాజకులు - వారి పోషణ
21-24వ. ఇశ్రాయేలీయుల దశమ భాగములన్ని లేవీయుల పోషణకిచ్చుట
25-32వ. లేవీయుల దశమ భాగములు అహరోను కివ్వబడుట.

19వ. అధ్యాయము 10+12 =22వ.

**అంశము :- అపవిత్రత నుండి పవిత్రుడగుటను గూర్చినది**

1-10వ. పాప పరిహార జలమును చేయువిధము
11-22వ. పాప పరిహార జలమును వాడువిధము

20వ. అధ్యాయము 13+8+8=29వ

**అంశము :- మిర్యాము మరణము-మోషేపాపము - ఎదోమీయులతో ఆటంకము - అహరోను మరణము**

1-13వ. మిర్యాము మరణము -బండను కొట్టి మోషే నీళ్ళు రప్పించుట
14-21వ. ఎదోమురాజు ఒప్పుకొనని నందున కాదేషు నుండి ఎదోము దేశమును చుట్టుకొని వెళ్ళుట
22-29వ. హోరు కొండ యొద్ద అహరోను మరణించుట.

21వ. అధ్యాయము 3+6+4+7+5+5+5=35వ

**అంశము :- మోషే ఇత్తడి సర్పమెత్తుట-అమోరీయుల రాజును, బాషాను రాజును జయించుట**

1-3వ. అరాదు రాజును జయించుట 4-9వ సణిగిన సర్వసమాజము సర్పపుకాటుచే చనిపోవుట-మోషేచేయించిన ఇత్తడి సర్పము చూచినవారు బ్రతుకుట 10-11వ, 14-20వ. పిస్గావరకు సాగిన ప్రయాణము 21-25వ. అమోరీయుల పట్టణముల న్నిటిని పట్టుకొనుట. 26-30వ. కవులు పలికిన సామెతలు

31-35వ. యాజెరు దేశమును, బాషాను దేశమును జయించుట.

22వ. అధ్యాయము 19+22=41వ.

**అంశము :- మోయాబు రాజగు బాలాకు ఇశ్రాయేలీయులను శపించమని ప్రవక్తయైన బిలామును శోదించుట.**

1-19వ. మోయాబు రాజగు బాలాకు ప్రవక్తయైన బిలామును పిలిపించుట

20-41వ. బిలామును బాలాకు రాజు బయలు ఉన్నతస్థలము మీదికి తీసికొనిపోవుట

23వ. అధ్యాయము 4+8+4+10+4=30వ

**అంశము :- బిలాము రెండు పర్యాయములు ఇశ్రాయేలీయులను దీవించుట**

1-4వ. దేవునికి బలులు అర్పించుట, 5-12వ. ఇశ్రాయేలును దీవించిన బిలాము

13-16వ. దేవునికి రెండవసారి బలులు అర్పించుట

17-26వ. ఇశ్రాయేలీయులను రెండవసారి దీవించిన బిలాము

27-30వ. దేవునికి మూడవ సారి బలులు అర్పించుట

24వ. అధ్యాయము 10+15=25వ

**అంశము :- బిలాము, పెయోరు శిఖరము నుండి మరొక సారి దీవించుట**

1-10వ. మూడవసారి ఇశ్రాయేలును బిలాము దీవించుట

11-25వ. నాల్గవసారి ఇశ్రాయేలును బిలాము దీవించుట

25వ. అధ్యాయము 5+4+4+4=17వ

**అంశము :- మోయాబు రాండ్రుతో ఇశ్రాయేలీయుల వ్యభిచారము – 24000 మంది చనిపోవుట**

1-5వ. ఇశ్రాయేలీయులు మోయాబురాండ్రతో వ్యభిచరించినందున దేవుడు కోపగించుట

6-9వ. 24వేల మంది చనిపోవుట-ఫినేహాసు చేసిన ప్రాయశ్చిత్తము

10-13వ. ఫినేహాసు నిత్యమైన యాజకుడుగా దేవుడు చేసిన సమాధాన నిబంధన

14-17వ. చనిపోయిన వారి వివరములు.

26వ. అధ్యాయము 51+5+6+3=65వ.

**అంశము :- క్రొత్త తరము వారి సంఖ్యలు చేయుట**

1-51వ. ఇశ్రాయేలీయుల సర్వసమాజ లెక్కలు

52-56వ. వారి లెక్కలను బట్టి స్వాస్థ్యము 57-62వ. లేవీ వంశస్థుల లెక్క

63-65వ. మొదట లెక్కించిన వారిలో యెహోషువ, కాలేబులు తప్ప అందరు చనిపోవుట

27వ. అధ్యాయము 5+6+6+6=23వ.

**అంశము :- కుమారులు లేని కుటుంబములలో కుమార్తెలకు స్వాస్థ్యములను గూర్చిన వివరములు-యెహోషువ నియామకము**

1-5వ. సెలోపెహాదు కుమార్తెలు తమస్వాస్థ్యము కొరకు మోషే ద్వారా దేవుని అడుగుట
6-11వ. కుమారులులేని యెడల స్వాస్థ్యము పంచిపెట్టవలసిన విధము
12-17వ. మోషే మరణమును గురించి దేవుని సెలవు - మోషేప్రార్థన
18-23వ. యెహోషువను నాయకుడుగా నియమించుట

28వ. అధ్యాయము 10+5+10+6=31వ

**అంశము :- బలులు, పండుగల గూర్చిన ఉపదేశము**

1-10వ. ఉదయ సాయంకాల దహనబలులు, విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ
11-15వ. ప్రతినెల మొదటి దినమున అర్పించవలసి దహనబలి, పాప పరిహారార్థ బలి
16-25వ. పస్కాపండుగ, పులియని రొట్టెల పండుగ
26-31వ. ప్రథమ ఫలముల పండుగ-వారముల పండుగ

29వ. అధ్యాయము 6+5+29=40వ

**అంశము :- బలులు, పండుగల గూర్చిన వివరములు**

1-6వ. శృంగ ధ్వనుల పండుగ,7-11వ. ప్రాయశ్చిత దినపు పండుగ
12-40వ. పర్ణశాలల పండుగ

30వ. అధ్యాయము 6+5+5=16వ.

**అంశము :- మ్రొక్కుబడులు**

1-6వ. కన్యక యొక్క మ్రొక్కుబడి, 7-11వ. 12-16వ. వివాహమైనవారి మ్రొక్కుబడులు

31వ అధ్యాయము 12+12+12+11+7=54వ.

**అంశము :- మిద్యానీయులను జయించుట**

1-12వ. ఇశ్రాయేలీయులు మిద్యానీయులను జయించుట
13-24వ. ఇశ్రాయేలీయులు పవిత్రపరచుకొనుట
25-36వ. 37-47వ. దోపుడు సొమ్మును పంచుకొనుట
48-54వ. యెహోవాకు అర్పణతెచ్చుట.

32వ అధ్యాయము. 5+7+7+7+7+9=42వ

**అంశము :- రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రము వారు తూర్పున స్థిరపడుట.**

1-5వ. రెండున్నర గోత్రములవారు తమ స్వాస్థ్యమును యొర్దానుకు తూర్పువైపున కోరుకొనుట.

6-12వ, 13-19వ. మోషే మరియు రెండున్నర గోత్రములవారు స్వాస్థ్యము విషయము మాట్లాడుకొనుట.

20-26వ. మోషే ఉపదేశమును అంగీకరించిన $2^1/_2$ గోత్రములవారు

27-33వ. మోషే యొర్దానుకు తూర్పువైపున జయించిన సీహోను, ఓగు రాజ్యములను $2^1/_2$ గోత్రముల వారికిచ్చుట.

24-42వ. $2^1/_2$ గోత్రములవారు తమ స్వాస్థములను సంపాదించుకొనుట

33వ. అధ్యాయము 7+8+10+11+13+7=56వ

**అంశము :- ఐగుప్తు నుండి మోయాబు మైదానమునకు సమీపముగానున్న యోర్దాను నది వరకు ప్రయాణ వివరములు**

1-7వ. ఐగుప్తులో నున్న రామెసేసు నుండి ఎఱ్ఱసముద్రము వరకు ప్రయాణ వివరములు
8-15వ. ఎఱ్ఱసముద్రము నుండి సీనాయి అరణ్యము వరకు ప్రయాణ వివరములు
16-25వ. 26-36వ. సీనాయి పర్వతము నుండి కాదేషు వరకు ప్రయాణ వివరములు 37-49వ. కాదేషు నుండి యెర్దాను వరకు ప్రయాణ వివరములు హోరు కొండవద్ద అహరోను మరణము 50-56వ. కనానులో ప్రవేశించి, పట్టుకొని పంచుకొనుటను గూర్చిన ఉపదేశము.

34వ. అధ్యాయము 13+3+13=29వ

**అంశము :- కనాను సరిహద్దులు - స్వాస్థ్యమును పంచవలసిన గోత్ర పెద్దలు**

1-13వ. $9^1/_2$ గోత్రముల కివ్వవలసిన స్వాస్థ్యము
14-16వ. $2^1/_2$ గోత్రముల ఇశ్రాయేలీయుల కివ్వవలసిన స్వాస్థ్యము (రూబేను, గాదు, మనష్షే అర్థగోత్రములు) 17-29వ. స్వాస్థమును పంచిపెట్టవలసిన పెద్దలు

35వ అధ్యాయము 8+26=34వ

**అంశము :- లేవీయుల పురములు - ఆశ్రయ పురములు**

1-8వ. లేవీయులు నివసించుటకు కివ్వబడిన 48పురములు - ఆశ్రయపురములు
9-34వ. ఆశ్రయ పురముల అవసరత.

36వ. అధ్యాయము 4+5+4=13వ

**అంశము :- స్త్రీలు పొందు స్వాస్థ్యమును గూర్చిన వివరములు**

1-4వ. పురుషులు లేని కుటుంబములలో స్త్రీలకు స్వాస్థమునిచ్చుటను గూర్చి మోషేతో మాటలాడిన పెద్దలు, 5-9వ. మోషే సమాధానము
10-13వ. దేవుని సెలవు చొప్పున స్త్రీలు ప్రవర్తించుట.

# ద్వితీయోపదేశకాండ పరిచయము

హెబ్రీ బాషలో ఈ గ్రంథమును ఎలాహద్బరీమ్ అనిరి. దీని అర్థము 1:1 చివరలోనున్న 'మాటలు ఇవే'. గ్రీకు బైబిలులోను, ఇంగ్లీషులోను డియోటరానమి అనిరి. దీని భావము రెండవసారి ఆజ్ఞలు. దీని అనుసరించి తెలుగులో ద్వితీయోపదేశ కాండము అనిరి. ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయలుదేరిన 40వ సం॥ మొదటి నెల యందు కాదేషులో నుండగా త్రాగుటకు నీళ్ళు లేక మోషే అహరోనులకు విరోధముగా పోగైరి. అప్పుడు మోషే ద్రోహులారా మీరు త్రాగుటకు ఈ బండ నుండి నీళ్ళు రప్పించవలెనాయని రెండు మారులు బండను కొట్టెను. నీళ్ల బండ నుండి ప్రవహించగా ఇశ్రాయేలీయులు త్రాగిరి. కాని దేవుడు మోషే అహరోనులతో ఇశ్రాయేలీయుల ఎదుట దేవుని పరిశుద్ధతను వారు సన్మానించనందున వారిద్దరు కనానులో ప్రవేశింపకూడదని సెలవిచ్చెను. వివరములు సంఖ్యా 20:1-13వచనములలో కలవు. అహరోను హోరు కొండపై చనిపోయెను. మోషే ఇశ్రా యేలీయుల సర్వసమాజమును యోర్దానుకు తూర్పువైపున నున్న అరణ్యములో మోయాబు మైదానములో సమకూర్చి గతములోని విషయములన్నిటి రెండవ మారు ఉపదేశించెను. మొదటిసారి సంగతులను వినిన 20 ఏండ్లు పైబడినవారు సంఖ్యా 14:29-35వ ప్రకారము అరణ్యములో చనిపోయినందున మోషే క్రొత్తతరము వారికి రెండవసారి ఇచ్చిన ఉపదేశ వివరములు ద్వితీయ ఉపదేశ కాండగ్రంథమని పిలువబడెను. ఇందులో ముందుగా నిర్గమ, లేవీయ,సంఖ్యా కాండములలోని విషయములు ఎక్కువగా కనిపించును. వాటితోపాటు ఇతర విషయములు అనేకములు కలవు. ఈ గ్రంథములో మొదటి నాలుగు అధ్యాయములలో ***గత ప్రయాణముల వివరములు***, 5 -11 అధ్యాయములలో ***గత ఆజ్ఞల అనగా నిర్గమ కాండములో చెప్పబడిన ఆజ్ఞల వివరములు*** కలవు. 12-18 అధ్యాయములలో ***లేవీయ కాండములోని బలులు, పండుగల విషయముల ద్వితీయ ఉపదేశము*** కలదు. ***19-26 అధ్యాయములలో సాంఘిక, కుటుంబ, వ్యక్తిగత జీవితమును*** గూర్చిన సంఖ్యా కాండములో చెప్పబడిన ఆజ్ఞలు వివరముగా చెప్పబడినవి.***27-34 అధ్యాయములలో మోషే చివరి హెచ్చరికలు, ఆశీర్వాదములు*** కలవు. 31వ అధ్యాయములో మోషేకు బదులు యెహోషువ నియమింపబడెను. మోషే 34వ అధ్యాయములో చనిపోయెను. ధర్మశాస్త్ర గ్రంథమును మోషే సొంతముగా వ్రాయుట ముగించెనని ద్వితీయ 31:24లో చెప్ప బడినందున ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయఉపదేశకాండ గ్రంథములు మోషేవ్రాసెనని తెలియుచున్నది.

# ద్వితీయోపదేశ కాండవిభజన

గ్రంథకర్త:మోషే (ద్వితీయ 31:24వ) కాలము క్రీ.పూ. 1440-1

అధ్యాయాల విభజన : 4+7+7+8+8=34 అధ్యా

1) 1-4 అధ్యా **గత ప్రయాణముల వివరము**

1 అధ్యా హోరేబు నుండి కాదేషుబర్నేయ వరకు ప్రయాణ వివరముల

2 అధ్యా కాదేషు నుండి హెష్బోను వరకు ప్రయాణ వివరములు

3 అధ్యా హెష్బోను నుండి యోర్దాను తూర్పు దరివరకు ప్రయాణ వివరవ

4 అధ్యా మోయాబు మైదానములో దేవునికి విధేయత చూపవలెనన్న ఉపదే

2) 5-11 అధ్యా **ఆజ్ఞల గురించిన ద్వితీయ ఉపదేశము (నిర్గమకాండ ద్వితీయ ఉపదేశ**

5 అధ్యా పది ఆజ్ఞల ఉపదేశము (నిర్గమ 19,20 అధ్యా.)

6 అధ్యా దేవుని ప్రేమించవలెనన్న ఆజ్ఞ (నిర్గమ 20:6వ)

7 అధ్యా కనానీయులను నిర్మూలము చేయవలెనన్న ఆజ్ఞ (నిర్గమ 23:3

8 అధ్యా ఆజ్ఞలననుసరించిన ఆశీర్వాదము-లేని ఎడల శాపము (నిర్గ16,17

9 అధ్యా మొదటిసారి నిబంధన పలకలు (నిర్గమ 32అ)

10 అధ్యా రెండవసారి నిబంధన పలకలు (నిర్గమ 34అ)

11 అధ్యా దేవుని ఆజ్ఞలను గైకొనవలెనన్న ఆజ్ఞ. (నిర్గమ 14అ)

3) 12-18 అధ్యా **బలులు, పండుగలను గూర్చిన ద్వితీయ ఉపదేశము (లేవీయకా ద్వితీయఉపదేశము)**

12 అధ్యా దేవుడు ఏర్పరచుకొను పరిశుద్ధ స్థలమును గూర్చిన ఉపదేశం(లేవీ1-1

13 అధ్యా తప్పుడు ప్రవక్తలను గూర్చిన ఉపదేశము

14 అధ్యా తినకూడని వాటిని గూర్చి,దశమ భాగములను గూర్చిన ఉపదేశము (లేవీ1

15 అధ్యా విశ్రాంతి సంవత్సరములను గూర్చిన ఉపదేశము (లేవీ25అ)

16 అధ్యా పండుగలను గూర్చి, న్యాయాధిపతులను ఏర్పరచుటను గూర్చి ఉపదేశము. (లేవీ 16,23అ)

17 అధ్యా న్యాయాధిపతుల యొద్ద విచారించుటను గూర్చి, రాజును గూర్చిన ఉపదేశ

18 అధ్యా లేవీయులను గూర్చి, సోదెగాండ్రను గూర్చి, ప్రవక్తలను గూర్చి ఉపదేశము. (లేవీ 6అ)

4) 19-26 అధ్యా **సామాజిక, కుటుంబ, వ్యక్తిగత నిబంధనల ఉపదేశము.** (సం కాండద్వితీయ ఉపదేశము)

19 అధ్యా ఆశ్రయపురములను గూర్చి, సాక్ష్యములను అంగీకరించుటను గూర్చిన ఉపదేశము.(సంఖ్యా35అ)

20 అధ్యా యుద్ధములను గూర్చిన ఉపదేశము

21 అధ్యా గ్రామము, కుటుంబములలోని అతిక్రమములను గూర్చిన ఉపదేశవ

22 అధ్యా అనుదిన జీవితమును గూర్చిన ఉపదేశము
23 అధ్యా సమాజములో చేరకూడని వాని గూర్చిన ఆజ్ఞ (సంఖ్యా 23-25అ)
24 అధ్యా వివాదములను గూర్చిన ఉపదేశము (సంఖ్యా 5:12వ)
25 అధ్యా వివాదములను గూర్చిన మరింత ఉపదేశము
26 అధ్యా దేవునికివ్వవలసిన భాగమును గూర్చిన ఉపదేశము.(సంఖ్యా 18అ)

5) 27-34 అధ్యా. **మోషే చివరి హెచ్చరికలు - ఆశీర్వాదములు**

27 అధ్యా దేవుడిచ్చిన ఆజ్ఞలను ఇశ్రాయేలీయులు పలుకవలెనన్న ఉపదేశము.
28 అధ్యా ఆశీర్వాదములు - శాపములను గూర్చిన ఉపదేశము
29 అధ్యా మోయాబులో దేవుడు చేసిన నిబంధన సారాంశము-అందులోని శాపములు
30 అధ్యా నిబంధనను అనుసరించవలెనన్న ఉపదేశము
31 అధ్యా యెహోషువను నాయకుడుగా నియమించుట
32 అధ్యా మోషే పలికిన కీర్తన. 33 అధ్యా మోషే ఇశ్రాయేలీయులను దీవించుట
34 అధ్యా మోషే మరణము.

**బైబిల్ గ్రంథము నందలి యుగములు**

(యుగములు అనబడు AION అను గ్రీకు పదమునకు "కాలము" అని అర్థము)

| యుగము | కాలము క్రీ.పూ. | రెఫరెన్సు |
|---|---|---|
| 1. నిష్కల్మషయుగము | -? | ఆది 1:28వ. |
| 2. మనస్సాక్షి యుగము | 4000-2400=1600సం॥ (ఆదాము నుండి జల ప్రళయము వరకు) | ఆది 3:23వ |
| 3. మానవపాలన యుగము | 2400-2020=380సం॥ (జలప్రళయము నుండి అబ్రహాము వరకు) | ఆది 8:20-22వ |
| 4. కుటుంబయాజకత్వయుగము | 2020-1440 సం॥ 580సం॥ (అబ్రహాము నుండి మోషే వరకు) | ఆది 12:1వ |
| 5. ధర్మశాస్త్ర యుగము | 1440-క్రీ.శ.30=1470సం॥ (మోషే నుండి క్రీస్తు మరణము వరకు) | నిర్గ 19:8వ |
| 6. కృపాయుగము | క్రీ.శ.30-నేటివరకు =2000సం॥ (సంఘకాలము) | యోహాను 1:17వ |
| 7. తీర్పులయుగము | 7సంవత్సరములు | ప్రకటన 4-19అ |
| 8. నీతియుగము | =1000సం॥(క్రీస్తు వేయి ఏండ్లపాలన) | ప్రకటన20:4వ |
| 9. నిత్యకాలయుగము | యుగయుగములు | ఎఫెసీ 1:10వ |

## ద్వితీయోపదేశకాండము

1వ. అధ్యాయము 5+13+14+14=46వ.

**అంశము :- హోరేబు నుండి కాదేషుబర్నేయకు ప్రయాణ వివరములు**

1-5వ. దేశములను జయించిన పిదప మోయాబు మైదానములో ప్రకటన ప్రారంభము

6-18వ. న్యాయాధిపతుల నియామకము

19-32వ, 33-46వ. హోరేబు పర్వతము (సీనాయి) నుండి కాదేషుబర్నేయకు ప్రయాణము.

2వ. అధ్యాయము 8+7+10+12=37వ

**అంశము :- కాదేషు నుండి అమోరీయుల దేశములోని హెష్బోను వరకు ప్రయాణ వివరములు**

1-8వ. ఏశావు స్వాస్థ్యము, 9-15వ. మోయాబీయుల స్వాస్థ్యము

16-25వ. అమ్మోనీయుల స్వాస్థ్యము, 26-37వ. అమోరీయుల రాజైన సీహోనును జయించుట

3వ. అధ్యాయము 5+6+6+5+5+2=29వ

**అంశము :- యొర్దాను దరి వరకు ప్రయాణ వివరములు**

1-5వ. బాషాను రాజైన ఓగు రాజ్యమును పట్టుకొనుట

6-11వ. పట్టుకొనిన రాజ్యముల వివరములు

12-17వ. యొర్దాను అద్దరిని రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రములను పంచిపెట్టుట

18-22వ. యుద్ధము చేసి స్వాధీన పరచుకొనవలసిన విధము

23-27వ. మోషే యొర్దాను దాటివెళ్ళకూడదని దేవుడు ఆజ్ఞాపించుట

28-29వ. యెహోషువకు పరిచర్య అప్పగించమని చెప్పుట.

4వ. అధ్యాయము 10+14+16+3+6=49వ

**అంశము :- మోయాబు మైదానములో దేవునికి విధేయతను చూపవలెనన్న ఉపదేశము**

1-10వ. దేవుని కట్టడలను అనుసరించవలెనని, విధేయత చూపవలెనన్న ఉపదేశము

11-24వ. విగ్రహారాధన చేయకూడదు.

25-40వ. విగ్రహారాధనవలన కలుగు నష్టములు - దేవుని గుణములు

41-43వ. యొర్దాను తూర్పున నున్న బేసెరు, రామోతు, గోలాను అనుమూడు ఆశ్రయ పురములు

44-49వ. యొర్దాను తూర్పు ప్రాంతమును స్వాధీనపరచుకొనుట

5వ. అధ్యాయము 5+17+11=33వ

**అంశము :- పది ఆజ్ఞల ఉపదేశము**

1-5వ. ఆజ్ఞల కొరకైన సిద్ధపాటు, 6-22వ. పది ఆజ్ఞలు

23-33వ. ఆజ్ఞలు ఇచ్చిన స్థలము

6వ అధ్యాయము 9+10+6=25వ

**అంశము :- దేవుని ప్రేమించవలెన్న ఆజ్ఞ**

1-9వ. కుమారులు, మిగిలిన ప్రజలు అందరు దేవుని ఆజ్ఞలను అనుసరించ వలెన్న ఉపదేశము

10-19వ. దేవుని శోధించకూడదను ఆజ్ఞ, 20-25వ. కుమారులకు ఉపదేశము

7వ. అధ్యాయము 11+15=26వ

**అంశము :- కనానీయులను నిర్మూలము చేయవలెన్న ఆజ్ఞ**

1-11వ విగ్రహారాధికుల విషయమై దేవుని ఆజ్ఞ

12-26వ ఆజ్ఞల ననుసరించిన ఆశీర్వాదము అభివృద్ధి.

8వ. అధ్యాయము 10+10=20వ

**అంశము :- ఆజ్ఞలను అనుసరించిన ఆశీర్వాదము - లేనియెడల శాపము**

1-10వ. గతమేలులు, కలుగబోవు మేలుల బట్టి దేవుని స్తుతించుట

11-20వ. మేలులు మరచి దేవుని మాటవినని యెడల కలుగు నాశనము

9వ. అధ్యాయము 6+18+5=29వ.

**అంశము :- మొదటిసారి నిబంధన పలకలు - ప్రజల తిరుగుబాటు**

1-6వ. కనాను ప్రవేశమును గూర్చిన ఉపదేశము

7-24వ. అరణ్యములో దేవుడు మొదటిసారి నిబంధన పలకల నిచ్చినపుడు ప్రజల తిరుగుబాటు

25-29వ. మోషే ప్రార్థన

10వ. అధ్యాయము 11+11=22వ

**అంశము :- రెండవ సారి నిబంధన పలకలు**

1-11వ. రాతిపలకలను మోషే చేయించగా ఆజ్ఞలను వ్రాసిన దేవుడు

12-22వ. దేవుని కట్టడలను అనుసరించవలెనన్న ఉపదేశము.

11వ. అధ్యాయము 6+6+8+8+4=32వ

**అంశము :- దేవుని ఆజ్ఞలను గైకొనవలెనన్న ఆజ్ఞ**

1-6వ. దేవుడు గతములో చేసిన గొప్ప కార్యములు

7-12వ. దేవుడు రాబోవు కాలములో చేయనైయున్న కార్యములు

13-20వ, 21-28వ. ఆజ్ఞలను అనుసరించిన యెడల కలుగు లాభములు - లేని యెడల కలుగు శాపములు, 29-32వ. ఆశీర్వాదములు - శాపములు

12వ. అధ్యాయము 28+4=32వ

**అంశము :- దేవుడు ఏర్పరచుకొను పరిశుద్ధ స్థలమును గూర్చిన ఉపదేశము**

1-28వ. విగ్రహములు వాటి స్థలములను నాశనము చేయుట-ఏర్పాటు చేయబడిన స్థలమునకు వెళ్ళుట.

29-32వ. కనానీయుల దేవతలను ఇశ్రాయేలీయులు పూజింపకూడదు.

13వ. అధ్యాయము 5+6+7=18వ

**అంశము :- తప్పుడు ప్రవక్తలను గూర్చిన ఉపదేశము**

1-5వ. విగ్రహారాధనకు పిలిచిన ప్రవక్తలకు మరణ శిక్ష

6-11వ. విగ్రహారాధనకు రమ్మని పిలిచిన బంధువులకు మరణశిక్షను గూర్చిన ఉపదేశము

12-18వ. విగ్రహారాధనకు పిలిచిన పురమందుండు పనికి మాలినవారికి శిక్షను గూర్చిన ఉపదేశము

14వ. అధ్యాయము 8+13+8=29వ

**అంశము :- తినకూడని వాటిని గూర్చియు-దశమ భాగములను గూర్చిన ఉపదేశము**

1-8వ. ప్రతిష్ఠితులు అనుసరించకూడనివి - తినకూడని జంతువుల గూర్చిన ఉపదేశము

9-21వ. జలచరములలో తినదగినవి - తినకూడనివి.

22-29వ. పంటలో దశమ భాగము - రెండు మూడు దశమ భాగములు

15వ. అధ్యాయము 6+5+7+4=22వ

**అంశము :- విశ్రాంతి సంవత్సరమున పొరుగు వారికి, బీదలకు, దాసులకు ఇచ్చుటను గూర్చిన ఉపదేశము**

1-6వ. ఏడవ సంవత్సరమున విడుదలను గూర్చిన ఉపదేశము

7-11వ. పేదలకిచ్చుటను గూర్చిన ఉపదేశము

12-18వ. దాసులకు ఇచ్చుటను గూర్చిన ఉపదేశము

19-22వ. దేవునికిచ్చుట ప్రతిష్ఠించుటను గూర్చిన ఉపదేశము

16వ. అధ్యాయము 8+4+5+5=22వ

**అంశము :- పండుగలను గూర్చియు, న్యాయాధిపతులను ఏర్పరచుటను గూర్చిన ఉపదేశము**

1-8వ. పస్కాపండుగ-పులియని రొట్టెల పండుగను గూర్చిన ఉపదేశము

9-12వ. వారముల పండుగను గూర్చిన ఉపదేశము

13-17వ. పర్ణశాలల పండుగను గూర్చిన ఉపదేశము

18-22వ. న్యాయాధిపతులను గూర్చిన ఉపదేశము-బలిపీఠమును గూర్చిన ఉపదేశము

17వ. అధ్యాయము 7+6+9=22వ

**అంశము :- న్యాయాధిపతుల యొద్ద విచారించుటను గూర్చి, రాజును గూర్చి ఉపదేశము**

1-7వ. బలి అర్పించుట - విగ్రహారాధనను గూర్చిన ఉపదేశము

8-13వ. న్యాయ తీర్పు 14-22వ. రాజును నియమించుకొనుటను గూర్చిన ఉపదేశము.

18వ. అధ్యాయము 8+6+8=22వ

**అంశము :- లేవీయులను గూర్చి, సోదెగాండ్రను గూర్చి, ప్రవక్తలను గూర్చిన ఉపదేశము**

1-8వ. లేవీగోత్రకులు చేయుసేవకు ఇశ్రాయేలీయులు ఇవ్వవలసినవి.

9-14వ. హేయమైన వాటిని చేయకూడదన్న ఉపదేశము

15-22వ. ప్రవక్తను గూర్చిన ఉపదేశము

19వ. అధ్యాయము 7+7+7=21వ

**అంశము :- ఆశ్రయపురములను గూర్చియు, సాక్ష్యములను అంగీకరించుటను గూర్చిన ఉపదేశము**

1-7వ. మూడు ఆశ్రయపురములను ఏర్పరచుకొనవలెనను ఆజ్ఞ

8-14వ. మరి మూడు ఆశ్రయపురములను ఏర్పరచుకొనవలెనని ఆజ్ఞ

15-21వ. సాక్ష్యము

20వ. అధ్యాయము 9+9+2=20వ

**అంశము :- యుద్ధములను గూర్చిన ఉపదేశము**

1-9వ. యుద్ధమునకు వెళ్ళువారి గుణములు

10-18వ. యుద్ధమునందు అనుసరించవలసిన పద్ధతులు

19-20వ. పురమును స్వాధీన పరచుకొనునపుడు దాని చెట్లను గూర్చిన ఉపదేశము.

21వ. అధ్యాయము 9+8+6=23వ

**అంశము :- గ్రామము, కుటుంబములలోని అతిక్రమముల ఉపదేశము**

1-9వ. హత్యల విషయమైన ఉపదేశము

10-17వ. చెరపట్టబడిన వారిలో రూపవతి-ద్వేషించబడిన భార్య కుమారుని గూర్చిన ఉపదేశములు

18-23వ. మొండివాడైన కుమారుని శిక్షించుటను గూర్చిన ఉపదేశము - మ్రాను మీద వ్రేలాడదీయబడిన శాసగ్రస్తుడు.

22వ. అధ్యాయము 4+8+9+9=30వ.

**అంశము :- అనుదిన జీవితమును గూర్చిన ఉపదేశము**

1-4వ. తప్పిపోయిన సహోదరుని ఎద్దును తిరిగి అప్పగించుట

5-12వ. అనుదిన జీవిత హెచ్చరికలు

13-21వ. భార్య భర్తలలోనున్న వ్యభిచారమును గూర్చిన ఉపదేశము

22-30వ. వ్యభిచారముకు శిక్షలు

23వ. అధ్యాయము 8+8+9=25వ

**అంశము :- సమాజములో చేరకూడని వారిని గూర్చిన ఆజ్ఞ**

1-8వ. పదియవ తరము వరకు సమాజములో చేర కూడని అమ్మోనీయుడు, మోయాబీయుడు- మూడవ తరము వరకు సమాజములో చేరకూడని ఎదోమీయుడు.

9-16వ. పరిశుద్ధత గూర్చిన ఆజ్ఞ-యజమాని నుండి తప్పించుకొనిన దాసుని గూర్చిన ఆజ్ఞ

17-25వ. మ్రొక్కుబడులను గూర్చిన ఆజ్ఞలు

24వ. అధ్యాయము 5+4+4+5+4=22వ

**అంశము :- వివాదములను గూర్చిన వాదములు**

1-5వ. వివాహ సంబంధమైన వివాదములు, 7-9వ. కొన్ని ఉపదేశములు

10-13వ. బీదలను కష్టపెట్టకూడదు, 14-18వ. పరదేశులను బాధింపకూడదు

19-22వ. తండ్రిలేని వారికి పేదలైన విధవలకు పొలములో విడువవలసిన పనలు

25వ. అధ్యాయము 4+6+6+3=19వ

**అంశము :- వివాదములు-శిక్షలను గూర్చిన మరింత ఉపదేశము**

1-4వ. దోషిని 40 దెబ్బలకు మించికొట్టకూడదు

5-10వ. చనిపోయిన సహోదరుని భార్యకు జరుపవలసిన దేవరధర్మము

11-16వ. పరిశుద్ధతను గూర్చిన ఆజ్ఞ-యజమాని నుండి తప్పించుకొనినదానుని గూర్చిన ఆజ్ఞ

17-19వ. అమాలేకీయులు ఇశ్రాయేలుకు చేసినదాని అమాలేకీయుల పేరు భూమి మీద తుడిపిపెట్టవలెనన్న ఆజ్ఞ.

26వ. అధ్యాయము 6+5+4+4=19వ

**అంశము :- దేవునికివ్వవలసిన భాగములను గూర్చిన ఉపదేశము**

1-6వ. ప్రథమ ఫలములను అర్పించునపుడు పితరుల ఐగుప్తు దాస్యమును జ్ఞాపకము చేసికొనుట

7-11వ. పితరులు దేవునికి మొరపెట్టి విడుదల పొంది సంతోషించిన సంగతిని జ్ఞాపకము చేసికొనుట

12-15వ. పదియవ భాగము దేవునికిచ్చుట

16-19వ. ఇశ్రాయేలీయులు తమ్మును తాము ప్రతిష్ఠించుకొనుట.

27వ. అధ్యాయము 8+2+16=26వ

**అంశము :- దేవుడిచ్చిన ఆజ్ఞలను ఇశ్రాయేలీయులు పలుకవలెనన్న ఉపదేశము**

1-8వ. దేవుని ధర్మశాస్త్రమును ఇశ్రాయేలీయులు ఏబాలు కొండపై వ్రాయుట

9-10వ. దేవుని ఆజ్ఞలుగైకొనవలెనని హెచ్చరిక 11-26వ. దీవెనలు, శాపములు పలుకుట

28వ అధ్యాయము 14+14+14+13+13=68వ

**అంశము :- ఆశీర్వాదములు - శాపములను గూర్చిన ఉపదేశము**

1-14వ. దేవుని ఆజ్ఞలువిని అనుసరించు వారికి ఆశీర్వాదము

15-25వ, 29-42వ, 43-55వ, 56-68వ. దేవుని ఆజ్ఞలు అనుసరించని వారికి కలుగు శాపములు

29వ. అధ్యాయము 4+6+4+6=20వ

**అంశము :- నిబంధనను అనుసరించవలెనన్న ఉపదేశము**

1-9వ. ఇశ్రాయేలీయుల గతకాల చరిత్ర

10-18వ. ఇశ్రాయేలీయులతో దేవుడు చేసిన నిబంధన

19-27వ. నిబంధనమీరిన యెడల కలుగు శిక్ష

28-29వ. బయలు పరచబడిన ధర్మశాస్త్రమును అనుసరింపవలెనన్న హెచ్చరిక.

30వ. అధ్యాయము 4+6+4+6=20వ

**అంశము :- నిబంధనను అనుసరించవలెనన్న ఉపదేశము**

1-4వ. దేవుడు వెళ్ళగొట్టినను పశ్చాత్తాప పడిన యెడల తిరిగినడిపించును

5-10వ. పూర్ణ హృదయముతో యెహోవావైపు మళ్ళిన మేలు చేసి ఆనందింపచేయు దేవుడు.

11-14వ. ఇశ్రాయేలీయులకు సమీపముగా నున్న దేవుని వాక్యము

15-20వ. ఆశీర్వాదములు - శాపములు

31వ. అధ్యాయము 8+5+5+5+7=30వ.

**అంశము :- యెహోషువను నాయకుడుగా నియమించుట.**

1-8వ. మోషే తనపరిచర్యను యెహోషువకు అప్పగించుట

9-13వ. ధర్మశాస్త్రమును ప్రకటింపవలెనని లేవీయులకు పెద్దలకు అప్పగించుట

14-18వ.ఇతర దేవతలను అనుసరింపకూడదని ఇశ్రాయేలును హెచ్చరించుట

19-23వ. మోషేకీర్తన వ్రాసి ఇశ్రాయేలీయులకు కంఠపాఠము చేయించుట

24-30వ. మోషే ధర్మశాస్త్రగ్రంథమును ముగించుట-చివరిమాటలు

32వ. అధ్యాయము 7+7+7+7+7+8+4+5=52వ

**అంశము :- మోషే పలికిన కీర్తన**

1-7వ. పితరుల దినములను తలంచుకొనవలసిన ఇశ్రాయేలు

8-14వ. దేవుడు ఇశ్రాయేలును ఆశీర్వదించిన వివరము

15-21వ. ఇశ్రాయేలీయులు దేవుని తృణీకరించి కోపము పుట్టించినందున విముఖుడైన దేవుడు.

22-28వ. ఇశ్రాయేలును దేవుడు శిక్షించుట

29-35వ. ఇశ్రాయేలు వీటిని ఆలోచించవలెనని దేవుడు సెలవిచ్చుట

36-43వ. శత్రువును శిక్షించి ఇశ్రాయేలును స్వస్థపరచు దేవుడు

44-47వ. కీర్తనను అనుసరించు ఇశ్రాయేలుకు కలుగు దీర్ఘాయువు

48-52వ. మోషే కనానులో ప్రవేశింపక కేవలం చూచి మృతిపొందునని దేవుని సెలవు.

33వ. అధ్యాయము 5+6+6+4+4+4=29వ

**అంశము :- మోషే ఇశ్రాయేలీయులను దీవించుట**

1-5వ. దీవెనల పీఠిక

6-11వ. రూబేను, యూదా, లేవీ అను మూడు గోత్రములను దీవించుట

12-17వ. బెన్యామీను, ఎఫ్రాయిము, మనష్షే అను మూడు గోత్రములను దీవించుట

18-21వ. జెబూలూను, ఇశ్శాఖారు, గాదు అను మూడు గోత్రములను దీవించుట

22-25వ. దాను, నఫ్తాలి, ఆషేరు అను మూడు గోత్రములను దీవించుట

26-29వ. అసమానుడైన దేవుని, అసమానులైన ఇశ్రాయేలును గూర్చిన ముగింపు మాటలు.

34వ. అధ్యాయము 4+4+4=12వ

**అంశము :- మోషే మరణము**

1-4వ. మోయాబు మైదానము నుండి కనానును చూచిన మోషే

5-8వ. మోషే మరణము - సమాధి.

9-12వ. మోషేను గూర్చిన ముగింపు మాటలు - ముఖాముఖిగా యెహోవాను ఎరిగిన మోషే

## ఐగుప్తు నుండి కనాను చేరువరకు కాల వివరములు

| వ. సం. | రెఫరెన్సు | ప్రయాణము | ప్రయాణ కాలము | మొత్తము కాలము సం-నె-ది |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | నిర్గ12:7వ సంఖ్యా33:3వ | ఐగుప్తులో రామసేసు నుండి బయలు దేరుట | - | 1-1-15 |
| 2. | నిర్గమ19:1వ | రామసేసు నుండి సీనాయి అనబడిన హోరేబుకు చేరుట | 2నె | 1-3-15 |
| 3. | సంఖ్యా10:11వ | హోరేబులోనున్న కాలము కాదేషుకు బయలు దేరుట. | 11నె 5ది | 2-2-20 |
| 4. | ద్వితి1:2వ | హోరేబు నుండి కాదేషుకు 11 రోజుల ప్రయాణం | 11ది | 2-3-01 |
| 5. | సంఖ్యా 11:20వ | కిబ్రోతు హత్తావాలో మాంసము తినుచు గడిపిన ఒకనెల | ఒకనెల | 2-4-01 |
| 6. | సంఖ్యా12:15వ | హజేరోతులో మిర్యాము కుష్ఠను బట్టి ఏడు దినములు నిలుచుట | 7ది | 2-4-8 |
| 7. | సంఖ్యా 13:25వ | కనాను వేగుచూచుట | 40ది | 2-5-18 |
| 8. | | కాదేషులో వృధాగా తిరిగిన కాలము | 37సం+6నె +12ది | 40-1-1 |
| 9. | సంఖ్యా 20:1,28వ సంఖ్యా 30:38వ | కాదేషు నుండి బయలు దేరుట | | 40-1-1 |
| 10. | యెహో4:19వ | ప్రయాణకాలము యోర్దాను దాటి గిల్గాలులో దిగుట | 1సం.15ది | 41-1-15 |

# యెహోషువ గ్రంథ పరిచయము

మోషే చనిపోయిన తరువాత దేవుడు యెహోషువతో నీవు మరియు ఇశ్రాయేలు ప్రజలు యోర్దానునదిని దాటి పాలస్తీనాలలో ప్రవేశించమని క్రీ.పూ. 1400 లలో సెలవిచ్చాడు. యెహోషువ గ్రంథము ***1-5 అధ్యాయములలో పాలస్తీనాలో ప్రవేశించుట.*** యెహోషువ మరియు ప్రజలు 1అధ్యాయములో సిద్ధపడి 2వ అధ్యాయములో దేశమును వేగుచూచి 3వ అధ్యాయములో పాలస్తీనాకు ప్రయాణమై 4వ అధ్యాయములో యోర్దాను నదినిదాటి 5వ అధ్యాయములో పాలస్తీనాలో గిల్గాలులో ప్రవేశించిరి. ***6-12 అధ్యాయాలలో పాలస్తీనాలోని పట్టణములను పట్టుకొనుట.*** 6-8 అధ్యాయాలలో కనాను దేశమందలి మధ్య పట్టణములగు యెరికో హాయి, బేతేలు లను పట్టుకొనిరి. 9వ అధ్యాయములో యెహోవ సెలవు లేక గిబియోనీయులతో సంధిచేసుకొనిరి. రెండవ సమూయేలు 21వ అధ్యాయములో గిబియోనీయులద్వారా సౌలు కుటుంబమునకు నష్టము కలిగెను. 9-10 అధ్యాయములలో దక్షిణ దేశమందలి 13 పట్టణములను / రాజ్యములను, 11వ అధ్యాయములో ఉత్తర దేశమందలి 14 పట్టణములను / రాజ్యములను పట్టుకొనిరి. 12వ అధ్యాయములో పట్టబడిన 31 పట్టణముల / రాజ్యముల వివరములు కలవు. ***13-19 అధ్యాయములలో గోత్రముల వారిగా పాలస్తీనా పట్టణములను పంచి పెట్టబడెను.*** లేవీయులకు ఏ స్వాస్థ్యము ఇవ్వబడలేదు. ముందుగా యెహోవా తానే వారికి స్వాస్థ్యమని సెలవిచ్చెను 13:33వ. యోర్దాను తూర్పుదరిని రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రములకు మోషే చెప్పినట్లు స్వాస్థ్యము పంచి 13వ అధ్యాయములో ఇవ్వబడెను. సంఖ్యా కాండములో 13అధ్యాయములో యూదా గోత్రము నుండి దేశమును వేగు చూచి మంచి సమాచారము తెచ్చిన కాలేబు హెబ్రోను పట్టణమును కోరుకొనగా అతనికి హెబ్రోను స్వాస్థ్యముగా 14వ అధ్యాయములో ఇవ్వబడెను. 15వ అధ్యాయములో యూదా గోత్రమునకు, 16వ అధ్యాయములో ఎఫ్రాయిము గోత్రమునకు, 17వ అధ్యాయములో మనష్షే అర్ధగోత్రమునకు, 18వ అధ్యాయములో బెన్యామీను గోత్రమునకు స్వాస్థ్యములు పంచిపెట్టబడెను. మిగిలిన 6 గోత్రములకు 19వ అధ్యాయములో స్వాస్థ్యములు పంచి ఇవ్వబడెను. ప్రతి అధ్యాయములోను

వారి స్వాస్థ్య సరిహద్దుల వివరములు చెప్పబడినది. చివరిదిగా యెహోషువకు తిమ్నత్సెరహు అను పట్టణమును స్వాస్థ్యముగా ఇశ్రాయేలీయులు ఇచ్చిరి. **20-24 అధ్యాయములలో సాంస్ర్కృతిక ప్రత్యేకతలు** కలవు. 20వ అధ్యాయములో ఆశ్రయపురములు ప్రత్యేకించబడెను. తెలియకయే పొరపాటున ఒకని చంపిన నరహంతకుడు పారిపోయి ఆశ్రయ పురమును చేరి అక్కడి పెద్దలకు అసంగతి చెప్పిన యెడల వారు అతడు నివసించుటకు స్థలమిచ్చి కాపాడుదురు. యొర్దాను తూర్పువైపున మూడు, పడమటివైపున మూడు అందరికి అందుబాటులో నుండునట్లు ఆరు పురములు ప్రత్యేకించబడినవి. 21వ అధ్యాయములో లేవీయులు నివసించుటకు 48 పురములు 12 గోత్రముల వారి స్వాస్థ్యము నుండి ప్రత్యేకించి ఇవ్వబడెను. లేవీయులకు యెహోవాయే స్వాస్థ్యము కనుక వారికి ఏస్వాస్థ్యము ఇవ్వబడలేదు. యెహోవాకు అర్పించబడు హోమములే వారికి స్వాస్థ్యము 13:14, 33వ. కనుక స్వాస్థ్యము లేని లేవీయులు నివసించుటకు ఈ పురములు ఇవ్వబడినవి. 22వ అధ్యాయములో యొర్దాను తూర్పుదరిని ఉన్న రూబేను, గాదు, మనష్షే అర్ధగోత్రము వారి ($2^1/_2$ గోత్రముల) ప్రత్యేకత కలదు. 23-24 అధ్యాయములలో $9^1/_2$ గోత్రముల ప్రజలు చేయవలసిన సేవ కొరకైన ప్రత్యేకత, యెహోషువ కుటుంబ సేవకొరకైన ప్రత్యేకత (24:15) కలదు. పై సంగతులన్నియు దాదాపు 30/25 సం॥ కాలములో అనగా క్రీ.పూ. 1400-1370 /1375 వరకు జరిగినవి. యెహోషువ 110 ఏండ్ల వయసు కలవాడై మరణించాడు. అహరోను కుమారుడైన ఎలియాజరు 24:33లో మృతి పొంది పాతిపెట్టబడెను. యెహోషువ గ్రంథమును జయముల గ్రంథముగా తలంతురు. కాని (1) 13:13లో గెషూరీయుల దేశమును, మాయకాతీయుల దేశమును పట్టుకొనలేదు. (2) 15:63లో యెరూషలేములోని యెబూసీయులను తోలివేయలేదని ఉన్నది. (3) 16:10 గెజెరులోని కనానీయులను స్వాధీనపరచుకొనలేదు. (4) 17:12, 13వలో మనష్షీయులు స్వాధీన పరచుకొనని కనానీయుల వివరములు కలవు. (5) న్యాయాధిపతులు 1:21, 27-36వ చనములలో వారి అపజయములను చదవండి. విశ్వాసులు తమ జీవితములో అపజయములు లేకుండునట్లు చూచుకొనవలెను.

# యెహోషువ గ్రంథవిభజన

గ్రంథకర్త : యెహోషువ కాలము: క్రీ.పూ. 1400-1375/1370

అధ్యాయముల విభజన 5+7+7+5=24 అధ్యాయములు

**1) 1-5 అధ్యా పాలస్తీనా ప్రవేశము**

1 అధ్యా పాలస్తీనా ప్రవేశమునకు యెహోషువ మరియు ప్రజల సిద్ధపాటు (11.వ)
2 అధ్యా దేశమును వేగుచూచుట (1వ)
3 అధ్యా ప్రయాణ ప్రారంభము యొర్దాను నడుమ యాజకులు నిలువబడుగా ప్రజలు యొర్దాను దాటుట. (17.వ)
4 అధ్యా యాజకులు యొర్దానునదిని దాటుట (22వ) - యొర్దాను తిరిగి గట్ల మీద పారుట (18వ)
5 అధ్యా పాలస్తీనాలోని గిల్గాలు పట్టణములో ప్రవేశించుట.(9వ)

**2) 6-12 అధ్యా పాలస్తీనాను పట్టుకొనుట (3-2-10)**

**ఎ. 6-8 అధ్యా. మధ్య దేశమును పట్టుకొనుట**

6 అధ్యా యెరికో పట్టణమును పట్టుకొనుట (20వ)
7 అధ్యా హాయిలో ఓడిపోవుట - పాపముచే పట్టబడుట (13వ)
8 అధ్యా హాయి, బేతేలు పట్టణములను పట్టుకొనుట (21వ)

**బి. 9-10 అధ్యా. దక్షిణదేశమును పట్టుకొనుట**

9 అధ్యా మోసపోయి గిబియోనీయులతో సంధి చేసుకొనుట(14,15వ)
10 అధ్యా దక్షణదేశములను పట్టుకొనుట (42వ)

**సి. 11 అధ్యా ఉత్తరదేశములను పట్టుకొనుట (23వ)**

12 అధ్యా పట్టబడిన 31 పట్టణముల / రాజ్యాముల వివరములు (24వ)

**3) 13-19 అధ్యా పాలస్తీనాను పంచుకొనుట**

13 అధ్యా యొర్దాను తూర్పుదరిని రూబేను, గాదు, మనష్షే అర్ధ గోత్రములకు స్వాస్థ్యము పంచుట (8వ)
14 అధ్యా కాలేబుకు స్వాస్థ్యము పంచుట (13వ)
15 అధ్యా యూదా గోత్రీకులకు స్వాస్థ్యములు పంచుట.(20వ)
16 అధ్యా ఎఫ్రాయిూము గోత్రీకులకుస్వాస్థ్యము పంచుట (5వ)
17 అధ్యా మనష్షే అర్ధ గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (1వ)
18 అధ్యా బెన్యామీను గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట (11వ)
19 అధ్యా మిగిలిన ఆరు గోత్రీకులకు స్వాస్థ్యము పంచుట-ఇశ్రాయేలీయులు యెహోషువకు స్వాస్థ్య మిచ్చుట.(49వ)

## 4) 20-24 అధ్యా పాలస్తీనాలోని ప్రత్యేకతలు.

20 అధ్యా ఆశ్రయపురములను ప్రత్యేకించుట (9వ) (సంఖ్యా 35:10-34) (ద్వితీ 19:1-13)
21 అధ్యా లేవీయులకు 48 పురములను ప్రత్యేకించుట (41వ)(సంఖ్యా35, ద్వితీ 18)
22 అధ్యా యొర్దానుకు తూర్పువైపున నున్న $2^1/_2$ గోత్రీకుల ప్రత్యేకత (29వ)
23 అధ్యా యొర్దానుకు పడమరవైపునున్న $9^1/_2$ గోత్రీకుల ప్రత్యేకత (6-11వ)
24 అధ్యా యెహోషువ ప్రత్యేకత.(15వ) - ప్రజల ప్రత్యేకత (24వ)

## యెహోషువ

1 అధ్యా 9+9=3+3+3+3+3+3=18వ

**అంశము : ప్రయాణమునకు యెహోషువ మరియు ప్రజల సిద్ధపాటు.**

ఎ) 1-9వ. నాయకుడైన యెహోషువ సిద్ధపాటు.

1-3వ. పాలస్తీనా సరిహద్దులు - దేవుని ఆజ్ఞ., 4-6వ. దేవుని వాగ్దానము.

7-9వ ధర్మశాస్త్ర ప్రాముఖ్యత - దేవునితోడు.

బి. 10-18వ. ప్రజల సిద్ధపాటు

10-12వ. ప్రయాణమునకు ఆహారమును సిద్ధపరచుకొనుటను గూర్చిన హెచ్చరిక.

13-15వ. ప్రయాణ విధమును గూర్చిన దేవుని హెచ్చరిక. 16-18వ ప్రజల విధేయత.

2 అధ్యా. 7+7+7+3=24వ

**అంశము : ప్రవేశమునకై దేశమును (యెరికోను) వేగుచూచుట.**

1-7వ. వేశ్యయగు రాహాబు వేగులవారిని చేర్చుకొనుట.

8-14వ. వేశ్యయగు రాహాబు తనకుటుంబమును రక్షింపుడని వేడుకొనుట.

15-21 వేశ్యయగు రాహాబు వేగుల వారిచ్చిన ఎఱ్ఱని దారమును కిటికీకి కట్టుట.

22-24వ. వేగులవారు యెహోషువకు వర్తమానము తెచ్చుట.

3 అధ్యా 6+5+6=17వ.

**అంశము : ప్రయాణ ప్రారంభము - యాజకులు యొర్దాను నడుమనిలువగ ప్రజలు దాటుట.**

1-6వ. యాజకులు మందసమును ఎత్తుకొని ప్రజలతో కలిసి నడిచివెళ్ళుట.

7-11వ. దేవుడు తోడుగానున్నానని యెహోషువతో సెలవిచ్చుట:

12-17వ. రాశిగా నిలిచిన యొర్దానునది - ప్రజలు నది దాటుట.

4 అధ్యా 5+5+4+5+5= 24వ
**అంశము :- యాజకులు యొర్దాను నది దాటుట - నది నీరు గట్ల మీద పారుట- ప్రయాణ ముగింపు**
1-5వ యొర్దాను నీళ్ళు ఏకరాశిగా నిలిచిన జ్ఞాపకార్థములను తీసుకొనిరమ్మని యెహోవా సెలవిచ్చుట.
6-10వ. యొర్దాను నది నుండి జ్ఞాపకార్థములగు రాళ్ళను ఇశ్రాయేలీయులు తీసుకొని వచ్చుట.
11-14వ. ఇశ్రాయేలీయుల మధ్య గొప్పచేయబడిన యెహోషువ.
15-19వ యాజకులు యొర్దాను నది నుండి బయటికి రాగానే ఎప్పటివలె గట్లమీద పారిన యొర్దాను.
20-24వ. సాక్ష్యార్థమైన రాళ్ళను గూర్చి రాబోవు సంతతికి సాక్ష్యమివ్వవలెనన్న హెచ్చరిక.
5 అధ్యా 3+3+3+3+3= 15వ
**అంశము :- పాలస్తీనాలోని గిల్గాలులో ప్రవేశించుట.**
1-3వ. ఇశ్రాయేలీయులందరు సున్నితిగిరిలో సున్నతిపొందుట.
4-6వ, 7-9వ. సున్నతి యొక్క అవసరత.
10-12వ గిల్గాలులో దిగుట - పాలస్తీనాలో ప్రవేశించుట.
13-15వ దేవదూత, యెహోషువల సంభాషణ.
6 అధ్యా 11+8+8 = 27వ
**అంశము :- యెరికో పట్టణమును పట్టుకొనుట**
1-11వ. పట్టణము చుట్టు నడువ వలసిన విధము.
12-19వ పట్టణమును పట్టుకొనవలసిన పద్ధతి., 20-27వ. పట్టణమును పట్టుకొనుట.
7 అధ్యా 5+5+5+5+6= 26వ
**అంశము :- హాయిని పట్టుకొనబోయి పాపముచే పట్టబడుట.**
1-5వ. ఆకాను పాపమును బట్టి, దేవుని సెలవు లేక హాయి మీదికిపోయి నందున ఇశ్రాయేలీయుల ఓటమి .
6-10వ. యెహోషువ చేసిన ప్రార్థన.
11-15వ. పాపము నిర్మూలించు వరకు జయముండదని యెహోషువకు దేవుని జవాబు.
16-20వ. పాపముచే ఆకాను పట్టబడుట.
21-26వ శపితమైనది తీసివేయబడుట - దేవుడు కోపోద్రేకమును విడుచుట.
8 అధ్యా 9+8+6+6+6=35వ
**అంశము :- హాయి, బేతేలు పట్టణములను పట్టుకొనుట.**
1-9వ. పట్టణమును పట్టుకొను పద్ధతి-యెహోషువ పరాక్రమ శూరులను ఏర్పరచుట.
10-17వ. దేవుడు సెలవిచ్చినట్లు యుద్ధము చేయుట.
18-23వ. పట్టణము పట్టబడుట - హాయిని తగులబెట్టుట.
24-29వ. దోపుడు సొమ్ము పట్టుకొనుట.
30-35వ. బలిపీఠమును కట్టుట - సమర్పణ.

**అంశము :- దేవుని సెలవు లేకయే గిబియోనీయులతో సంధి (1-16వ) - గిబియోనీయులను దేశములో ఉండనిచ్చుట (17-27వ).**

1-5వ. గిబియోనీయులు కపటముతో రాయబారము చేసి, సంధికుదుర్చు కొనుటకు యెహోషువ యొద్దకువచ్చుట.

6-10వ. యెహోషువాతో గిబియోనీయుల సంభాషణ.

11-16వ. యెహోవా సెలవు లేకయే గిబియోనీయులతో సంధి చేసికొనుట.

17-22వ. గిబియోనీయుల కపటమును ఇశ్రాయేలీయులు గుర్తించుట.

23-27వ. గిబియోనీయులు దేశములో సమాజమునకు పనివారలుగా నుండుట.

10 అధ్యా 11+4+12+12+4=43వ

**అంశము : దక్షిణ దేశములను పట్టుకొనుట. (40వ)**

1-11వ. కనాను దక్షిణ ప్రాంతమందలి ఐదుగురు రాజులగు 1. యెరూషలేము రాజు 2. హెబ్రోను రాజు 3. యర్మూతు రాజు 4. లాకీషురాజు 5. ఎగ్లోను రాజులతో యుద్ధము. (23వ)

12-15వ యెహోషువ ప్రార్థన ద్వారా ఇంచుమించు ఒకనాడు నిలిచిన సూర్యచంద్రులు.

16-27వ. ఐదుగురు రాజులను కొట్టి చంపి ఉరితీయుట.

28-39వ. ఏడు దేశములను పట్టకొనుట. 1.మక్కెదా (28వ) 2.లిబ్నా (30వ) 3.లాకీషు (32వ) 4. గెజెరు (33వ) 5. ఎగ్లోను (35వ) 6. హెబ్రోను (37వ) 7.దెబీరు (38వ)

40-43వ. దక్షిణ దేశములను పట్టుకొనిన విధము.

11 అధ్యా 9+6+8 = 23వ

**అంశము :- ఉత్తర దేశములను పట్టుకొనుట. (2వ)**

1-9వ. ఉత్తర దేశములను దేవుడు అప్పగించుట.

10-15వ దేవుడు మోషే ద్వారా ఇచ్చిన ఆజ్ఞను సంపూర్తిగా నెరవేర్చుట.

16-23వ. ఉత్తర దేశమును సంపూర్తిగా జయించుట.

12 అధ్యా 6+9+9=24వ

**అంశము : పట్టబడిన పట్టణముల వివరము.**

1-6వ యొర్దాను తూర్పున పట్టబడిన రాజ్యములు.

7-15వ. జయించిన దక్షిణ రాజ్యములు. 16-24వ. జయించిన ఉత్తర రాజ్యములు
1) మధ్య ప్రాంతరాజ్యములు-యెరికో, హాయి, బేతేలు.

దక్షిణ రాజ్యములు 1. యెరూషలేము 2. హెబ్రోను 3. యర్మూతు 4. లాకీషు, 5. ఎగ్లోను, 6.గెజెరు 7.దెబీరు 8.గెదెరు. 9. హోర్మా 10. అరాదు, 11. లిబ్నా, 12. అదుల్లాము, 13. మక్కేదా.

ఉత్తర రాజ్యములు. 1.తప్పూయా 2.హెపెరు 3.ఆఫెకు, 4.లాష్షారోను, 5. మాదోను 6. హాసోరు 7. షిమ్రోన్మెరోను, 8. అక్షాపు. 9.తానాకు, 10.మెగిద్దో, 11.కెదేషు, 12. కర్మెలు, 13. యెక్నెయాము, 14. దోరు, 15.గిల్గాలు, 16. తిర్సా.

13 అధ్యా 7+7+9+5+5=33వ

**అంశము : యొర్దాను తూర్పున స్వాస్థ్యముగా రూబేను, గాదు, మనష్షే అర్ధ గోత్రములకు పంచి పెట్టుట.**

1-7వ. స్వాస్థ్యమును పంచిపెట్టుటను గూర్చిన ఆజ్ఞ.

8-14వ. పట్టబడిన పురములు - ***పట్టబడని పురములు.***

15-23వ. రూబేను గోత్రమునకు స్వాస్థ్యమైన పట్టణములు.

24-28వ. గాదు గోత్రమునకు స్వాస్థ్యమైన పట్టణములు.

29-33వ. మనష్షే అర్ధ గోత్రమునకు స్వాస్థ్యమైన పట్టణములు

14 అధ్యా. 5+5+5=15వ

**అంశము :- కాలేబుకు స్వాస్థ్యమును పంచిపెట్టుట.**

1-5వ. గోత్రముల వారిగా స్వాస్థ్యమిచ్చిన వివరములు. 6-10వ కాలేబు యొక్క స్థితి

11-15వ. కాలేబు కివ్వబడిన స్వాస్థ్య వివరములు

15 అధ్యా 12+7+41+3=63వ

**అంశము : యూదవంశమునకు స్వాస్థ్యము పంచి పెట్టుట**

1-12వ. యూదా గోత్రస్వాస్థ్యపు సరిహద్దులు.

13-19వ. కాలేబు - ఒత్నీయేలు స్వాస్థ్యములు స్వాధీన పరచుకొనుట.

20-60వ. మిగిలిన యూదా వారి స్వాస్థ్యమైన పట్టణములు.

61-63వ యూదావారు పట్టుకొనిన యెరూషలేము ప్రాంతము - యూదావారు ***పట్టుకొనని*** యెబూసీయులు నివసించు యెరూషలేము పట్టణ ప్రాంతము (దావీదుకోట)

16 అధ్యా 4+5+1 = 10వ.

**అంశము :- ఎఫ్రాయిము గోత్రముకు స్వాస్థ్యము పంచిపెట్టుట.**

1-4 మనష్షే ఎఫ్రాయిము గోత్రముల స్వాస్థ్యపు సరిహద్దులు.

5-9వ. ఎఫ్రాయిము గోత్ర స్వాస్థ్యము.

10వ. ఎఫ్రాయిము గోత్రము ***స్వాధీనపరచుకొనని దేశములు***

17 అధ్యా 2+2+6+8= 18వ

**అంశము :- మనష్షే అర్ధ గోత్రమునకు స్వాస్థ్యము పంచిపెట్టుట**

1-2వ. మనష్షీయుల మగ సంతానమునకు స్వాస్థ్యము.

3-4వ. మనష్షీయుల ఆడ సంతానమునకు స్వాస్థ్యము.

5-10వ. మనష్షీయుల స్వస్థ్యముల సరిహద్దులు.

11-18వ. మనష్షీయులు **స్వాధీన పరచుకొననిపురములు.**

18 అధ్యా 7+4+9+8= 28వ

**అంశము :- బెన్యామీను గోత్రమునకు స్వాస్థ్యము పంచిపెట్టుట.**

1-7వ యెహోషువ మిగిలిన ఏడు గోత్రముల వారిని దేశసంచారము చేసి వివరములు తెచ్చుటకై పంపుట.

8-11వ. ఏడు గోత్రముల వారు తెచ్చిన దేశ వివరములు-బెన్యామీనునకు స్వాస్థ్యము.

12-20వ. బెన్యామీను స్వాస్థ్యపు సరిహద్దులు.

21-28వ. బెన్యామీనీయుల స్వాస్థ్య పట్టణముల వివరము.

19 అధ్యా 9+7+7+8+8+9+3=51వ

**అంశము :- మిగిలిన ఆరు గోత్రములకు స్వాస్థ్యము పంచిపెట్టుట.**

1-9వ. షిమ్యోను గోత్రమునకు స్వాస్థ్యమును పంచిపెట్టుట.

10-16వ. జెబూలూను గోత్రమునకు స్వాస్థ్యమును పంచిపెట్టుట.

17-23వ. ఇశ్శాఖారు గోత్రమునకు స్వాస్థ్యము పంచిపెట్టుట.

24-31వ. ఆషేరు గోత్రమును స్వాస్థ్యము పంచిపెట్టుట.

32-39వ. నఫ్తాలి గోత్రమునకు స్వాస్థ్యము పంచిపెట్టుట.

40-48వ. దాను గోత్రమునకు స్వాస్థ్యమును పంచిపెట్టుట.

49-51వ. యెహోషువకు స్వాస్థ్యము - పంచిపెట్టుట ముగింపు.

20 అధ్యా 3+3+3=9వ

**అంశము :- ఆశ్రయపురములను ప్రత్యేకించుట**

1-3వ. ఆశ్రయపురములను ఏర్పరచుకొనుట.

4-6వ. ఆశ్రయపురముల విషయమై ఇశ్రాయేలీయుల బాధ్యత.

7-9వ పురముల వివరము.

21 అధ్యా 3+2+3+4+7+7+7+7+4=44వ

**అంశము :- లేవీయులకు 48పురములు ప్రత్యేకించుట.**

1-3వ. పీఠిక., 4-5వ. కహాతీయుల కివ్వబడిన పురములు.

6-8వ. గెర్షోనీయులకు, మెరారీయులకివ్వబడినపురముల స్వాస్థ్యము.

9-12వ. అహరోను వంశీయుల కివ్వబడిన పురములు.

13-19వ. అహరోను వంశీకుల కివ్వబడిన పదమూడు పట్టణ వివరములు.

20-26వ. కహాతీయల కివ్వబడిన పట్టణ వివరములు.

27-33వ. గెర్షోనీయుల కివ్వబడిన పట్టణ వివరములు.

34-40వ. మెరారీయుల కివ్వబడినపట్టణ వివరములు.

41-44వ లేవీయుల కివ్వబడిన పట్టణముల మొత్తము.

22 అధ్యా 8+12+9+5 = 34వ.

**అంశము :- యొర్దానునకు తూర్పుననున్న $2^1/_2$ గోత్రముల ప్రత్యేకత**

1-8వ. $2^1/_2$ గోత్రముల వారిని హెచ్చరించి దీవించి ఆశీర్వాదముతో పంపుట.

9-20వ. సాక్షార్థమైన బలిపీఠము. 21-29వ. $2^1/_2$ గోత్రముల ప్రత్యేకత.

30-34 ప్రత్యేకత విషయమైన నాయకుల సంతోషము.

23 అధ్యాయము 5+6+5 = 16వ

**అంశము : యొర్దానునకు పడమరనున్న $9^1/_2$ గోత్రముల వారి ప్రత్యేకత**

1-5వ. పీఠిక - దేవుడైన యెహోవా దేశమును స్వాధీన పరచిన విధము.

6-11వ. దేవుడైన యెహోవాను ప్రత్యేకముగా హత్తుకొని యుండవలెనన్న హెచ్చరిక.

12-16వ. వెనుకకు తొలగిన కలుగు నష్టము.

24 అధ్యాయము 6+6+6+6+6+3 = 33వ

**అంశము :- ముగింపులో యెహోషువ ప్రత్యేకత - ప్రజల ప్రత్యేకత.**

1-6వ. ఎర్రసముద్రము చేరు వరకు ఇశ్రాయేలీయుల చరిత్ర

7-12వ. ఎర్రసముద్రము నుండి కనాను చేరు వరకు ఇశ్రాయేలీయుల చరిత్ర.

13-18వ. యెహోషువ ప్రత్యేకత (13-15వ) ఇశ్రాయేలు ప్రజల ప్రత్యేకత (16-18వ)

19-24వ. ప్రజల ప్రత్యేకత వివరము.

25-30వ. ప్రజల ప్రత్యేకత వివరము, సాక్ష్యము - యెహోషువ మరణము.

31-33వ. ఎలియాజరు మరణము - ముగింపు.

-------------

# న్యాయాధిపతుల గ్రంథ పరిచయము

యెహోషువ మరణించిన తరువాత యెహోషువ దినములను చూడని ప్రజలు దోషులై విగ్రహములను పూజించగా దేవుడు వారిని శత్రువుల చేతి కప్పగించాడు. వారు దేవునికి మొరపెట్టగా ఒత్నీయేలును రక్షకుడుగాను, న్యాయాధిపతి గాను ఇచ్చాడు. ఇశ్రాయేలీయులు మరల మరల దోషులు కాగా శత్రువుల చేతికప్పగించి మొరపెట్టునపుడు మరల న్యాయాధితుల ద్వారా విడిపించువాడు. ***1-3 అధ్యాయములలో ఇశ్రాయేలీయులు దోషులగుట*** కలదు. 3-16 అధ్యాయములలో ***13 మంది న్యాయాధిపతుల ద్వారా కాపాడుట*** కలదు. 17-21 అధ్యాయములలో ***రాజు లేని దినములని*** ప్రతి వాడు తన యిష్టానుసారముగా ప్రవర్తించిరని చెప్పబడినది. 17-18 అధ్యాయుములలో **దానీయుల విగ్రహారాధన** 19-21 అద్యాయములలో **బెన్యామీనీయుల వ్యభిచార వివరములు** కలవు. పైన చెప్పబడిన విగ్రహారాధన / వ్యభిచారము ఇశ్రాయేలీయుల భక్తి హీనతను సూచించును. న్యాయాధిపతులందరు వేరు వేరు కాలములో నున్న వారు కారు. వేరు వేరు స్థలములలో కొందరు సమకాలికులుగా నుండిరి. న్యాయాధిపతుల పట్టికలోను గ్రంథ విభజనలో వివరములు కలవు. 13 మంది న్యాయాధిపతులతో కూడా సమూయేలు మొదటి గ్రంథముందున్న ఏలీ, సమూయేలులను ఆయన వారికి న్యాయాధిపతులనుగా దయచేసెనని అపోస్తలుల కార్యములు 13:20వ వచన మందున్నది. సమూయేలు న్యాయాధిపతులు ఏలిన కాలములోనే రూతు గ్రంథ చరిత్ర కూడా జరిగినది. యెహోషువ గ్రంథమును జయముల గ్రంథముగాను న్యాయాధిపతుల గ్రంథమును అపజయముల గ్రంథము గాను తలంతురు. న్యాయాధిపతుల గ్రంథములో క్రీ.పూ. 1370 -1060 వరకు సుమారు 310 సం॥ల చరిత్ర కలదు.

# న్యాయాధిపతుల పట్టిక

| వరస నెం. | న్యాయాధిపతుల గ్రంథం రెఫరెన్సు | శత్రువు | దాస్యపు కాలము క్రీ.పూ. | రక్షకుడు | విశ్రాంతి కాలము క్రీ.పూ. | మొత్తము |
|---|---|---|---|---|---|---|
| 1. | 3:7-11వ | మెసపతోమియ | 1370-1363=8సం॥ | ఒత్నీయేలు-1 | 1363-1324 = 40సం | 47సం॥ |
| 2. | 3:12-31వ | మోయాబు | 1324-1307=18సం॥ | ఏహూదు-2 | 1307-1228 = 80సం॥ | 97సం॥ |
| | | | | షమ్గరు - 3 | | |
| 3. | 4:1-5:31వ | కనానీయులు | 1257-1238=20సం॥ | దెబోరా - 4<br>బారాకు - 5 | 1238-1199 = 40సం॥ | 59 సం॥ |
| 4. | 6:1-8:32వ | మిద్యానీయులు | 1199-1193 = 7సం॥ | గిద్యోను - 6 | 1193 - 1154 = 40సం॥ | 46సం॥ |
| | | | | [illegible] | | |
| 5. | 8:33-10:5వ | అబీమేలెకు | 1154-1152 = 3సం॥ | తోలా - 7 | 1152 - 1108 = 45సం॥ | 47సం॥ |
| | | | | యాయీరు - 8 | | |
| 6. | 10:11-12:15వ | అమ్మోనీయులు | 1108-1091 = 18సం॥ | యెఫ్తా - 9 | 1091 - 1061 = 31సం॥ | 48 సం॥ |
| | | | | ఇబ్సాను - 10 | | |
| | | | | ఏలోను - 11 | | |
| | | | | అబ్దోను - 12 | | |
| 7. | 12:15-16:31 | ఫిలిష్తీయ | 1119-1080 = 40సం॥ | సమ్సోను - 13 | 1080-1061 = 20సం॥ | 59 సం॥ |
| | | | | ఏలీ - 14 | 1100-1060 = 40సం॥? | 403 సం॥ |
| | | | | సమూయేలు-15 | ? -1020? | |

గమనిక : న్యాయాధిపతుల గ్రంథమందు సమ్సోను వరకు 1370 నుండి 1060 వరకు 310 సం॥లు అగును. న్యాయాధిపతులు వేరు వేరు స్థలములో ఒకే కాలమందు వున్నందున వారి మొత్తము కాలము 403సం॥లు కాక 310 సం॥లు అని గమనించాలి. సమూయేలు గ్రంథమందున్న ఏలీ కూడా బహుశ ఈ కాలమునకు చెందినవాడే. ఏలీ, సమూయేలులు న్యాయాధిపతులని అపో 13:20లో చెప్పబడినది.

# న్యాయాధిపతుల గ్రంథ విభజన

గ్రంథకర్త :- సమూయేలు?          కాలము : క్రీ.పూ. 1370 - 1060.

అధ్యాయముల విభజన :- 3+13+2+3=21 అధ్యా.

**1) 1-3:7వ ఇశ్రాయేలీయులు దోషులగుట.**

1 అధ్యా. ఇశ్రాయేలీయుల అసంపూర్ణ జయము.

2 అధ్యా. ఇశ్రాయేలీయుల అవిధేయత, 3 అధ్యా. 1-7వ. ఇశ్రాయేలీయుల దోషము.

**2) 3:8-16 అధ్యా 13 మంది న్యాయాధిపతులు**

3 అధ్యా. 1) ఒత్నీయేలు, 2) ఏహూదు, 3) షమ్గరు అను ముగ్గురు న్యాయాధిపతులు

4 అధ్యా. నాల్గవ న్యాయాధిపతిని దెబోరా – ఐదవ వాడగు బారాకు.

5 అధ్యా. దెబోరా, బారాకుల విజయ కీర్తన - దేశములో నెమ్మది

6-8 అధ్యా. ఆరవ న్యాయాధిపతి గిద్యోను

6 అధ్యా. గిద్యోనును దేవుడు పిలుచుట – సిద్ధపరచుట.

7 అధ్యా. గిద్యోను మిద్యాను వారిని జయించుట

8 అధ్యా గిద్యోను మిద్యానీయులను సంహరించుట

9 అధ్యా. [illegible] ఏలికయగు అబీమెలెకు

10 అధ్యా ఏడవ న్యాయాధిపతియైన తోలా – ఎనిమిదవ న్యాయాధిపతి యైన యాయీరు.

11 అధ్యా. తొమ్మిదవ న్యాయాధిపతి యైన యెప్తా.

12 అధ్యా. పదియవ న్యాయాధిపతి యైన ఇబ్సాను - పదకొండవ న్యాయాధిపతి యైన ఏలోను - పంద్రెండవ న్యాయాధిపతి యైన అబ్దోను.

**13-16 అధ్యా. 13వ న్యాయాధిపతియైన సమ్సోను.**

13 అధ్యా. సమ్సోను జననము - దేవుని ఆత్మ చేత రేపబడుట.

14 అధ్యా. ఫిలిష్తీయురాలితో వివాహము - విడుదల.

15 అధ్యా. సమ్సోను ఫిలిష్తీయులను సంహరించుట.

16 అధ్యా. సమ్సోను కామము - కన్నులు కోల్పోవుట - కడపటి విజయము.

**3) 17-21 అధ్యా రాజ లేని దినములు**

**17-18 అధ్యా. దానీయుల విగ్రహారాధన.**

17 అధ్యా. చెక్కబడిన పోత విగ్రహము.

18 అధ్యా. స్వాస్థ్యము పొందిన దానీయులు - విగ్రహారాధన.

**19-21 అధ్యా. బెన్యామీనీయుల వ్యభిచారము.**

19 అధ్యా. గిబియాలో బెన్యామీనీయుల పాపము

20 అధ్యా. ఇశ్రాయేలీయులకు బెన్యామీనీయులకు జరిగిన యుద్ధము

21 అధ్యా. బెన్యామీనీయులకు భార్యలను సమకూర్చుట.

# న్యాయాధిపతుల గ్రంథము

1వ అధ్యాయము 7+8+6+7+8 = 36వ

**అంశము :- ఇశ్రాయేలీయుల అసంపూర్ణ జయము**

1-7వ. యెహోవా సెలవుతో యూదా, షిమ్యోను గోత్రీకులు కనానీయులను, పెరిజ్జీయులను జయించుట. 8-15వ. ఒత్నీయేలు జయము - సేవకొరకు పొలమును కోరుట. 16-21వ. యూదావారు స్వాధీన పరచుకొనిన ప్రదేశములు - స్వాధీనపరచుకొనని ప్రదేశములు. 22-28వ. యోసేపు ఇంటి వారి జయములు - అపజయములు. 29-36వ. ఎఫ్రాయిమీయులు, జెబూలూనీయులు, ఆషేరీయులు, నఫ్తాలీయులు, దానీయులు స్వాధీన పరచుకొనని కనానీయుల, అమోరీయుల ప్రదేశములు.

2వ అధ్యాయము 5+5+5+8=23వ

**అంశము :- ఇశ్రాయేలీయుల అవిధేయత**

1-5వ. ఇశ్రాయేలీయుల అపజయమును బట్టి దేవుని సెలవు.
6-10వ. యెహోషువ జీవించిన కాలము.
11-15వ. యెహోషువను ఎరుగనివారి తరము.
16-23వ. న్యాయాధిపతుల కాలమునకు ముందున్న వారి పరిస్థితి.

3వ అధ్యాయము 7+4+9+9+1=30వ

**అంశము :- దోషులైన ఇశ్రాయేలీయులు - ముగ్గురు న్యాయాధిపతుల ద్వారా నెమ్మది.**

1-7వ. దోషులైన ఇశ్రాయేలీయులు.
8-11వ. శత్రువైన అరామ్నహరాయిము ద్వారాశ్రమలు - మొదటి న్యాయాధిపతి ఒత్నీయేలు ద్వారా దేవుడిచ్చిన నెమ్మది.
12-20వ. మోయాబీయుల ద్వారా శ్రమలు - రెండవ న్యాయాధిపతిగా ఏహూదును దేవుడు నియమించుట.
21-29వ. ఏహూదు ద్వారా ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన నెమ్మది.
30వ. మూడవ న్యాయాధిపతియైన షమ్గరు ద్వారా రక్షణ.

4వ అధ్యాయము 3+21=24వ.

**అంశము :- నాల్గవ న్యాయాధిపతిని దెబోరా**

1-3వ ఇశ్రాయేలీయులు దోషమును బట్టి కనానీయుల కప్పగింపబడుట
4-24వ. యెహోవాకు మొరపెట్టుట, నాలుగవ న్యాయాధిపతినియైన దెబోరా, బారాకుల ద్వారా ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన విజయము.

5వ అధ్యాయము 8+8+7+8=31వ.

**అంశము :- దెబోరా, బారాకుల విజయకీర్తన - ఇశ్రాయేలు దేశములో నెమ్మది.**

1-8వ. దుస్థితిలోనున్న ఇశ్రాయేలీయులకు దేవుడు చేసిన సహాయమును బట్టి స్తుతి.
9-16వ 17-26వ. యుద్ధము చేయుటకు దేవుడు సిద్ధపరచుట.
24-31వ. శత్రువుల సైన్యాధిపతియైన సీసెరా మరణము - ఇశ్రాయేలీయులకు నెమ్మది.

6వ అధ్యాయము 6+4+7+7+8+8=40వ

**అంశము :- ఐదవ న్యాయాధిపతియైన గిద్యోనుమ దేవుడు పిలుచుట సిద్ధపరచుట**

1-6వ. దోషులైన ఇశ్రాయేలీయులను దేవుడు శత్రువులైన మిద్యానీయుల కప్పగించుట.

7-10వ. ఇశ్రాయేలీయులకు దేవుని హెచ్చరిక.

11-17వ. ఐదవ న్యాయాధిపతియైన గిద్యోనును దేవుడు పిలుచుట.

18-24వ. గిద్యోనును సూచన ద్వారా దేవుడు సిద్ధపరచుట.

25-32వ. గిద్యోను బయలు దేవత యొక్క బలిపీఠము పడగొట్టి దేవునికి బలిపీఠము కట్టి బలి అర్పించుట.

33-40వ. దేవుని ఆత్మ చేతనింపబడిన గిద్యోను - గిద్యోనుకు దేవుడిచ్చిన రెండు సూచనలు.

7వ అధ్యాయము 7+7+6+5=25వ

**అంశము :- గిద్యోను ద్వారా మిద్యాను వారిపై జయము.**

1-7వ. పరీక్షించబడిన గిద్యోను, ఇశ్రాయేలీయులు.

8-14వ. బలపడిన గిద్యోను, ఇశ్రాయేలీయులు.

15-20వ. విశ్వాసముతో యుద్ధము చేయుట. 21-25వ. యుద్ధమందు జయము.

8వ అధ్యాయము 3+3+3+3+3+3+3+7+7=35వ

**అంశము :- మిద్యాను వారిని గిద్యోను సంహరించుట.**

1-3వ. ఎఫ్రాయిామీయులతో గిద్యోను సమాధానముగా మాటలాడుట.

4-6వ. మిద్యాను వారిని గిద్యోను తరుమునపుడు సహకరించని సుక్కోతు అధిపతులు.

7-9వ. సహకరించని పెనూయేలు ప్రజలు.

10-12వ. గిద్యోను మిద్యాను వారిని హతము చేయుట.

13-15వ, 16-18వ సుక్కోతు, పెనూయేలు వారికి గిద్యోను బుద్ధి చెప్పుట.

19-21వ. గిద్యోను, మిద్యాను రాజులను చంపుట.

22-28వ యెహోవా ఏలికగానుండవలెనని కోరిన గిద్యోను - గిద్యోను చేయించిన ఏఫోదుతో వ్యభిచరించిన ఇశ్రాయేలీయులు.

29-35వ. గిద్యోను కుటుంబము, మరణము - మరలదోషులైన ఇశ్రాయేలీయులు.

9వ అధ్యాయము 6+15+12+12+12=57వ.

**అంశము :- ఏలికయగు, [illegible] అబీమెలెకు-అబీమెలెకు మరణము**

1-6వ. అబీమెలెకు రాజుగా నియమించబడుట.

7-21వ. షెకెము వారికి రాజును గూర్చి యోతాము చేసిన ఉపదేశము.

22-33వ షెకెము యజమానులు అబీమెలెకుకు వ్యతిరేకులగుట.

34-45వ షెకెము వారిపై యుద్ధములో జయము పొందిన అబీమెలెకు.

46-57వ అబీమెలెకు, తేబేసు, పట్టణములో యుద్ధమందు చనిపోవుట.

10వ అధ్యాయము 2+3+4+5+4=18వ

**అంశము :- ఏడవ న్యాయాధిపతియైన తోలా ఎనిమిదవ న్యాయాధిపతియైన యాయీరు.**

1-2వ. ఏడవ న్యాయాధిపతియైన తోలా.

3-5వ. ఎనిమిదవ న్యాయాధిపతియైన యాయీరు.

6-9వ. దోషమును బట్టి ఇశ్రాయేలీయులకు కలిగిన శ్రమ

10-14వ. ఇశ్రాయేలీయులు యెహోవాకు మొరపెట్టుట.

15-18వ. దేవుని ఆత్మ ఇశ్రాయేలీయుల క్షేమముకై వారి పెద్దలకు ఆలోచన కలిగించుట.

11వ అధ్యాయము 11+17+5+7=40వ

**అంశము :- తొమ్మిదవ న్యాయాధిపతియైన యెఫ్తా అమ్మోనీయులపై జయమును పొందుట.**

1-11వ. యెఫ్తా న్యాయాధిపతిగా నియమించబడుట.

12-28వ. యెఫ్తా సమాధానముకై చెప్పినమాటలను అమ్మోనీయుల రాజు అంగీకరించకుండట.

29-33వ. యెఫ్తా యెహోవాకు మ్రొక్కుబడిచేయుట–అమ్మోనీయులపై దేవుడు జయమిచ్చుట.

34-40వ. దేవునికి మ్రొక్కుబడిని నెరవేర్చిన యెఫ్తా

12వ అధ్యాయము 7+3+2+3=15వ

**అంశము :- ముగ్గురు న్యాయాధిపతులు**

1-7వ. యెఫ్తా ఎఫ్రాయిమీయులను జయించుట

8-10వ. పదియవ న్యాయాధిపతియైన ఇబ్సాను.

11-12వ. పదికొండవ న్యాయాధిపతియైన ఏలోను.

13-15వ. పన్రెండవ న్యాయాధిపతియైన హిల్లేలు.

13వ అధ్యాయము 7+7+7+4=25వ

**అంశము :- సమ్సోను జననము – దేవుని ఆత్మచేత రేపబడుట**

1-7వ. ఇశ్రాయేలీయులు దోషులై ఫిలిష్తీయుల చేతికప్పగింపబడుట – మానోహ దంపతులతో దేవుడు మాటలాడుట.

8-14వ. మానోహ ప్రార్థన నాలకించి దేవుడిచ్చిన జవాబు.

15-21వ. మానోహ అర్పణ దేవుడు అంగీకరించుట. 22-25వ. సమ్సోను జన్మించుట.

14వ అధ్యాయము 4+5+5+6=20వ

**అంశము :- ఫిలిష్తీయులరాలితో వివాహము – విడుదల**

1-4వ. సమ్సోను ఫిలిష్తీయురాలితో వివాహము – విడుదల.

6-9వ. ఫిలిష్తీయులదేశమునకు వెళ్ళుచు సింహమును చంపుట– తేనెతినుట.

10-14వ. ఫిలిష్తీయుల దేశములో సమ్సోను విందుచేయుట – విందుకు వచ్చిన స్నేహితులకు విప్పుడు కథను వేయుట.

15-20వ. సమ్సోను భార్యలాలన చేసి విప్పుడు కథభావమును తెలిసికొని స్నేహితులకు చెప్పుట – కోపించిన సమ్సోను తన తండ్రి ఇంటికి వెళ్ళగా అతని భార్య వెరొకనికి ఇవ్వబడుట.

15వ అధ్యాయము. 8+8+4=20వ.

**అంశము :- సమ్సోను ఫిలిష్తీయులను సంహరించుట**

1-8వ. సమ్సోను ఫిలిష్తీయుల తోటలను తగుల బెట్టుట.

9-16వ. సమ్సోను ఫిలిష్తీయులలో వేయి మందిని గాడిద దవడయెముకతో చంపుట.

17-20వ. సమ్సోను దప్పిక తీర్చుకొనుట.

16వ అధ్యాయము 4+5+5+6+5+6=31వ

**అంశము :- సమ్సోను కామము - కన్నులు కోల్పోవుట - కడపటి విజయము**

1-4వ. సమ్సోను ఒకవేశ్యను, పిమ్మట దెలీలా అను స్త్రీని మోహించుట.

5-9వ. దెలీలా మోసముతో సమ్సోను బలమును తెలిసికొనగోరియు తెలిసికొన లేక పోవుట.

10-14వ. సమ్సోను బలమును మరి రెండు పర్యాయములు ప్రయత్నించి తెలిసికొనలేక పోవుట.

15-20వ. దెలీలా సమ్సోను బలమును తెలిసికొని ఫిలిష్తీయులకు తెలుపుట - ఫిలిష్తీయులు బంధించుట.

21-25వ. ఫిలిష్తీయులు సమ్సోను కన్నులు ఊడదీయించి పరిహాసము చేయుటకై వారి గుడిలోనికి తెచ్చుట.

26-31వ. సమ్సోను యెహోవాకు ప్రార్థించి గుడి స్థంబములను కదిలించగా గుడి క్రిందకు పడి సమ్సోను ఫిలిష్తీయులందరు చచ్చుట.

17వ అధ్యాయము 6+7=13వ

**అంశము :- చెక్కబడిన పోత విగ్రహము.**

1-6వ. మీకా ఒక విగ్రహమును చేయించుకొనుట.

7-13వ. ఒక లేవీయుని యాజకుడుగా ప్రతిష్ఠించుట.

18వ అధ్యాయము 5+5+5+5+5+6=31వ

**అంశము :- స్వాస్థ్యము పొందిన దానీయులు - విగ్రహారాధన**

1-5వ దానీయులు స్వాస్థ్యము కొరకై దేశ సంచారము చేయుచు మీకా చేయించిన విగ్రహము యొద్ద విచారించుట.

6-10వ. యాజకుడు క్షేమకరమైన వర్తమాన మిచ్చుట.

11-15వ. దానీయులు ఆరువందల మంది యుద్ధాయుధములతో మీకా ఇంటికి వచ్చుట.

16-20వ. దానీయులు విగ్రహమును, యాజకుని తీసుకొని వెళ్ళిపోవుట

21-25వ. ప్రశ్నించిన మీకాను బెదిరించి దానీయులు వెళ్ళిపోవుట

26-31వ. దానీయులు స్వాస్థ్యమును స్వాధీన పరచుకొనుట-తాము తెచ్చుకొనిన విగ్రహమునకు ఆరాధన చేయుట.

19వ అధ్యాయము 15+15=30వ

**అంశము :- గిబియాలో బెన్యామీనీయుల పాపము**

1-15వ. లేవీయుడొకడు ఉపపత్నితో బెత్లెహేము నుండి గిబియాకు వచ్చుట.

16-30వ. గిబియాలో బెన్యామీనీయుల వ్యభిచారము - మరణించిన స్త్రీ శరీర భాగములను భర్తయైన లేవీయుడు దేశమంతటికి పంపు .ట.

20వ అధ్యాయము 11+5+13+19=48వ

**అంశము :- ఇశ్రాయేలీయులకు బెన్యామీనీయులకు జరిగిన యుద్ధము**

1-11వ. ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులపై యుద్ధమునకు సిద్ధపడుట

12-16వ. బెన్యామీనీయుల సిద్ధపాటు, 17-29వ ఇశ్రాయేలీయులు రెండుమారులు ఓడిపోవుట.

30-48వ ఇశ్రాయేలీయులు బెన్యామీనీయులను ఓడించి, పట్టణములను సమూల నాశనము చేయుట.

21వ అధ్యాయము 8+7+10=25వ

**అంశము :- బెన్యామీనీయులకు భార్యలను సమకూర్చుట**

1-8వ. ఇశ్రాయేలీయులందరు బెన్యామీనీయుల విషయమై ఏడ్చుట

9-15వ. యాబేష్గిలాదు నుండి నాలుగువందల మంది స్త్రీలను భార్యలుగా తెచ్చుకొనుట.

16-25వ. షిలోహు నుండి మిగిలిన వారు భార్యలను తెచ్చుకొనుట.

-------

# రూతు గ్రంథ పరిచయము

గ్రంథకర్త :- సమూయేలు కాలము : క్రీ.పూ. 1100 - 1000

(న్యాయాధిపతుల కాలము)

గ్రంథ పరిచయము :- యూదా వాడైన ఎలీమెలెకు బెత్లెహేములో కరువును బట్టి మోయాబు దేశమునకు తన భార్యయగు నయోమితోను, కుమారులగు మహ్లోను, కిల్యోనులతోను వచ్చాడు. ఎలీమెలెకు చనిపోయాక ఇరువురు కుమారులు మోయాబు రాండ్రగు రూతు, ఓర్పాలను పెళ్ళిచేసుకొనిరి.మోయాబీయురాలైన రూతు ఒకటవ అధ్యాయములో తన భర్తయగు మహ్లోను మరణించాక విధవరాలైనను యూదావారితో నుండుటకు మనస్సు కుదుర్చుకొని బేత్లెహేమునకు వచ్చుట, ఒకవ్యక్తి రక్షణకు, ప్రత్యేకతకు సాదృశ్యము. 2వ అధ్యాయములో రూతు, క్రీస్తుకు సాదృశ్యముగా నున్న బేత్లెహేమీయుడైన బోయజుపొలములో పనిచేసి ఫలము పొందుట-ప్రభువు పనిలో విశ్వాసి పాలు పంపులు పొంది ఫలముపొందుటకు సాదృశ్యము. 3వ అధ్యాయములో కళ్లములో బోయజు పాదములపైబడి వేడుకొని జవాబు పొందుట - పరీక్షలలో ప్రార్థనతో పవిత్రతను కాపాడుకొనుటకు సాదృశ్యము. 4వ అధ్యాయములో బోయజును పెండ్లియాడుట - క్రీస్తు రెండవ రాకడలో క్రీస్తును అకాశమండల మందు పెండ్లియాడుటను, సదాకాలము క్రీస్తుతో నుండుటను సూచించును.

## రూతు గ్రంథవిభజన

1. అధ్యాయము 5+5+4+4+4=22వ.

**అంశము :- పాపక్షమాపణ - ప్రత్యేకత (రక్షణ, సహవాసము, బాప్తిస్మము, ప్రత్యేకత, నూతన సృష్టి 16,17వ)**

1-5వ. మోయాబులో నయోమి-రూతు 6-10వ. మనసు కుదిరిన నయోమి 11-14వ. మనసు కుదరని ఓర్పా, 15-18వ. మనసు కుదిరిన రూతు 19-22వ. మాటలు మారిన నయోమి-రూతులు

2. అధ్యాయము 7+9+7=3+4+7+2+7=23వ.

**అంశము :- రూతు యొక్క పని - ఫలము (17వ)**

1-7వ ఎ). 1-3వ : రూతు,నయోమిల సంభాషణ. (బి) 4-7వ. బోయజు పనివారల సంభాషణ. (సి) 8-14వ. బోయజు రూతుల సంభాషణ. (డి) 15-16వ రూతు విషయమై బోయజు ఆజ్ఞ (ఇ) 17-23వ రూతు నయోమిల సంభాషణ.

3 అధ్యాయము (9+9) = 4+5+5+4 = 18వ.

**అంశము : పరీక్ష - ప్రార్థన ద్వారా పవిత్రత. (10వ)**

1-4వ, 5-9వ. కళ్ళములో తూర్పార బట్టించు బోయజు. 10-14వ - బోయజు తీర్పు. 15-18వ - రూతు పొందిన ఫలము.

4 అధ్యాయము 6+6+5+4 = 21వ.

**అంశము : రూతు పెండ్లి - ఫలము. (13వ)**

1-6వ. విమోచించలేని బంధువు. 7-12వ. విమోచించిన బంధువు. 13-17వ. వివాహమాడిన బోయజు. 18-21వ. విమోచకుని వంశావళిలో చేర్చిన బోయజు.

---------

## నాలుగు అధ్యాయములో రూతు యొక్క స్థితి

| వరస | విషయము | మొదటి అధ్యాయము | రెండవ అధ్యాయము | మూడవ అధ్యాయము | నాల్గవ అధ్యాయము |
|---|---|---|---|---|---|
| 1. | శరీర స్థితి | యవనురాలు | యవనురాలు (2:6) | యవనురాలు | యవనురాలు (4:10) |
| 2. | కుటుంబ స్థితి | విధవరాలు (1:5) | దీనురాలు (2:2) | సత్ ప్రవర్తనాపరురాలు (3:10) | ఇల్లాలు (4:13) |
| 3. | ఆర్థిక స్థితి | రిక్తురాలు (1:21) | పేదరాలు (2:2) | సంపాదకురాలు (3:15) | ధనికురాలు (4:11)<br>అస్తిపరురాలు |
| 4. | సామాజిక స్థితి | అన్యురాలు | దాసురాలు (2:13) | యోగ్యురాలు (3:11) | ప్రియురాలు (4:10) |
| 5. | దేశీయ స్థితి | మోయాబీయురాలు (1:4) | పరదేశస్థురాలు (2:10) | పరదేశస్థురాలు | స్వదేశీయురాలు (4:13) |
| 6. | ఆత్మీయ స్థితి | ధన్యురాలు (1:16) | ఫలవంతురాలు (2:17) | పవిత్రురాలు (3:10)<br>ప్రార్థనాపరురాలు (3:10) | స్థిరురాలు (పరలోకంలో) |
| 7. | నయోమితో సంబంధం | దయ చూపినది (1:18) | పనిలో సెలవు పొందినది (2:3-4) | ఆజ్ఞాపించినదంతయు చేసినది (3:6) | కుమారులకంటే ఎక్కువైనది (4:10) |
| 8. | బోయజుతో సంబంధం | బోయజుపురమైన బెత్లెహేముకు వచ్చుట (1:22) | బోయజు పొలములో పనిచేయుట (2:3) | బోయజు కళ్లములో ఉండుట (3:8) | బోయజు హృదయములో నుండుట (4:10) |
| 9. | యెహోవాతో సంబంధం | ముందుగా విరోధియైన యెహోవా (1:13)<br>యెహోవాను దేవుడుగా అంగీకరించుట (1:16) | తోడుగానున్న యెహోవా (2:4)<br>ఫలమిచ్చు యెహోవా (2:12) | దీవించిన యెహోవా (3:10)<br>వాగ్దానమిచ్చిన యెహోవా (3:13) | వర్థిల్లచేసిన యెహోవా(4:10)<br>గర్భఫలమిచ్చిన యెహోవా (4:10) |
| 10. | క్రీస్తుతో సంబంధం | రక్షణ - ప్రత్యేకత (1:16) (1:17) | పనిలో ముగింపు వరకు కొనసాగుట (2:23) | పరీక్షలలో ప్రభు పాదాలపై నుండుట (3:10) | వివాహము ద్వారా ఏకమగుట (4:10) |

# సమూయేలు మొదటి గ్రంథ పరిచయము

న్యాయాధిపతుల గ్రంథము రాజులేని దినములు అనుమాటతో న్యాయాది పతులు 17:6వ, 18:1వ, 19:1వ, 21:25వ.తో ముగించును. న్యాయాధిపతులలో చివరివాడైన *సమూయేలు చరిత్ర మొదటి సమూయేలు గ్రంథమందలి 1-7 అధ్యాయములలో* కనిపించును. 1వ అధ్యాయములో సమూయేలు కుటుంబ వివరములు కలవు. తల్లి హన్నా యెహోవాకు ప్రార్థించి కుమారుని పొంది మందిరమునందు యెహోవాకు ప్రతిష్ఠించెను. రెండవ అధ్యాయములో హన్నా దేవుని స్తుతించి ఇంటికి వెళ్ళిపోయెను. సమూయేలు పెరిగి పెద్దవాడై మందిరమందు పరిచర్య చేయుచుండెను. యాజకులుగానున్న ఏలీ కుమారులు యెహోవాను ఎరుగుని దుర్మార్గులు. మూడవ అధ్యాయమందు దేవుని చేత పిలువబడి సమూయేలు ప్రవక్తగా స్థిరపడెను. 4వ అధ్యాయములో ఏలీ కుమారుల చెడుతనమును బట్టి ఫిలిష్తీయులతో యుద్ధమందు మందసము పట్టబడెను. ఏలీ, అతని కుమారులు మరణించిరి. ఐదవ అధ్యాయములో దేవుడు ఫిలిష్తీయులను మొత్తగా ఆరవ అధ్యాయములో మందసమును ఇశ్రాయేలీయుల మధ్యకు పంపిరి. ఇశ్రాయేలీయులు ఏడవ అధ్యాయములో ఫిలిష్తీయులను యుద్ధమందు జయించిరి. ఇశ్రాయేలీయులు సకలజనుల మర్యాద చొప్పున రాజు కావలెనని సమూయేలుతో 8వ అధ్యాయములో కోరగా దేవుడు బెన్యామీను గోత్రీకుడైన కీషుకుమారుడగు సౌలును వారికి రాజుగా ఇచ్చాడు. కనుక 9-15 అధ్యాయములలో *సౌలు రాజ చరిత్ర* కలదు. 9-12 అధ్యాయములలో **సౌలు దేవుని చేత అంగీకరించబడిన వాడుగాను 13-15 అధ్యాయములలో దేవుని చేత తృణీకరించబడిన వాడుగాను ఉండెను.** 16వ అధ్యాయములో దేవుడు సమూయేలు ద్వారా దావీదును రాజుగా అభిషేకించెను. **16-31వ అధ్యాయములలో దావీదు చరిత్రకలదు.** ***16-20 అధ్యాయములలో అభిషేకించబడి తండ్రి ఇంట, రాజ ఇంట ఉండెను.*** **16-17 అధ్యాయములలో తండ్రి ఇంట నుండి గోల్యాతును** హతమార్చెను. 18వ అధ్యాయములో సహస్రాధిపతిగా నుండి దావీదు, రాజైన సౌలు కుమార్తె యగు మీకాలును వివాహమాడెను. **18-20 అధ్యాయములలో దావీదు, రాజైన సౌలు ఇంట నుండెను.** సౌలు దావీదును చంపతలంచగా 19వ అధ్యాయములో ఇంటిలో నుండి భార్య మీకాలు ద్వారా తప్పించుకొని పారిపోయెను. సౌలుకుమారుడైన యోనాతాను ద్వారా రాజు దావీదును చంపతలంచెనని 20

అధ్యాయములో దృఢపరచు కొని దావీదు అరణ్యమునకు పారిపోయాడు. ***21-26వ అధ్యాయముల వరకు దావీదు సౌలుచేతికి దొరకకుండా దేవుడు తప్పించాడు.*** రెండు పర్యాయములు అదుల్లాము గుహలో ఒకసారి 24వ అధ్యాయములోను, జీపు అరణ్యములో 26వ అధ్యాయములో రెండవసారి సౌలు దావీదు చేతికి చిక్కాడు. సౌలు దేవునిచే అభిషేకించబడిన వాడైనందున దావీదు సౌలును చంపక విడిచిపెట్టాడు. 23వ అధ్యాయములో దావీదు కెయీలా కాపురస్తులను రక్షించాడు. 25వ. అధ్యాయములో సమూయేలు మరణించాడు. అబీగయీలు సుబుద్ధి కలిగి మోరటువాడైన తన భర్తయగు నాబాలు చనిపోయాక దావీదును వివాహమాడెను. 30వ. అధ్యాయములో అమాలేకీయులు దోచుకొనిపోయిన సమస్తమును దావీదు రక్షించాడు. ***27-31 అధ్యాయములలో ఫిలిష్తీయులతో యుద్ధమందు సౌలు అతని కుమారులు మరణించిరి.*** సమూయేలు మొదటి గ్రంథవిభజన యందు వివరములు కలవు.

## సమూయేలు మొదటి గ్రంథ విభజన

గ్రంథకర్త. సమూయేలు నాతాను, గాదు. కాలము : క్రీ.పూ. 1050 -1010.
(1 సమూ 10:25) (1 దిన 29:29)
అధ్యాయాల విభజన 7+1+7+5+6+5= 31 అధ్యా.

***1) 1-7 అధ్యా. ఏలీ - సమూయేలు చరిత్ర.***

**ఎ.1-3. అధ్యా.సమూయేలు పుట్టుట, పెరుగుట, ప్రవక్తగా స్థిరపడుట.**

1 అధ్యా. న్యాయాధిపతియైన ఏలీ-సమూయేలు జననము.(20వ)
2 అధ్యా. హన్నాస్తుతి - సమూయేలు బాల్యము, ఎదుగుట (21వ) ఏలీకుమారులు.
3 అధ్యా. సమూయేలు పిలువబడుట-ప్రవక్తగా స్థిరపరచుట. (20వ)

**బి.4-6 అధ్యాయములు మందసము**

4 అధ్యాయములు. ఫిలిష్తీయులతో యుద్ధమందు ఓడిన ఇశ్రాయేలీయులు-మందసము ఫిలిష్తీయులచే పట్టబడుట.
5 అధ్యా. మందసము ఏడు నెలలు ఫిలిష్తీయుల దేశమందుండగా దేవుడు వారిని మొత్తుట.(12వ)
6 అధ్యా. మందసము ఇశ్రాయేలీయుల మధ్యకు తిరిగివచ్చుట.(13వ)
7 అధ్యా. ఇశ్రాయేలీయులను ఉజ్జీవింపచేసిన సమూయేలు - మందసము ఇశ్రాయేలీయుల మధ్య కిర్యాత్యారీములో 20 సం॥ ఉండుట.- ఫిలిష్తీయులపై ఇశ్రాయేలీయుల విజయము. (13వ)

**2) 8 అధ్యా. ఇశ్రాయేలీయులు రాజు కావలెననికోరుట. (5వ)**

***3) 9-15 అధ్యా. సౌలు రాజ చరిత్ర***

**ఎ.9-12 అధ్యా. రాజైన సౌలు దేవునిచేత అంగీకరించ బడుట.**

9వ అధ్యా. సౌలును దేవుడు రాజుగా ఎన్నుకొనుట. (17వ)

10 అధ్యా. సౌలును దేవుడు రాజుగా అభిషేకించుట. (1వ)

11. అధ్యా. సౌలు రాజుగా పట్టాభిషేకము - బలపరచబడుట (15వ)

12 అధ్యా. సౌలు, హెచ్చించబడుట. (13వ)

**బి. 13-15 అధ్యా. రాజైన సౌలు దేవునిచేత <u>తృణీకరించబడుట</u>**

13 అధ్యా. ఫిలిష్తీయులపై యుద్ధమునకు భయపడిన ప్రజలు - దేవుని కయిష్టమైన బలి అర్పించి దేవునిచే తృణీకరించబడిన సౌలు.(13వ)

14 అధ్యా. సౌలు చేసిన యుద్ధములు - సౌలు యొక్క అవివేక ప్రమాణము.(24వ)

15 అధ్యా. సౌలు రాజుగా నుండకుండ దేవుడు విసర్జించుట. (23వ)

**16-31 అధ్యా. దావీదు రాజు చరిత్ర**

***4) 16-20 అధ్యా దావీదు రాజుగా అభిషేకించబడుట - 16,17 అధ్యా.తండ్రి యింట, 18-20 అధ్యా రాజు యింట నుండుట.***

16 అధ్యా. దేవుడు కోరుకొనిన దావీదు రాజుగా అభిషేకించబడుట 13వ- రాజైన సౌలుకు పరిచర్యచేయుట. (21వ)

17 అధ్యా దావీదు తండ్రియింటనుండుట - గొల్యాతును హతమార్చుట. (50వ)

18 అధ్యా. దావీదు రాజైన సౌలుయింట నుండుట. సౌలు కుమార్తెను వివాహమాడుట. (27వ)

19 అధ్యా. సౌలు దావీదును చంపతలంచుట - యోనాతాను, మీకాలు, సమూయేలుల ద్వారా కాపాడబడుట. (12వ)

20 అధ్యా. దావీదు యోనాతాను ద్వారా తప్పించబడి పారిపోవుట. (42వ)

***21-26 అధ్యా సౌలుచే దావీదు తరుమబడుట - చిక్కిన సౌలును చంపక విడిచిపెట్టుట.***

21 అధ్యా. యాజకుడైన అహీమెలెకు ద్వారా కాపాడబడిన దావీదు.(9వ)

22 అధ్యా. అదుల్లాము గుహలో దావీదు- దావీదును కాపాడిన యాజకులను సౌలు చంపుట (18వ)

23 అధ్యా. కెయీలాకాపురస్తులను రక్షించిన దావీదు (5వ)- జీపు అరణ్యములో దావీదు. (14వ)

24 అధ్యా. ఎన్గెదీగుహలో దావీదు సౌలును చంపక విడిచిపెట్టుట.(6వ)

25 అధ్యా. సమూయేలు మృతి (1వ) నాబాలు మృతి (38) దావీదు అబీగయీలును వివాహ మాడుట.(42వ)

26 అధ్యా రెండవసారి దావీదు సౌలును చంపక విడిచిపెట్టుట. (11వ)

***5) 27-31 అధ్యా ఫిలిష్తీయులతో యుద్ధమందు మరణించిన సౌలు, అతని కుమారులు***

27 అధ్యా. దావీదు సిక్లగును సంపాదించుట(6వ)- గాతు రాజైన ఆకీషు నొద్దకు చేరుట. (2వ)

28 అధ్యా. రాజైన సౌలుకు తన అంతము తెలుపబడుట. (19వ)

29 అధ్యా. రాజైన ఆకీషు దావీదును యథార్థపరుడని సెలవిచ్చుట.(6వ)

30 అధ్యా. దావీదు అమాలేకీయులను జయించుట- సమస్తమును రక్షించుట.(19వ)

31 అధ్యా. సౌలు మరణము - దహనము.(12వ)

# సమూయేలు మొదటి గ్రంథము

1 అధ్యా. 8+10+10 = 28వ

**అంశము :- సమూయేలు జననము**

1-8వ. కుమారులు లేని హన్నా, 9-18వ. ప్రార్థించి జవాబు పొందిన హన్నా

19-28వ కుమారుని కని ప్రభువుకు ప్రతిష్ఠించిన హన్నా

2 అధ్యా 10+5+6+5+10 = 36వ

**అంశము:- హన్నాస్తుతి - సమూయేలు బాల్యము యాజకుడైన ఏలీ మరియు అతని కుమారులు**

1-10వ. హన్నా ప్రార్థన - స్తుతి

11-15వ యెహోవాకు పరిచర్య చేయు సమూయేలు - యెహోవాను ఎరుగని ఏలీకుమారులు.

16-21వ యెహోవా సన్నిధిలో ఎదుగుచున్న సమూయేలు - జనులు నైవేద్యము చేయుట యందు అసూయపడుటకు కారణమైన ఏలీకుమారులు.

22-26వ. ఏలీ తన కుమారులను మందలించుట - దేవుని దయ యందు మనుషుల దయ యందు వర్ధిల్లిన సమూయేలు. 27-36వ. ఏలీని దేవుడు మందలించుట.

3 అధ్యా 10+11+=21వ

**అంశము :- దేవుని చేత పిలువబడి ప్రవక్తగా స్థిరపడిన సమూయేలు**

1-10వ సమూయేలును దేవుడు పిలుచుట. 11-21వ. సమూయేలు ప్రవక్తగా స్థిరపడుట.

4 అధ్యా. 10+12=22వ

**అంశము :- ఫిలిష్తీయులతో యుద్ధమందు ఓడిన ఇశ్రాయేలీయులు - దేవుని మందసము పట్టబడుట- ఏలీమరణము (18వ)**

1-10వ. ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులతో యుద్ధము చేసి హతులగుట.

11-22వ. మందసము పట్టబడుట - ఏలీ కుటుంబము హతులగుట (18వ)

5 అధ్యా. 5+4+3+=12వ.

**అంశము :- మందసము ఫిలిష్తీయుల మధ్యనుండగా దేవుడు వారిని మొత్తుట.**

1-5వ. మందసము అష్డోదు వారి మధ్య దాగోను గుడిలో నుండుట - దాగోను ప్రతిమ నరుకబడుట.

6-9వ. మందసము అష్డోదులోను, గాతులోను యుండగా దేవుని హస్తము వారిని గడ్డల రోగముతో మొత్తుట.

10-12వ. మందసము ఎక్రోనులో నుండగా దేవుని హస్తము వారిని మొత్తుట.

6 అధ్యా. 6+5+5+5=21వ.

**అంశము :- ఇశ్రాయేలీయుల మధ్యకు మందసము తిరిగివచ్చుట.**

1-6వ భారముగానున్న దేవుని హస్తము తొలిగిపోవుటను గూర్చి ఆలోచించిన ఫిలిష్తీయులు.

7-11వ కాడిమోయని పాడి ఆవులు, మందసమును మోయుటకు బండికి కట్టబడుట.

12-16వ బండిలో మందసమును బేత్షెమెషు వరకు మోసి బలియైన ఆవులు.

17-21వ. మందసమును పరిశుద్ధముగా ఎంచని బేత్షెమెషు వారు మొత్తబడుట.

7 అధ్యా. 4+4+4+5=17వ

**అంశము :- మందసము కిర్యత్యారీములో 20 సంవత్సరాలు ఉండుట.ఫిలిష్తీయులను ఇశ్రాయేలీయులు జయించుట.**

1-4వ. యెహోవాను సేవించుట. 5-8వ. ఫిలిష్తీయులపై జయమిమ్మని సమూయేలు ప్రార్థించుట.

9-12వ. ఫిలిష్తీయులను ఇశ్రాయేలీయులను జయించుట.

13-17వ. సమూయేలు దినములన్నిటను ఫిలిష్తీయులు అణపబడుట.

8 అధ్యా. 9+9+4=22వ.

**అంశము :- రాజు కావలెనని కోరిన ప్రజలు (5వ.)**

1-9వ. సకల జనుల మర్యాద చొప్పున రాజుకావలెనని కోరుట - దేవుని సెలవు.

10-18వ. ప్రజలకు రాజును గూర్చి సమూయేలు సెలవిచ్చుట. 19-22వ. ప్రజల అవిధేయత.

9 అధ్యా 7+7+7+6=27వ

**అంశము :- దేవుడు సౌలును రాజుగా ఎన్నుకొనుట.(17వ)**

1-7వ. సౌలు కనబడని తమ గార్దభములను గూర్చి సమూయేలు నొద్ద విచారించుటకై ఆలోచించుట.

8-14వ. సౌలు సమూయేలు నొద్దకు వెళ్ళుట.

15-21వ. సౌలును గూర్చి సమూయేలుకు దేవుడు సెలవిచ్చుట.

22-27వ. సౌలు, సమూయేలులుకలిసి భోజనము చేయుట.

10 అధ్యా. 8+8+8+3 = 27వ

**అంశము :- సౌలురాజుగా అభిషేకించబడుట**

1-8వ రాజుగా అభిషేకించబడిన సౌలు.

9-16వ. సౌలు క్రొత్త మనసును పొంది ప్రవర్తించుట.

17-24వ. సౌలురాజును గూర్చి సమూయేలు ప్రజలకు తెలుపుట.

25-27వ. సౌలును అనుసరించిన శూరులు-నిర్లక్ష్యపెట్టినపనికిమాలిన మనుష్యులు.

11 అధ్యా 6+5+4=15వ

**అంశము :- సౌలురాజుగా బలపరచబడుట**

1-6వ. అమ్మోనీయులు యాబేషువారిని భయపెట్టుట.

7-11వ. సౌలు అమ్మోనీయులను హతము చేయుట.

12-15వ. సౌలును రాజుగా పట్టాభిషేకము చేయుట

12 అధ్యా 5+7+3+4+3+3= 25వ.

**అంశము :- సౌలు రాజుగా దేవుని చేత హెచ్చించబడుట.**

1-5వ. సమూయేలును గూర్చిన సాక్ష్యము.

6-12వ. గద్దించబడిన ఇశ్రాయేలీయులు. 13-25వ హెచ్చరిక.

13-15వ. సేవించుటను గూర్చిన హెచ్చరిక.

16-9వ. పాపమును గూర్చిన హెచ్చరిక.

20-22వ. దేవుని ఇష్టమును గూర్చిన హెచ్చరిక.

23-25వ. శ్రేష్ఠమైన మార్గమును గూర్చిన హెచ్చరిక

13 అధ్యా 7+7+9=23వ

అంశము :- దేవునిచే తృణీకరించబడిన సౌలు

1-7వ. ఫిలిష్తీయులపై యుద్ధానికి భయపడిన ప్రజలు.

8-14వ. బలులనర్పించి అవివేకపు పనిచేసిన సౌలు దేవునిచే తృణీకరించబడుట

15-23వ. కత్తులు, ఈటెలు ఇశ్రాయేలీయులకు లేకుండా చేసిన ఫిలిష్తీయులు.

14 అధ్యా 17+18+17=52వ

అంశము : సౌలు యొక్క అవివేకపు ప్రమాణము

1-17వ. దేవుడు ఫిలిష్తీయులకు భయము పుట్టించి ఓడిపోవునట్లు చేయుట

18-35వ. సౌలు అవివేకపు ప్రమాణముతో కూడిన ఆజ్ఞ-యోనాతాను ఆజ్ఞను మీరుట.

36-52వ. యోనాతాను నేరస్తుడుగా ఎంచబడుట.

15వ అధ్యాయము 9+24+2 = 35వ

అంశము :- సౌలు అవిధేయతను బట్టి రాజుగా నుండకుండా దేవునిచే విసర్జించ బడుట.

1-9వ అమాలేకీయులపై గెలుపొందిన ఇశ్రాయేలు.

10-33వ. మరొక సారి దేవుని ఆజ్ఞను మీరి సౌలు పాపము చేయుట.

34-35వ. సౌలును రాజుగా నియమించినందుకు పశ్చాత్తాప పడిన దేవుడు.

16వ అధ్యాయము 3+5+5+5+5=23వ

అంశము :- దేవుడు కోరుకొనిన దావీదు రాజుగా అభిషేకించబడుట - సౌలుకు పరిచర్య చేయుట.

1-3వ. సౌలుకు బదులుగా దేవుడు కోరిన వానిని రాజుగా అభిషేకింపుమని సమూయేలుకు దేవుడు సెలవిచ్చుట. 4-8వ. దేవుడు కోరని ఏలీయాబు - అబీనాదాబు 9-13వ. దేవుడు కోరుకొనని యెష్షయి ఐదుగురు కుమారులు దేవుడు కోరుకొనిన దావీదు అభిషేకించబడుట.

14-18వ. సౌలును దురాత్మ వెరపించుట సితార వాయించగల ఒకని సౌలు కోరుకొనుట.

19-23వ. దావీదు సౌలు నొద్దకు వచ్చుట-సౌలు అయుధములు మోయుసేవకుడగుట.

17వ అధ్యాయము 11+5+11+11+11+5+4 = 58వ

అంశము :- దావీదు తండ్రి ఇంట నుండుట- గొల్యాతును దావీదు హతము చేయుట.

1-11వ. గొల్యాతు వివరము. 12-16వ. దావీదు వివరములు.

17-27వ. దేవుని తిరస్కరించిన గొల్యాతు - దేవుని మీద ఆధారపడినదావీదు

28-38వ. గొల్యాతు నెదురించుటకు సౌలు సెలవు తీసికొనిన దావీదు.

39-49వ. గొల్యాతును చంపిన దావీదు. 50-54వ. గొల్యాతును చంపిన వివరము.

55-58వ. దావీదును గూర్చిన వివరములు సౌలు తెలుసుకొనుట.

18వ. అధ్యాయము 9+9+9+3=30వ.

1-9వ. సౌలు కుమారుడైన యోనాతాను దావీదును ప్రేమించుట - సౌలు దావీదును ద్వేషించుట.

10-18వ. దావీదును ఫిలిష్తీయులచే యుద్ధమందు చంపతలచిన సౌలు - యెహోవా యుద్ధములు జరిగింపమని దావీదును కోరిన సౌలు.

19-27వ. ఫిలిష్తీయుల చేత దావీదును చంపగోరిన సౌలు - ఫిలిష్తీయుల మందోళ్ళను పుచ్చుకొని తన కుమార్తె యైన మీకాలును భార్యగానిచ్చుట.

28-30వ. దావీదు ప్రసిద్ధుడగుట.

19వ అధ్యాయము 10+7+7=24వ

**అంశము :- దావీదును సౌలు చంప ప్రయత్నించుట - తప్పించుకొని పారిపోయిన దావీదు.**

1-10వ. దావీదును గూర్చి తండ్రితో మాటలాడిన యోనాతాను.- దావీదును సౌలు చంప విఫల ప్రయత్నము చేయుట.

11-17వ. సౌలు బారినుండి భార్యయైన మీకాలు దావీదును తప్పించుట.

18-24వ. సౌలు నొద్ద నుండి దావీదును దేవుడు ఆశ్చర్యముగా తప్పించుట.

20వ అధ్యాయము :- 11+12+11+8 = 42వ.

**అంశము : దావీదు యోనాతాను ద్వారా తప్పించబడి పారిపోవుట.**

1-11వ. దావీదు తనను గూర్చి సౌలు మనసును తెలిసికొనవలెనని యోనాతానును కోరుట.

12-23వ. దావీదును ప్రాణస్నేహితుడుగా భావించి ప్రమాణము చేసినయోనాతాను.

24-34వ సౌలు దావీదును చంపతలంచెనని గ్రహించిన యోనాతాను.

35-42వ. సౌలు దావీదును చంపతలంచెనని యోనాతాను దావీదుకు చెప్పుట.

21వ అధ్యాయము 6+3+6 = 15వ

**అంశము : యాజకుడైన అహీమెలెకు ద్వారా కాపాడబడుట - దావీదు నోబుకు పారిపోవుట - గాతుకు పారిపోవుట.**

1-6వ. దావీదు నోబుకు వెళ్లుట. యాజకుడైన అహీమెలెకు దయచూపి రొట్టెలను ఇచ్చుట.

7-9వ. యాజకుడైన అహీమెలెకు గొల్యాతు ఖడ్గమును దావీదు కిచ్చుట.

10-15వ. దావీదు గాతుకు వెళ్లుట.

22వ అధ్యాయము 5+5+5+4+4=23వ

**అంశము :- దావీదు పారిపోయి గుహలలో అడవులలో నుండుట-దావీదుకు మేలుచేసిన సౌలు యాజకులను సంహరించుట.**

1-5వ దావీదు తల్లిదండ్రులను మోయాబు రాజు నొద్ద విడిచి అరణ్యమునకు పారిపోవుట.

6-10వ. దావీదును గూర్చిన వర్తమానము ఎదోమీయుడగు దోయేగు సౌలుకు చెప్పుట.

11-15వ. సౌలు యాజకుడగు అహీమెలెకుతో దావీదును గూర్చి సంభాషించుట.

16-19వ. యాజకుడైన అహీమెలెకు అతనియింటివారు సౌలుచే చంపబడుట.

20-23వ. అహీమెలెకు కుమారుడైన అబ్యాతారు తప్పించుకొని దావీదును కలిసికొనుట.

23వ అధ్యాయము 5+8+5+5+6=29వ

**అంశము :- దావీదు కెయీలా కాపురస్తులను రక్షించుట.- జీపు అరణ్యములో దావీదు.**

1-5వ. దావీదు కెయీలా కాపురస్తులను ఫిలిష్తీయుల బారినుండి రక్షించుట.

6-13వ. దావీదుకు సౌలు కీడుచేయ నుద్దేశించుట-కెయీలా నుండి దావీదు తప్పించుకొని వెళ్ళుట. 14-18వ. దావీదు యోనాతాను ద్వారా బలపరచబడుట.

19-23వ. దావీదును తరుముటకు సౌలు ఆలోచనచేయుట.

24-29వ. దావీదును తరుముచూ ఫిలిష్తీయుల వార్తవిని వెనుదిరిగిన సౌలు.

24వ అధ్యాయము 7+8+7=22వ

**అంశము :- ఎన్గెదీలో దావీదు చేతికి సౌలుచిక్కుట - చంపక విడిచిపెట్టుట.**

1-7వ. గుహలో సౌలును చంపక వస్త్రపుచెంగు మాత్రమే కోసినదావీదు.

8-15వ. దావీదు సౌలుతో మాటలాడుట.

16-22వ. దావీదు తనకంటే నీతిమంతుడని సౌలు చెప్పుట.

25వ అధ్యాయము 11+11+19+11 =52వ

**అంశము :- సమూయేలు మృతి-నాబాలు మృతి- దావీదు అబీగయీలును వివాహ మాడుట.**

1-11వ. సమూయేలు మృతి నొందుట - సహాయము చేసిన దావీదును తృణీకరించిన నాబాలు.

12-22వ. కీడుచేయుటకు వచ్చుచున్న దావీదును కలిసికొనిన అబీగయీలు.

23-33వ దావీదును క్షమాపణ కోరిన అబీగయీలు- అబీగయీలును మెచ్చుకొనిన దావీదు - పగ తీర్చు కొనకుండా ఆపిన దేవుని స్తుతించిన దావీదు.

34-44వ. నాబాలు మరణము - దావీదు అబీగయీలును వివాహమాడుట.

26వ అధ్యాయము 6+6+4+4+5 = 25వ

**అంశము :- రెండవసారి దావీదుకు సౌలు చిక్కినను చంపక విడిచిపెట్టుట**

1-6వ. సౌలు దావీదును వెదకుచూ నిద్రించుచున్న స్థలము తెలిసికొని దావీదు అక్కడకు వెళ్ళుటకు సిద్ధపడుట.

7-12వ. దావీదుకు సౌలు చిక్కినను చంపక గురుతుగా ఈటె నీళ్ళబుడ్డి తీసుకొని పోయిన దావీదు.

13-16వ. దావీదు దూరముగా వెళ్ళి సౌలు సైన్యాధిపతిని పిలిచి మందలించుట.

17-20వ. సౌలు నిద్రలేచుట - దావీదుతో సంభాషించుట.

21-25వ.సౌలు తన తప్పితము ఒప్పుకొని దావీదును ఆశీర్వదించుట.

27వ అధ్యాయము 6+6 = 12వ

**అంశము :- దావీదు సిక్లగును సంపాదించుట- గాతు రాజైన ఆకీషునొద్దకు చేరుట.**

1-6వ. దావీదు గాతుకు వెళ్ళి ఆకీషు నుండి సిక్లగును పొందుట.

7-12వ. శత్రువులను నిర్మూలించి ఇశ్రాయేలీయులను కాపాడుట.

28వ. అధ్యాయము 2+8+10+5 = 25వ

**అంశము :- సౌలుకు తన మరణము తెలుపబడుట.**

1-2వ. దావీదు ఫిలిష్తీయులతో కలిసి ఇశ్రాయేలీయులతో యుద్ధమాడుటకు సమ్మతిని రాజైన ఆకీషుకు తెలుపుట. 3-10వ. సౌలు కర్ణపిశాచము యొద్ద విచారించుట. 20వ. కర్ణపిశాచము రప్పించిన సమూయేలు, సౌలు యుద్ధములో మరణించునని చెప్పుట.

21-25వ సౌలు బహు కలవరపడి తన యింటికి వెళ్ళుట.

29వ అధ్యాయము 5+6=11వ

**అంశము :- రాజైన దావీదు యథార్థపరుడని ఆకీషు రాజు సెలవిచ్చుట.**

1-5వ. ఫిలిష్తీయుల, సర్దారులు దావీదును యుద్ధమునకు తీసుకొనిపోవుట కిష్ట పడకుండట.

6-11వ. రాజైన ఆకీషు దావీదును వెనుకకు పంపుట.

30వ అధ్యాయము 5+5+5+5+5+6=31వ

**అంశము :- దావీదు అమాలేకీయులను జయించుట- సమస్తమును రక్షించుట.**

1-5వ. అమాలేకీయులు సిక్లగుపైబడి దావీదు యొక్కయు జనులందరి యొక్కయు భార్య పిల్లలను చెరగొనిపోవుట.

6-10వ. దేవుని సెలవుతో దావీదు అమాలేకీయులను తరుముట.

11-15వ. ఐగుప్తీయుడైన దాసుడు దావీదుకు దారిచూపుటకు సమ్మతించుట.

16-20వ. దావీదు తనవారిని, సమస్తమును రక్షించుట.

21-25వ. యుద్ధమునకు పోయినవారితో సమముగా సామానులనొద్దనున్న వారికి కొల్ల సొమ్ము నుండి భాగమిచ్చుట.

31వ. అధ్యాయము 7+6=13వ.

**అంశము :- సౌలు మరణము - దహనము**

1-7వ సౌలు మరణము. 8-13వ. దహనము.

----------

# సమూయేలు రెండవ గ్రంథ పరిచయము

సమూయేలు మొదటి గ్రంథము చివరలో సౌలురాజు మరణించెను ఈ గ్రంథమందు 1వ. అధ్యాయములో మరణించిన సౌలు పాతిపెట్టబడెను. 2వ అధ్యాయములో యూదా వారి మీద దావీదు రాజై 7 ఏండ్లు హెబ్రోనులో నుండి పరిపాలించాడు. సౌలు కుమారుడగు ఇష్బోషెతు ఇశ్రాయేలు వారికి రాజై పాలించాడు. కాని సౌలు కుటుంబము నానాటికి నీరసిల్లినది. దావీదు కుటుంబము ప్రబలినది 4వ అధ్యాయములో ఇష్బోషెతు మరణించగా దావీదు ఇశ్రాయేలీయులపై 5వ అధ్యాయములో రాజై యెరూషలేము నుండి ఇశ్రాయేలీయుల అన్ని గోత్రముల వారిని 33 ఏండ్లు పాలించాడు. దావీదు పాలించిన మొత్తము కాలము 40 ఏండ్లు. 6-10 అధ్యాయములలో దావీదు అనేక మంది రాజులను ఓడించి జయమును సంపాదించాడు. అందుచేత **1-10 అధ్యాయములు దావీదు జయములు** అని చెప్పబడుచున్నవి. **1-5 అధ్యాయములు దావీదు రాజగుటలో జయములు** గాను, **6-10 అధ్యాయములు రాజ్యములను జయించిన విజయములుగా** విభజించవచ్చును. 11 అధ్యాయములో ఊరియా అను సైనికుని భార్యయైన బత్షెబతో శయనించి పాపము చేసెను. తప్పును కప్పిపుచ్చ ప్రయత్నించెను. ఊరియాను యుద్ధమందు చంపించెను. బత్షెబాను వివాహమాడగా 12వ అధ్యాయములో పుట్టిన బిడ్డ దేవునిచే మొత్తబడి చనిపోయెను. కాని దేవుడు యెహోవాకు ప్రియుడను అర్థము గల యదీద్యా అను పేరు గల సొలొమోనును అనుగ్రహించెను. 13వ అధ్యాయములో తన కుమార్తె తామారుతో, కుమారుడగు అమ్నోను శయనించెను. అబ్షాలోమను తామారు అన్నచే అమ్నోను చంపబడెను. అబ్షాలోము రాజైన దావీదుకు బయపడి పారిపోయెను. 14వ అధ్యాయములో అబ్షాలోము ఇంటికి వచ్చెను. కాని 15వ అధ్యాయములో తన్ను తాను రాజుగా ప్రకటించుకొనెను. దావీదు అబ్షాలోముచే తరుమబడి పారిపోవలసివచ్చెను. 16-17 అధ్యాయములలో దావీదు అయా స్థలములలో నుండెను. 18వ అధ్యాయములో అబ్షాలోము చనిపోయెను. 19వ అధ్యాయములో దావీదు దుఃఖించెను. 20వ అధ్యాయములో దావీదు వృద్ధాప్యమునకు వచ్చాడు. అందుచేత **11 -20 అధ్యాయములు దావీదు అపజయములని** చెప్పబడుచున్నవి. **11-15 అధ్యాయములు నైతిక, కుటుంబ అపజయములని, 16-20 అధ్యాయములు రాజ్యసంబంధమైన అపజయములని** విభజించగలము. 22వ. అధ్యాయము సౌలు చేతినుండి దేవుడు కాపాడినపుడు దావీదు స్తుతించిన స్తుతిగీతము. 23వ అధ్యాయము దావీదు పలికిన దేవోక్తి-స్తుతిగీతము 24వ అధ్యాయములో దావీదు జనులను లెక్కించుట అను పాపము చేసి దేశమందు మూడు దినములు తెగులు రేగుట. అను శిక్షపొందెను. మోరియా పర్వతముపై ఓర్నానుకళ్ళములో బలిపీఠము కట్టి దేవునికి బలి అర్పించగా తెగులు అను శిక్ష ఆగిపోయెను. **21-24 అధ్యాయములను దావీదు జయగీతములని** తలంచుచున్నాము.

## సమూయేలు రెండవ గ్రంథ విభజన

గ్రంథకర్త నాతాను, గాదు. (1దిన 29:29) కాలము క్రీ.పూ.1010-970
గ్రంథవిభజన 10+10+4=5+5+5+5+4=24 అధ్యాయములు

**ఎ. 1-10 అధ్యా. దావీదు జయములు**

***1. 1-5 అధ్యాయములు దావీదు రాజగుటలో జయములు***

1 అధ్యా. సౌలు మరణవార్త - దావీదు శోకగీతము (11,17వ)

2 అధ్యా. దావీదు యూదా వారికి రాజగుట - ఇష్బోషెతు ఇశ్రాయేలు వారికి రాజగుట.(4,10వ)

3 అధ్యా. ఇశ్రాయేలు వారి సైన్యాధిపతి యగు అబ్నేరు మరణం-దావీదు శోకగీతము.(30వ)

4 అధ్యా. సౌలుకుమారుడగు ఇష్బోషెతు మరణము-సైన్యాధిపతులగు రేకాబు, బయానాల మరణం (8,12వ)

5 అధ్యా. దావీదు 12 గోత్రములకు యెరూషలేములో రాజగుట.(3వ)

***2) 6-10 అధ్యా. దావీదు రాజ్యమంతను జయించు విజయములు***

6 అధ్యా. దావీదు మందసమును తెచ్చుటలో విజయుడగుట (17వ)

7 అధ్యా. దావీదుతో దేవుడు చేసిన నిబంధన (16వ)

8 అధ్యా. దావీదు దేవుని కాపుదలతో ఏడు జనాంగములను జయించుట(12వ)

9 అధ్యా. దావీదు సౌలు కుటుంబీకుడగు మెఫీబోషెతుకు ఉపకారము చేయుట.(3వ)

10 అధ్యా. దావీదు మరొకసారి అమ్మోనీయులను, సిరియనులను ఓడించుట.(14వ)

**బి. 11-20 అధ్యా. దావీదు అపజయములు**

***3) 11-15 అధ్యా. దావీదు నైతిక, కుటుంబ అపజయములు***

11 అధ్యా. దావీదు బత్షెబతో వ్యభిచరించుట- ఊరియాను చంపించుట.(4,17వ)

12 అధ్యా. పుట్టిన బిడ్డ మరణము - మరొకబిడ్డనిచ్చి దేవుడు దీవించుట.(18,24వ)

13 అధ్యా. దావీదు కుమారుడైన అమ్నోను పాపము - కుమారుడైన అబ్షాలోముచే అమ్నోను మరణము - అబ్షాలోము పారిపోవుట.(14,29,38వ)

14 అధ్యా. పారిపోయిన అబ్షాలోము తిరిగి వచ్చుట-రాజుతో సమాధాన పడుట.(23,33వ)

15 అధ్యా. అబ్షాలోము దావీదుపై తిరుగుబాటుచేయుట-దావీదు పారిపోవుట(13,14వ)

***4) 16-20 అధ్యా. దావీదు రాజ్యసంబంధమైన అపజయములు***

16 అధ్యా. దావీదును విడిచిన వారు - దూషించినవారు (5వ) - అబ్షాలోమును వెంబడించిన వారు. (19వ)

17 అధ్యా. అబ్షాలోము దావీదును తరుముట-అబ్షాలోముకు ఉపద్రవమును తలపెట్టిన దేవుడు (14వ)

18 అధ్యా.అబ్షాలోము మరణము (15వ)

19 అధ్యా. రాజు కుమారుని గూర్చి దుఃఖించుట-రాజ్యమునకు తిరిగివచ్చుట.(1,25వ)

20 అధ్యా. రాజ్యములోని తిరుగుబాటు.(1వ)

5) 21-24 అధ్యా. దావీదు జయగీతములు

21 అధ్యా. శిక్షగా కరువు - దావీదు విజ్ఞాపన-దేవుని జవాబు (1వ)

22 అధ్యా స్తోత్రగీతము (1వ) - శత్రువుల నుండి కాపాడిన కనికరించిన దేవుడు. (51వ)

23 అధ్యా. దావీదు గీతము- దావీదు బలాఢ్యుల కార్యములు.(1,8వ)

24 అధ్యా. జనులను లెక్కించిన దావీదు - శిక్షగా తెగులు (1,13వ)

## సమూయేలు రెండవ గ్రంథము

1వ అధ్యా. 10+6+6+5= 27వ

**అంశము :- సౌలు మరణము - దావీదు శోకగీతము**

1-10వ. సౌలు మరణవార్త వినిన దావీదు.

11-16వ. దావీదు దుఃఖించుట - సౌలును చంపితినని చెప్పిన వానిని చంపుట.

17-21వ, 22-27వ. దావీదు వ్రాసి విలపించిన ధనుర్గీతము.

2వ. అధ్యా. 7+4+10+4+7=32వ

**అంశము :- దావీదు యూదావారికి రాజగుట - సౌలు కుమారుడగు ఇష్బోషెతు ఇశ్రాయేలు వారికి రాజగుట- అబ్నేరుతో దావీదు సేవకుల యుద్ధము.**

1-7వ. యూదావారిపై దావీదు రాజగుట-సౌలును పాతిపెట్టిన వారిని దావీదు అభినందించుట.

8-11వ. ఇశ్రాయేలు వారి మీద సౌలు కుమారుడగు ఇష్బోషెతు రాజగుట.

12-21వ. యోవాబు తమ్ముడైన అశాహేలు, అబ్నేరును తరుముట

22-25వ. అబ్నేరు, అశాహేలును చంపుట.

26-32వ. దావీదు సేవకులు, బెన్యామీనీయులను హతము చేయుట.

3వ. అధ్యాయము 5+6+9+9+10=39వ.

**అంశము :- అబ్నేరు చంపబడుట - దావీదు శోకగీతము**

1-5వ. ప్రబలిన దావీదు- నీరసిల్లిన సౌలుకుటుంబము

6-11వ. సౌలు కుటుంబమునకు దావీదు కుటుంబమునకు యుద్ధములు జరుగుట-అబ్నేరుకు సౌలు కుటుంబముతో కలిగిన బేదము.

12-20వ. అబ్నేరు దావీదును కలిసికొనుట,21-29వ. యోవాబు, అబ్నేరును చంపుట

30-39వ. దావీదు అబ్నేరు మరణ విషయమై ప్రలాపించి శోక కీర్తనపాడుట

4వ. అధ్యా. 4+4+4=12వ

అంశము :- ఇశ్రాయేలు రాజైన ఇష్బోషెతు మరియు సైన్యాధిపతుల మరణము.

1-4వ. మెఫీబోషేతును గూర్చిన వివరములు

5-8వ. ఇష్బోషెతు సైన్యాధిపతుల వలన మరణించుట

9-12వ. సైన్యాధిపతులైన బయానా, రేకాబుల మరణం

5వ అధ్యా 3+7+6+9=25వ

అంశము :- దావీదు యూదా వారి మీద ఇశ్రాయేలు వారందరి మీద 12 గోత్రములకు రాజుగా పట్టాభిషేకం చేయబడుట.

1-3వ. ఇశ్రాయేలీయుల మీద దావీదు రాజగుట.

4-10వ. యెబూసుపై దావీదు జయము - వర్ధిల్లిన దావీదు.

11-16వ. రాజ్యము, కుటుంబము ప్రబలుట.

6వ అధ్యాయము 3+4+4+4+4+3=22వ

అంశము :- దావీదు మందసమును యెరూషలేముకు తెచ్చుటలో విజయుడగుట.

1-3వ. మందసమును బండి పై నెక్కించి ఉజ్జా తోలుట.

4-7వ. మందసము తెచ్చునపుడు ఉజ్జా మరణించుట.

8-11వ. ఓబెదెదోము ఇంటిలో మందసముండగా తనయిల్లు ఆశీర్వదించబడుట.

12-15వ. మందసమును దావీదుపురమునకు తెచ్చుట.

16-19వ. మీకాలు దావీదును హీనపరచుట.

20-22వ. మరణము వరకు మీకాలు పిల్లలను కనకుండుట.

7వ. అధ్యాయము 3+4+10+12=29వ

అంశము :- దావీదుతో దేవుని నిబంధన

1-3వ. దేవుని సెలవు లేకయే నాతాను మందిరము కట్టుమని దావీదుకు చెప్పుట.

4-7వ. దేవుని చిత్తమును నాతాను దావీదుకు చెప్పుట.

8-17వ. దేవుని నిత్యనిబంధనను నాతాను దావీదుకు తెలియచేయుట.

18-29వ. దావీదు కృతజ్ఞతగా దేవుని స్తుతించుట.

8వ అధ్యాయము 8+6+4=18వ

అంశము :- దావీదు దేవుని కాపుదలతో ఏడుజనాంగములను జయించుట.

1-8వ. దావీదు ఫిలిష్తీయులను, మోయాబీయులను, సిరియనులను జయించుట.

9-14వ. దావీదు అమ్మోనీయులను, అమాలేకీయులను, సోబారాజును, ఎదోమీయులను జయించుట.

15-18వ. దావీదు రాజ్యములో వివిధ అధిపతుల నేర్పరచి రాజ్యముచేయుట.

9వ అధ్యాయము 6+7=13వ

అంశము :- దావీదు సౌలు కుటుంబీకుడగు మెఫీబోషేతుకు ఉపకారము

1-6వ. దావీదు ఉపకారము చేయుటకై సౌలు కుటుంబీకుడైన మెఫీబోషేతును పిలిపించుట.

7-13వ. మెఫీబోషేతుకు సదాకాలమునకు ఉపకారము ఏర్పాటు చేయుట.

10వ. అధ్యాయము 5+4+5+5=19

**అంశము :- దావీదు అమ్మోనీయులను మరియు సిరియులను మరొకసారి ఓడించుట**

1-5వ. దావీదు ఉపకారము చేయుటకై అమ్మోనీయుల రాజునొద్దకు పంపిన దూతలను హానూను రాజు అవమాన పరచుట.

6-9వ. అమ్మోనీయులు, సిరియనులతో యుద్ధమునకై సిద్ధపాటు.

10-14వ. సిరియనులు, అమ్మోనీయులు దావీదు సైన్యము ఎదుట నిలువలేక పారిపోవుట.

15-19వ. సిరియనులు, అమ్మోనీయులు హతులై ఓడిపోవుట.

11వ. అధ్యాయము 6+7+8+6=27వ

**అంశము :- దావీదు పాపము - ఊరియా మరణము**

1-6. దావీదు పాపము చేయుట- యుద్ధము నుండి ఊరియాను పిలిపించుట.

7-13వ. ఊరియా ఇంటికి వెళ్ళక రాజనగరి ద్వారము దగ్గర ఉండుట.

14-21వ. ఊరియా యుద్ధమందు మరణించుట-దావీదుకు వర్తమానము చెప్పబడుట.

22-27వ. ఊరియా భార్యను దావీదు తనకు భార్యగా చేసికొనుట.

12వ అధ్యాయము 6+9+10+6=31వ.

**అంశము :- ఊరియా భార్యకు దావీదు ద్వారా పుట్టిన బిడ్డ మరణించుట - దేవుడు మరొకబిడ్డనిచ్చి దీవించుట.**

1-6వ. నాతాను ఉపమానము. 7-15వ. దావీదు పాపపు ఒప్పుకోలు.

16-22వ. బిడ్డ జబ్బుకై ప్రార్థన-బిడ్డ మరణము.

23-25వ. దావీదుకు దేవుడు మరొక బిడ్డనిచ్చుట.

26-31వ. దావీదు అమ్మోనీయుల రబ్బాను పట్టుకొనుట.

13వ. అధ్యాయము 11+11+7+10=39వ

**అంశము :- అమ్నోను పాపము - ఫలితముగా మరణము.**

1-11వ. అమ్నోను చెల్లియైన తామారుతో వ్యభిచరించవలెనని కోరుట.

12-22వ. అమ్నోను తామారుతో వ్యభిచరించుట.

23-29వ. అబ్షాలోము విందులో అమ్నోనును చంపుట- రాజకుమారులందరు పారిపోవుట.

30-39వ. చనిపోయిన అమ్నోను విషయమై దావీదు దుఃఖించుట. అబ్షాలోము పారిపోగా దావీదు దుఖించుట.

14వ. అధ్యాయము 12+12+9=33వ

**అంశము :- అబ్షాలోము యెరూషలేముకు తిరిగివచ్చుట-తండ్రియైన దావీదుతో సమాధానపడుట.**

1-12వ. అబ్షాలోము యెరూషలేముకు తిరిగివచ్చుటకు ప్రయత్నము.

13-24వ. అబ్షాలోము యెరూషలేముకు వచ్చుటకు దావీదు సెలవిచ్చుట.

25-33వ. రాజు సన్నిధిలో అబ్షాలోము సమాధానపడుట.

15వ. అధ్యా 6+6+6+6+6+7=37వ

**అంశము :- అబ్షాలోము తండ్రియైన దావీదు పై తిరుగుబాటు - దావీదు యెరూషలేము విడిచి పారిపోవుట.**

1-6వ. అబ్షాలోము కుట్రతో ఇశ్రాయేలు ప్రజలను తన తట్టు త్రిప్పుకొనుట.

7-12వ. కుట్ర మరి ఎక్కువగా బలమగుట.

13-18వ. దావీదు అబ్షాలోము చేతిలో నుండి తప్పించుకొని పారిపోవుట.

19-24వ. దావీదును వెంబడించిన అనుచరులు.

25-30వ. దావీదు మందసమును యెరూషలేమునకు తిరిగి పంపించుట. పాదరక్షలు లేక ఒలీవ కొండ ఎక్కుట.

31-37వ. అహీతోపేలు అబ్షాలోము చేసిన కుట్రలోచేరుట-దావీదు దేవునికి ప్రార్థించుట.

16వ అధ్యాయము 4+5+5+5+4=23వ

**అంశము :- దావీదును విడిచిపెట్టినవారు - దూషించినవారు.**

1-4వ. మెఫీబోషేతు సేవకుడైన సీబా దావీదు యొద్దకు వచ్చి మేఫీబోషెతు గూర్చి తప్పుడు సమాచారము చెప్పుట.

5-9వ. షిమీ రాజైన దావీదును శపించుట.

10-14వ. షిమీని చంపగోరిన అబీషైని దావీదు మందలించుట.

15-19వ. హూషై అబ్షాలోము పక్షమున చేరుట.

20-23వ. అహీతోపెలు ఆలోచన ప్రకారం తన తండ్రి ఉపపత్నులతో అబ్షాలోము వ్యభిచరించుట.

17వ. అధ్యాయము 7+7+7+8=29వ

**అంశము :- అబ్షాలోము దావీదును తరుముట-అబ్షాలోమునకు ఉపద్రవము రప్పింప తలపెట్టిన యెహోవా.**

1-7వ. దావీదును పట్టుకొను విషయమై అహీతోపెలు అబ్షాలోముకు చెప్పిన ఆలోచన.

8-14వ. హూషై చెప్పిన ఆలోచన యుక్తమైనదని అబ్షాలోము అంగీకరించుట.

15-21వ. హూషై అబ్షాలోముకు చెప్పిన ఆలోచనను యాజకుల ద్వారా దావీదునకు తెలుపబడుట.

22-29వ. అహీతోపెలు ఉరిపోసికొని చనిపోవుట - అరణ్యములోనున్న దావీదును ఆదరించినవారు.

18వ. అధ్యాయము 6+6+6+5+5+5+=33వ.

**అంశము :- అబ్షాలోము మరణము**

1-6వ. దావీదు జనులు అబ్షాలోముతో యుద్ధము చేయుట.- అబ్షాలోమును చంపవలదని అధిపతులకు దావీదు ఆజ్ఞఇచ్చుట.

7-12వ. అబ్షాలోముతోనున్న ప్రజలు ఓడిపోగా అబ్షాలోము పారిపోవుచూ వృక్షపు కొమ్మలలో తలవెంట్రుకలు చిక్కుకొనుట.

13-18వ. యోవాబు అబ్షాలోముపై బాణములు వేసి చంపుట.

19-23వ. అబ్షాలోము మరణవార్త దావీదుకు తెలుపుటకు అహిమయసు వెళ్ళుట.

24-28వ. రాజైన దావీదు వర్తమానము కొరకై ఎదురు చూచుట.

29-33వ. అబ్షాలోము మరణ వార్త విని రాజు ఏడ్చుట.

19వ. అధ్యాయము 7+8+8+7+9+4=43వ

**అంశము :- అబ్షాలోము మరణ విషయమై దుఃఖించుచున్న దావీదు-రాజ్యమునకు తిరిగి వచ్చిన దావీదు**

1-7వ. యెవాబు-దావీదు సంభాషణ. 8-15వ. రాజు బయలుదేరుట.

16-23వ. షిమీ ప్రవర్తన. 24-30వ. మెఫిబోషెతు ప్రవర్తన.

31-39వ. బర్జిల్లయి-రాజు సంభాషణ. 40-43వ. రాజును వెంబడించిన ప్రజలు.

20వ అధ్యాయము 12+10+2=24వ.

**అంశము :- రాజ్యములోని తిరుగుబాటు.**

1-12వ. రాజుకు తిరుగుబాటు చేసిన షెబయ - అమాశా మరణము.

13-22వ. యుక్తి గల స్త్రీ సందేశము, 23-24వ. అధిపతులు

21వ. అధ్యాయము 7+7+8=22వ

**అంశము :- శిక్షగా కరువు - దావీదు విజ్ఞాపన-దేవుని జవాబు**

1-7వ. సౌలు మాట తప్పి గిబియోను వారిని చంపినందున సౌలు కుటుంబమునకు శిక్ష

8-14వ. సౌలు కుటుంబీకులు ఏడు మంది ఉరితీయబడుట - దావీదు ప్రార్థన దేవుడంగీకరించుట. 15-22వ. శత్రువులపై జయము.

22వ. అధ్యాయము 6+10+9+9+9+8=51వ.

**అంశము :- కృతజ్ఞత-స్తోత్ర గీతము**

1-6వ. దావీదుకు కలిగిన ఆపదలు. 7-16వ. దావీదు ప్రార్థన.

17-25వ. దావీదును ఆపదల నుండి విడిపించుట.

26-34వ. దేవుని కార్యములు - గుణములు. 35-43వ. విజయ మిచ్చు దేవుడు.

44-51వ. దావీదుకు రాజ్యమును, జయమును, ఇచ్చిన దేవుడు.

23వ అధ్యాయము 7+5+5+6+6+5=34వ.

**అంశము :- దావీదు గీతము - బలాఢ్యుల కార్యములు**

1-7వ. క్రీస్తును గూర్చిన ప్రవచనము

8-12వ. ఇశ్రాయేలీయులకు గొప్ప రక్షణ కలుగ చేసినవారు.

13-17వ. అధిపతులలో శ్రేష్ఠులైన ముగ్గురి కార్యములు.

18-23వ. ముఖ్యుడైన అబీషై - ఘనుడైన బెనాయా కార్యములు.

24-29వ, 30-34వ బలాఢ్యుల పేరులు.

24వ. అధ్యాయము 9+8+8=25వ

**అంశము :- దేవునికి విరోధముగా జనులను లెక్కించిన దావీదు-శిక్షగా కరువు.**

1-9వ. జనులను లెక్కించుటయను పాపము.

10-17వ. శిక్షగా దేశమునకు మూడు దినముల తెగులు.

18-25వ. బలిపీఠమును కట్టి ప్రార్థించుట- తెగులు అగిపోవుట.

------